# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT

---

*Thirteenth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Sunday, the 2nd April* 1967

The House met at Half Past Eight of the Clock

*( Mr. Speaker in the Chair )*

### SHORT-NOTICE QUESTIONS AND ANSWERS

#### ABOLITION OF PAY COMMISSION

1-J—

**55-1. Q— Sri Ch. Rajeswara Rao (Sircilla):— Will hon. the chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government is considering to abolish the Pay Commission;

(b) if so, the reasons therefore; and

(c) if not, when the Commissoin is expected to give its report?

The Chief Minister (Sri K. Brahmananda Reddy):—(a) No, Sir.

(b) Does not arise.

(c) The Commission is sanctioned upto 30-6-1967 and its report is due by that time.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, వారిచ్చిన క్వశ్చనయిర్‌కు సమాధానం పంపించుటకు ఇదివరకు 31 మార్చి 1966 వరకు టైమ్ నిర్ణయించిరి. మళ్ళీ ఆ టైమ్ పొడిగించారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—వారు ఆ క్వశ్చనయిర్ విడుదల చేశారు. వాటికి రిప్లయిస్ రావటం, ఎసోసియేషన్స్ రిప్రజెంట్ చేయటం, యింకా యితరులను కనుక్కోవటం ఇదంతా ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—ఇది కమిషనా? లేక వారిని కమీషనర్‌గా మార్చారా? అసలు ఇదివరకే రావలసిన రిపోర్టు ఇంకా రాకపోవటానికి ఎందువల్ల ఆలస్యం జరుగుతున్నది? రిటైర్డు ఆఫీసర్‌ను కమీషనర్‌గా వేస్తే—వారు ఉద్యోగం పోతుందని తొందరగా రిపోర్టు యివ్వరు. కాబట్టి త్వరగా రిపోర్టు ఇచ్చే టట్లు చూస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇది కమీషన్. వారిని కమిషనర్ అని అంటా రేమో నాకు తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆ కృష్ణారావుగారిని కమీషనర్ అంటారు. యిదివరకు కమీషన్ అనేవారు. ఇపుడు కమీషనర్ అని అంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మేము "వన్ మేన్ పే కమీషన్" అని అంటు న్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆయన ఉత్తరాలు కమీషనర్ అని వ్రాస్తు న్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అ తేడా ఏమిటో మాకు తెలియదు. మాకు తెలిసి నంతవరకు అది—One man Pay Commission.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఆయన హైకోర్టు జడ్జిగా వున్నప్పుడు—వన్ మేన్ పే కమీషన్‌గా వేశారు. ఆయన రిటైర్ అయిపోయిన తర్వాత—ఆయన ఇపుడు కమీషనర్ అని వ్రాశారు. ఎన్. జి. ఒలు ప్రధానంగా పడిన తగాదా అదే. ఇదివరకు కమీషన్ అంటే ఒక హోదా ఉంది. ఇపుడు కమీషనర్ అంటే లేబర్ కమీషనర్‌లాగా—హోదా కొంత క్రిందకువస్తుంది. అది కమీషనర్ స్టేజికి ఎందుకు పోయింది? వారిని కమీషనర్‌గా ఎందుకు మార్చారు?

Mr. Speaker:—So far as Government is concerned, they are still considering him as One man Pay Commission. He may be styling himself as Commissioner. But so far as Government are concerned, it is One man Pay Commission.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అది చాలా ప్రధానమైన విషయము.

Sri K. Brahmananda Reddy:—So far as Government is concerned, it is One-man Pay Commission.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):— ఆ One man Pay Commission కు జీతం ఎంత ఇస్తున్నారో చెప్పగలరా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఎంతో బాగా జ్ఞాపకం లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపురం):—ఈ పే కమీషన్ రిపోర్టు జూన్ ఆఖరు వరకు వస్తుంది అంటున్నారు. అంటే మన శాసనసభ రెండవ సమావేశం ప్రారంభ మైనతర్వాత వస్తుంది. అది ప్రభుత్వంవారు పరిశీలించిగాని అసెంబ్లీ మెంబర్స్‌కు యివ్వరు. అంటే, అది అసెంబ్లీ మెంబర్స్ ఆ బడ్జెట్ సెషన్‌లోకూడ స్టడీ చేయ టానికి వీల్లేకుండా, దానిమీద నిర్ణయం చేయటానికి వీల్లేకుండా అది ఢిళంబరువరకు

పోస్టుపోన్ అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి ఆ ఎక్స్టెండ్ చేసిన టైమ్‌ను కొంత రెడ్యూస్ చేసి ఏప్రియల్ చివరి వారంలోగాని, లేదా మే మొదటి వారంలోగాని ఆ రిపోర్టు వచ్చేటట్లు ప్రభుత్వం ఏమైనా ఆలోచించగలదా? లేకపోతే యింకా ఆలస్యం అయిపోతూ వుంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది చాలా వల్యూమనస్ వర్క్. జూన్‌లోపల రిపోర్టు సబ్‌మిట్ చేస్తామని చెప్పారు. అందువల్ల జూన్ ఆఖరువరకు టైమ్ ఇది వరకే ఎక్స్టెండ్ చేయటం జరిగింది. ఇది కొత్తగా చేసింది కాదు. ఇది చాలా రోజులక్రిందట చేసిన విషయము.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :— ఈ కమీషనర్ గారికి 2 వేల రు.లు ఇస్తున్నట్లు తెలుస్తున్నది. దానిని గురించి ఏమైనా చెప్పగలరా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఉండవచ్చును. వన్‌మేన్‌పే కమిషన్ వేస్తే— అందులో ఎవరో ఒకరు ఉద్యోగం చేయవలెనుకదా. అది పోస్టు కాకపోవచ్చును. ఒక వర్క్ ఒకరికి అప్పగించినపుడు, వారు ఆ వర్క్ చేయాలన్నప్పుడు జీతం ఇవ్వాలికదా. 2 వేల రు. అయితే-అది ఏమీ ఎక్కువకాదు.

శ్రీ కె. రామనాథం :—వారు జీతంకొరకే యీ కాలాన్ని మరీమరీ పెంచుతున్నారేమో అది కూడ గమనించాలని ప్రభుత్వంవారిని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అట్లా పెంచరు. It is an insinuation which is not good. He is a retired Chief Justice of our High Court. He has held various posts. వారు హైకోర్టు జడ్జిగా చేసినారు. కాబట్టి ఆ మాదిరిగా అనుకోవటం పొరపాటు అవుతుంది. It is an insinuation which is absolutely baseless and incorrect.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్నం) :—ఆ పే కమిటీ కమీషనర్‌గారి పేరు దయవేసి సెలవిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—శ్రీ ఎన్. డి. కృష్ణరావు.

శ్రీ టి. నాగిరెడ్డి :— ఈ కమీషన్ ఎపాయింట్‌చేసి దాదాపు సంవత్సరంన్నర, రెండు సంవత్సరాలు అవుతుంది. The intention of the Pay Commission is to study the changes that have taken place in the price structure of the country and then report to the Government. ఇలా వరుసపెట్టి రెండు మూడు సంవత్సరాలు టైమ్ తీసుకొంటూంటే — ఈ రిపోర్టు ప్రిపేర్‌చేసే లోపలనే ఇంకో పే కమీషన్ వేయవలసివస్తుందేమో,...Why such a long time has been given to this particular person to prepare his report? It is said that reasonable time is given; but it looks as though it is very unreasonable so far as the public and employees are concerned.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— వేసినపుడే చెప్పివేశాము. దానికేదో, కొన్ని నెలలు కొంత టైము కావలసివచ్చింది. వేశాము తప్ప—వేసినపుడే-దాదాపు-ఇందులో కొన్ని నెలలు పోయినా—ఇంత టైమ్ పడుతుందని అనుకొనేవేశాము.

Mr. Speaker:— Next question the Member on whose name the question stands is not present in the House. For the benefit of the House and for the information of the House, I would ask the Chief Minister to read out the answer. I will not allow any supplementary questions to be put.

REDUCTION OF POMP AND SHOW

1 K—

**54-U. Q—Sri S. Jagannadham:—Will hon. the Chief Minister be pleased to state:

Whether the Government of Andhra Pradesh has got any plan for reduction of pomp and show and also for cutting down public spending on the lines shown by the D. M. K. Government of Madras State?

Sri K. Brahmananda Reddy:—The Government of Andhra Pradesh does not believe in pomp and show. The Ministers of Andhra Pradesh have decided to effect a voluntary cut of 10 percent in their Salaries. Further, new and concrete measures to bring about economy in all possible spheres of Government expenditure are being worked out and are expected to be introduced in the very near future.

REPRESENTATION FROM THE SERVICE ASSOCIATIONS

1-L.

* 55-F. Q-Sri Ch. Rajeswara Rao :— Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Government have received any representation from the Service Associations regarding the retention of temporary Government Servants who have put in two to eight years service andnot eligible to sit for Public Service Commission Examinations due to over-age by conducting a Special Qualifying Test: and

(b) if so, whether the Government have issued any orders in this regard and if so, whether a copy of the same be placed on the Table of the House ?

Sri K. Brahmananda Reddy :—(a) Yes, Sir.

(b) Orders have been issued in G. O. Ms. No. 1185, G. A. (Ser-A) Department, dated 20-9-66 as clarified in letters No. 4460/66-1, G.A. (Ser-A) Department, dated 9-11-1966 and 4182/66-5, G. A. (Ser-A) Department dated 27-2-1967 to hold a Special Qualifying Test by the Andhra Pradesh Public Service Commission for such of the candidates who passed H. S. C. or S. S. L. C. either compartmentally (with or without obtaining the minimum percentage of marks prescribed for entry into Group IV Services) or in one attempt and are employed under the State Government as L.D.Cs. and Typists subject to the following conditions :

(i) Candidate should have put in a minimum period of 2 years service (with or without breaks) under the State Government as on 1-7-1966; and

(ii) The maximum age limit shall be 30 years for Telengana candidates and 25 years for Andhra candidates after deducting the temporary service put in by them as on 1-7-1966.

(iii) Copies of the above references are placed on the Table of the House.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

(VIDE ITEM (B) OF THE ANSWER TO THE SHORT NOTICE QUESTION

No. 55-F

GOVERNMENT OF ANDHRA PRADESH

*ABSTRACT*

Public Services–Emergency employees being continued in State Government service as Lower Division Clerks–Regularisation of services-Special qualifying test to be conducted by the Andhra Pradesh Public Service Commission–Orders–Issued.

GENERAL ADMINISTRATION (SERVICE-A) DEPARTMENT

G.O.Ms. No. 1185. Date the 20th September, 1966

*Read the following.*

1. From the President, Hyderabad N. G. Os. Central Union Hyderabad, representations dated 14-5-1965 and 24-5-1965.

—o—

2. From the Andhra Pradesh Public Service Commission, Letter No. 2439/E/66. dated 9-9-1966.

—o—

ORDER.

The Hyderabad N. G. Os. Central Union, Hyderabad in its representations cited has brought to the notice of Government that a number of a candidates who have passed H. S. C. or S. S. L. C in Compartments (without obtaining the minimum percentage of marks prescribed for entry into Group IV Services) are being continued in service in various Departments of the Government in the State under emergency basis and have put in a service of six to eight years, and if they are ousted from service at this stage, for want of minimum general educational qualification, they will be put to much hardship. So, the Union has requested the Government to hold a special qualifying test by the Andhra Pradesh Public Service Commission so as to continue their services.

2. Government after careful consideration of the matter and in consultation with the Andhra Pradesh Public Service Commission, have decided that such of the candidates who have passed the H.S.C. or S.S.L.C Compartmentally without obtaining the minimum percentage of marks prescribed for Group IV Services and appointed under the State Government as Lower Division Clerks under emergency provisions should appear for a special qualifying test in the shape of a written examination to be conducted by the Andhra Pradesh Public Service Commission, as detailed in para 4 below, with a view to

regularise the services of those that come out successful in the said examination.

3. The Andhra Pradesh Public Service Commission will issue a notification in the usual course inviting applications from such of the H. S. C. or S. S. L. C. Compartmentally passed candidates (without obtaining the minimum percentage of marks prescribed for entry into Group IV Services) and who satisfy the following conditions:-

(i) Candidates should have put in a minimum period of two years service (with or without breaks) under the State Government as on 1-7-1966 ;

(ii) the maximum age limit shall be 30 years for Telangana candidates and 25 years for Andhra candidates after deducting the temporary service put in by them as on 1-7-1966.

4. There will be the following two papers of two hours duration each for the qualifying test :

(i) English essay.

(ii) General knowledge and precis writing-option being given for answering the General knowledge paper either in English or in one of the regional languages.

5. The Heads of Departments, Collectors and District Judges, etc., are requested to take immediate action to give due publicity to the above orders so that the H. S. C. or S. S. L. C. Compartmentally passed candidates (without obtaining the minimum percentage of marks prescibed for entry into Group IV Services) and who are either working in their Departments / Offices or have already been ousted, may take the advantage of appearing for the special qualifying examination, with a view to have their services regularised.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

K. N. Anantaraman,
Chief Secretary to Government.

GOVERNMENT OF ANDHRA PRADESH GENERAL ADMINISTRATION (SERVICES-A) DEPARTMENT

Letter No. 4160/66-1, Dated 9-11-1966,

From

S. Satyanarayana, M. A., Deputy Secretary to Government.

To

The Secretary, Andhra Pradesh Public Service Commission, Hyderabad.

Sir,

Sub:- Public Services-Emergency employees being continued in State Government Service as Lower Division Clerks-

Regularisation of Services–Special Qualifying Test to be conducted by the Andhra Pradesh Public Service Commission–Clarification–Issued.

Ref :- G. O. Ms. No. 1185, General Administration (Services–A) Department, Dated 20–9–1966.

---

I am directed to invite your attention to the G. O. cited wherein orders have been issued to conduct a special qualifying test by the Andhra Pradesh Public Service Commission to such of the candidates who have passed H. S. C or S. S. L. C. Compartmentally without obtaining the minimum percentage of marks prescribed for entry into Group IV Serviees and appointed under the State Government as Lower Division Clerks under emergeney provisions, subject to certain conditions.

Subsequently a doubt has been raised as to whether the H.S.C. or S.S.L.C. Compartmentally passed candidates who have obtained the minimum percentage of marks prescribed for entry into Group IV Services also are eligible for the special qualifying test. It is hereby clarified that the orders issued in G. O. cited will apply equally to those who have passed H. S. C. or S.S.L.C. Compartmentally with or without minimum percentage of marks, as the intention of conducting the special qualifying test is to enable the H. S. C. or S.S.L.C. Compartmentally passed candidates who are temporarily employed under the State Government as Lower Division Clerks to qualify themselves at the above test for regular appointment.

I am, therefore, to request you to allow the H. S. C. or S. S. L. C. Compartmentally passed candidates with or without the minimum percentage of marks prescribed for entry into Group IV services and who are temporarily employed under State Government as Lower Division Clerks to sit for the special qualifying test to be conducted by the Andhra Pradesh Public Service Commission, subject to the conditions specified in para 3 of the G. O. cited.

Yours faithfully,

GOVERNMENT OF ANDHRA PRADESH GENERAL ADMINISTRATION (SERVICES–A) DEPARTMENT

Letter No. 4182/66–5, Dated 27–2–1967.

From

S. Satyanarayana, M. A., Deputy Secretary to Government.

To

The Secretary, Andhra Pradesh Public Service Commission, Hyderabad.

Sir,

Sub :- Public Services–Emergency employees being continued in State Government Service as Lower Division Clerks-Regularisation of Services special qualifying test to be conducted by the Andhra Pradesh Public Service Commission–Further clarification–Issued.

Ref :- G. O. Ms. No. 1185, G. A. (Ser–A) Dept, dt. 20–9–'66
2. Letter No. 4160/66–1, G. A. (Ser. A) Dept dt. 9-11-'66
3. From the Secretary, Andhra Pradesh Public Service Commission Lr. No. 2439–E1/66, dated 4–3–1967.

---

In the G. O. cited, orders have been issued to conduct a special qualifying test by the Andhra Pradesh Public Service Commission to such of the candidates who have passed H. S. C. or S. S. L. C. compartmentally without obtaining the minimum percentage of marks prescribed for entry into Group IV Servces. In the letter second cited, it has been clarified that H, S. C. or S. S. L. C. compartmentally passed candidates with or without the minimum percentage of marks prescribed for entry into Group IV Services who are temporarily employed under the State Government as Lowe· Division Clerks to sit for the above test subject to the conditions specified in para 3 of the G. O. cited.

On receipt of representations, the matter has been re-considered in consultation with the Andhra Pradesh Public Service Commission and the Government have accepted the suggestions of the Commission in its letter 3rd cited, to allow also the candidates who have passed H. S. C. or S. S. L. C. in one attempt and who are temporarily employed under the State Government as Lower Division Clerks and Typists to sit for the special qualifying test, besides those who passed H. S. C. or S. S. L. C. compartmentally as mentioned in pre-para.

I am, therefore, to request you to allow also the candidates who have passed H. S. C. or S. S. L. C .in one attempt and who are temporarily employeed under the State Government as Lower Division Clerks and Typists to sit for special qualifying test to be conducted by the Commission, subject to the conditions specified in para 3 of G. O. Ms. No. 1185, General Administration (Ser. A) Dept dated 20–91966, besides those who passed H, S. C. or S. S. L, C. compartmentally.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :—Age విషయంలో, Scheduled Castes, Scheduled Tribes కు మద్రాసులో, మైసూరు రాష్ట్రాలలో minimum educational qualifications కంటె అదనంగా ఉంచే age restriction తీసివేసేటట్లు చేస్తున్నారు. మన ప్రభుత్వం కూడ ఆ line మీద చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇప్పటికే ఏదో ఉన్నది. Scheduled Tribes కు 5 సంవత్సరములో మరేదో ఉన్నది.

శ్రీ ఎస్. వేమయ్య :—అదికాదు. Minimum qualification ఉండి ఆ post ఉంటే యిస్తున్నారు. అది సరిగానే ఉన్నది. S. S. L. C. qualification ఉన్నదానికి Inter pass అయినవాళ్ళు, B. A. వాళ్ళకుకూడ యిస్తున్నారు. Minimum qualification కాకుండా యింకాఅధనం qualification ఉన్నప్పుడు వాళ్ళకు age restriction లేకుండా మద్రాసులో మైసూరులో యిస్తున్నారు. అది మన ప్రభుత్వంకూడ అమలు పరచడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇప్పటికి ఏమి ఉన్నట్లు లేదు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—ఒక ఉద్యోగి temporary అయినా అతనికి అన్ని qualifications వేసేటప్పటికిఉంటే, three years continuous గా service లో ఉంటే permanent చేయాలనేది గత అసెంబ్లీలో సుందరయ్య గారు ఉన్నప్పుడు వచ్చినది. Parliament లో ఈ question వచ్చినదని మూడు సంవత్సరాలు వరుసగా అతను ఉన్నట్లయితే permanent చేయాలనేది సూత్రప్రాయంగా అంగీకరించారు. గవర్నమెంటు దానిని మరల ఆలోచన చేయడానికి పూనుకుంటుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— Separate question వేయాలి. అప్పుడు ఉన్నది అనుకుంటాను. If it is in existence, for a course of three years, ఆ post ను ఏదో చేయాలని ఉన్నది. Subject to correction. I am not quite clear.

Mr. Speaker :—Not that the incumbent should be made permanent, but the post must be made permanent.

శ్రీ పి. సుబ్బయ్య :—వేసేటప్పుడు అన్ని qualifications ఉండి, three years continuous service లో ఉంటే అతనిని permanent చేయాలనేది—Parliament కూడ ఒప్పుకున్నారు. మన గవర్నమెంటు కూడ ఒప్పుకోవాలని attention draw చేసినది. దానిని సూత్రప్రాయంగా అంగీకరించింది, దానిని మరల ఆలోచనచేసి అటువంటిది ఏదైన benefit కలుగజేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—చేసేదానికి ఆలోచన చేయమంటారు.

## SEIZURE OF LORRY CONTAINING RECTIFIED SPIRIT

S. No. 1 - M.

S. N. Q. No. 54 - P :— Sri K. Govinda Rao (Anakapalli): Will the hon. Minister for Excise & Prohibition be placed to state :

(a) whether investigation has been completed in respect of the lorry containing rectified spirit carried from the Anakapalli Co-operative Agricultural and Industrial Society Ltd., Anakapalli Visakhapatnam district to Hyderabad in the name of denatured

spirit, thus seeking to evade excise duty to the tune of 2 1/2 lakhs of rupees due to the state Government;

(b) on whom the responsibility is fixed for this evasion; andf

(c) What action has so far been taken against the culprits ?

The Minister for Excise & Prohibition (Sri T. V. R ghavulu):— (a) and (b) :—The matter is still pending.

(c) (1) The Board of Revenue issued orders in June 1966 directing the Tummapala Distillery to stop functioning. Against this order theDistillery filed a writ petition and obtained stay orders from the High Court. The writ petition is pending.

(2) The D.I licence of M/S. Mahar Traders of Guntur was revoked by the Collector. Against this order also the Proprietor Sri N.V. Ramanaiah filed a writ petition in the High Court and it is pending.

(3) The driver of the lorry No. APT 6291 and another driver who was also present in the lorry at the time of seizure, the cleaner› of the lorry and also the agent of the importer of the rectified spiritsf viz., Kamal Chemical Industries, Hyderabad, were prosecuted. Tho two drivers were sentenced to a fine of Rs. 20/- each and the agent of the Kamal Chemical Industries was fined Rs. 100/ by the Munsiff Magistrate Hyderabad in C. C. No. 265/65. The Cleaner was acquitted.

(4) The Distillery officer Tummapal and the sub-Inspector of prohibition, Guntur kept under suspension pending enquiry. Further action will be taken after their responsibility is finally fixed. So far as the Prohibition Inspector was concerned, he is also reinstated.

(5) M/S. Kamal Chemic 1 Industries Hyderabad for whom the rectified suirit was being illicily transported has been prosecute l under the Hyderabad Abkari Act for importing rectified sprit without permit and the case is pending in the City Criminal Court, Hyderabad, (C·C. No.554/65).

(6) Further investigation into all these matters is in progress.

Mr. Speaker :—Was not a question of this nature put last year or year before last ?

Sri K. Govinda Rao :—Yes, Sir,

Mr. Speaker :—So, this is pending for the last 3 or 4 years.

Sri K. Govinda Rao :—Something like that, for more than 1 1/2 years.ఇటువంటి serious corruption case వచ్చినప్పుడుAnti-corruption Bureau investigate చేయడం పూర్తిఅయింది. దానియొక్క findings ఏమో స్థూలంగా మాకు చెప్పగలరా ?

Mr. Speaker :—This matter was entrusted to the Anti-Corruption Bureau ? What are the findings of the Anti-Corruption Bureau?

శ్రీ టి.వి. రాఘవులు :—A. C. B. report, Vigilance Commissioner కు పంపించారు. వారు examine చేస్తున్నారు. One or two points మీద further report వస్తే తప్ప గవర్నమెంటుకురాదు.

శ్రీ కె. గోవిందరావు :— తమరు చెప్పినట్లు $1\frac{1}{2}$ years దాటిపోయింది. ఈలోపుగా ఏ Prohibition Inspector ను suspend చేశారో అతనిని reinstate చేసినట్లుగా కనబడుతున్నది. కాబట్టి direction ఏవిధంగా వెడుతున్నదో, ఆలస్యం అయినకొద్ది క్రమంగా నిష్క్రారిపోయే ప్రమాదం లేకుండా ప్రభుత్వంవారు జాగ్రత్తగా ఆలోచించి reinstate చేయడం correct అవునో కాదో మరొకసారి ఆలోచిస్తారా ?

శ్రీ టి. వి. రాఘవులు :—జి. కోటేశ్వరరావుగారు Sub-Inspector. వారిని మొట్టమొదట suspend చేశారు. గవర్నమెంటు వారు యిక్కడనుంచే నేరుగా orders వేసి చేశారు. తరువాత వారి explanation తీసుకొన్న తరువాత D (1) licence క్రింద వారుచేసిన తనిఖీ, వారు యిచ్చిన certificate, rules of procedure తు. చ. తప్పకుండా చేశారు తప్పు చేసినటువంటి అక్రమం ఏమిలేదని వారు యిచ్చిన explanation లో ఋజువు అయింది. వారు certify చేసినదల్లా barrels ఉండేటటువంటి seals అన్నీ intact గా ఉన్నాయని, number of barrels సరిగ్గా ఉన్నాయని, leak యివ్వడంలేదని అంతే contents గురించి certify చేసినది. దానికి తగిన apparatus గాని, దానికి కావలసిన training గాని ఏదీ వారికిలేదు. అందుచేత వారి explanation సబబుగా ఉంది reinstate చేశారు. Reinstate చేయడం కూడ enquiry కి prejudice లేకుండా యితర జిల్లాకు వేశారు.

శ్రీ సి. వి. కె. రావు :—Vigilance Commissioner, case investigate చేశారు అన్నారు. అన్నీ బాగానే ఉన్నాయి. One or two points clarification యింకా రాలేదు. అది యింతకాలం పొడిగింపుబడుతూ ఉన్నది. ఆ one or two points చెప్పగలరా ?

శ్రీ టి. వి. రాఘవులు :—ఒక point, లారీ పట్టుకున్నప్పుడు 46 barrels ఉన్నాయి. ఈ 46 barrels లో నుంచి ప్రతిదానిలోనుంచి samples తీసుకున్నారు. ఒక sample మాత్రమే analyse చేశారు. తక్కిన 45 samples criminal court లో ఉన్నాయి. ఆ samples గురించి chemical examination అయి analysis వస్తే తప్ప, డినేచర్డు స్పిరిటా లేక ఆల్కహోలా అనే వ్యవహారం మీద ఆధారపడి ఉన్నది.

శ్రీ పి. గున్నయ్య:— ఈ ప్రశ్న దేశప్రజలకు చాలా ముఖ్యమైనది. $2\frac{1}{2}$ కోట్లు రూపాయలు గవర్నమెంటుకు వస్తున్న ఆదాయాన్ని ఎగవేసినటువంటి ........

శ్రీ టి. వి. రాఘవులు:—కోట్లు కాదు లక్షలు సున్నలు ఎక్కువ చేరుస్తున్నారు.

శ్రీ పి. గున్నయ్య:— రు. $2\frac{1}{2}$ కోట్లు అని ఉన్నది. ప్రభుత్వానిది తప్పో ఎవరిది తప్పో తెలియదుగాని యిందులో రు. $2\frac{1}{2}$ కోట్లు ఉన్నది. .5 రూపాయలు పన్ను రైతు బాకీ ఉండవచ్చు. పశువులు, ఎడ్లు, బళ్లు జప్తు చేస్తున్నారు. పోనీ

మంత్రిగారు చెప్పినట్లు $2\frac{1}{2}$ లక్షల రూపాయలే అనుకోండి. $2\frac{1}{2}$ లక్షల రూపాయలు గవర్నమెంటు డబ్బును కైంకర్యం చేసిన మహనీయుడు తాలూకు జాతకంతోసహా దానిలోఉన్నటువంటి ఆ case file తోసహా వారు యిచ్చినటువంటి సలహాలతోసహా శాసనసభ్యులందరికి అసెంబ్లి అయిపోయిన తరువాత అయినా యింటికి టపాలో పంపించే ఏర్పాటు చేయడానికి పూజ్యులు మంత్రిగారు గట్టి చర్య తీసుకుంటారా?

శ్రీ టి. వి. రాఘవులు:— ఉద్యోగులకు సంబంధించిన చర్య, క్రమశిక్షణకు సంబంధించిన చర్య అంతా A. C. B· enquiry, V.C, చూసినతరువాత tribunalsకు వెడతాయి. తక్కినవి అన్నీ prosecutions జరుగుతున్నాయి, ఈ లైసెన్సు కండిషన్సు ఉల్లంఘించారనేదానిపై మనం యాక్షన్ తీసుకుంటే వారు పెటిషన్ హైకోర్టులో ఫైల్‌చేసి, స్టే ఆర్డరు తీసుకొచ్చారు. గవర్నమెంటు యిందులో జాప్యం చేసింది ఏమీ లేదు.

శ్రీ పి. గున్నయ్య:— అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు. రెండున్నరకోట్లరూపాయిలు యిందులో వుంది అంటేకాదు, రెండున్నర లక్షలే అన్నారు యిందులో. అసలు ఆ ఆసామి బాకీ వున్నాడా? లేదా? ఎంతకాలంగా బాకీవున్నాడు? ఆ విషయం ఈ హౌస్‌కు తెలియజేయవలసిన అవసరమున్నది. ఇవాల్టితో మన సమావేశం ఆయిపోతున్నది. అందువలన మాకు యీ విషయం తెలియజేపలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారి సమాధానమేమిటో విందాం.

శ్రీ టి. వి. రాఘవులు:— ఈ రెండున్నరలక్షలు అనేది డెనేచర్డ్ స్పిరిట్ అని ఆల్కాహాల్ పామ్ ఆఫ్‌చేస్తున్నారు కాబట్టి ఆ గాలనేజిలో-ఆ డిఫరెన్సుకు సంబంధించి వర్కవుట్ చేస్తే వచ్చింది. అందులో అబద్ధం ఏమీ లేదు.

శ్రీ కె. గోవిందరావు:— రెండున్నర లక్షల రూపాయిలు స్టేట్ ఎక్సైజ్‌వారు ఎగవేశారనేది స్పష్టం. అసలు దీనిని చెల్లించవలసినదెవరు? లయబిలిటి ఎవరిది? దానిని వసూలుచేయడానికి ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలేమిటి? చర్యలేమి తీసుకోకపోతే ఎందువలన తీసుకోలేదు?

శ్రీ టి. వి. రాఘవులు:— తుంపాలవారు యింతవరకు దీనిని ప్రొడ్యూస్ చేస్తున్నారు. తమరుకూడా అడ్వొకేట్ కాబట్టి తమకు తెలుసు. ప్రొడ్యూసర్‌గా వారు ఆల్కాహాల్ తయారుచేస్తున్నారు. డినేచర్డ్ స్పిరిట్‌గా తయారుచేయవలసింది ఎక్సయిజ్ డిపార్టుమెంటు సూపర్‌విజన్‌క్రింద, డిస్టిల్లర్ బాధ్యతక్రింద వారు డ్రా చేస్తారు. ఇస్యూ చేయువలసింది వారే.

Mr. Speaker:— Who is responsible? Has the responsibility been fixed on anybody? Have any steps been taken to recover this amount? About 2 1/2 Lakhs of rupees due to Government, they have been trying to evade. That reprcsents the tax which has to be paid to the Government. Has the responsibility been fixed? Has that amount been collected from whoever is responsible?

Sri T. V. Raghavulu:— Naturally the amount will be collected from the consignee. అతనివద్ద సీజ్ చేశాము. అతనివద్దనుండి తీసుకుంటాము.

శ్రీ కె. గోవిందరావు:—డినేచర్డు స్పిరిట్ ఆక్టుప్రకారం కన్‌సైనీవద్దనుండి వసూలు చేయడం సాధ్యంకానప్పుడు కన్‌సైనర్‌వద్దనుండి వసూలుచేయవలసి వుంది. ... The primary responsibility rests on the shoulders of the company which has sold it. It is not on the person who purchased it. That is the position.

శ్రీ టి. వి. రాఘవులు:— అధ్యక్షా, అక్కడనే కొంచెం తేడా వుంది. ప్రొడ్యూసర్ ఆల్కాహాల్ తయారుచేస్తారు. డినేచర్డుస్పిరిట్‌గా తయారుచేయవలసింది, మన ఎక్సయిజ్ డిస్టిలరీ సూపర్‌విజన్ క్రింద. అందువలన ప్రొడ్యూసర్ యిందులో నెససరీగా కలిసిచేశాడనేదానికి వీలులేదు. కాబట్టి మనం వసూలుచేయవలసింది కన్‌సైనీవద్దనుండి. అది కోర్టువారు చెబుతారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య:— ఇందులో, శాంపిల్సు చూడడానికిగాను ఒకటే తీశాము. మిగతావి తియ్యలేదు అన్నారు. మిగతా పీపాలు ఎందుకని తియ్యలేదు? కారణం ఏమిటి? ఇంతపెద్ద క్వాంటిటీ పట్టుకున్నప్పుడు వారెంతకాలంగా యిట్లా చేస్తున్నారో పరిశీలించారా? రిట్ వుంది అన్నారు. దానిలో కండిషన్స్ ఏమిటి? దానిని వెకేట్ చేయడానికి మన గవర్నమెంటు ఏమిటి చేస్తున్న ప్రయత్నం? అది ఏ స్టేజ్‌లోవుంది?

శ్రీ టి. వి. రాఘవులు:— మనం దీనిని హైదరాబాదులో పట్టుకున్నాం, సిటిబెట్ స్క్వేర్సు, సరూర్‌నగర్‌లో. అబ్కారీ ఆక్టుక్రింద, ఇంపోర్టు లైసెన్సు లేకుండా దీనిని తయారుచేస్తున్నారని, దానిపై చర్య తీసుకొనే నిమిత్తం ఒక శాంపిల్ మాత్రం ఎనలైజ్ చేసి పంచనామా జరిపి డిస్ట్రిక్టు క్రిమినల్ కోర్టులో పెట్టారు. తక్కిన 45 కి కెమికల్ ఎగ్జామినేషన్ పూర్తికాలేదు. తరువాత, రిట్సుకుసంబంధించి మొదట ప్రొడక్షన్ స్టాప్ చెయ్యాలని, కండిషన్స్ ఉల్లఘించి వ్యవహరిస్తున్నారుకాబట్టి. దానిపై వారు తమ ఆ హక్కు వుందని, దానికి దీనికి తమకు ఎటువంటి సంబంధం లేదని చెప్పడం జరిగింది. రెండవది — కలెక్టరు వీరిపై చర్య తీసుకుంటే వారు హైకోర్టుకువెళ్లి స్టే తీసుకొచ్చారు. గవర్నమెంటు ప్లీడరుద్వారా ప్రైమీలీగానే యిన్‌స్ట్రక్షన్స్ యిస్తూ వ్యవహరించడం జరుగుతూ వున్నదని మనవిజేస్తున్నాను.

డాక్టర్ టి.వి యస్.చలపతిరావు(విజయవాడ I-యీస్టు):-సాధారణంగా కెమికల్ ఎనాలసిస్‌కు ఎంతకాలం తీసుకుంటుంది? శాంపిల్సు సబ్‌మిట్ చేసిన ఎంతకాలంలోగా వారు రిపోర్టు యిస్తారు?

మిస్టర్ స్పీకర్:— కోర్టుకు వెళ్ళినందువలన జాప్యం జరుగుతున్నదితప్ప, కెమికల్ ఎనాలసిస్‌లో ఆలస్యమేమీ జరిగినట్లు లేదు.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:— ఇలాంటి పెద్ద నేరం జరిగిందంటే యిది కొంతకాలంగా సాగుతూవుండాలి. ఎంతకాలంగా జరుగుతున్నదనేది తెలుసుకోవడానికిగాను ఇంటిలిజెన్స్ డిపార్టుమెంటుకు యిన్వెస్టిగేషనుకొరకు రిఫర్ చేస్తారా?

శ్రీ టి. వి. రాఘవులు;— ఆ పనికూడా చేశాం, ఇంతకుముందుకూడా వారొకసారి తెచ్చినట్లుగా ఎ. సి. బి వారు అనుకుంటున్నారు. ఐనప్పటికి, యింకా ఫరదర్ ప్రోబ్‌యీజ్ నెససరీ అన్నట్లుగా చెబుతున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— పట్టుకోగానే కెమికల్ ఎగ్జామినేషన్‌కొరకు ఒకటే శాంపిల్ పంపించామన్నారు; అన్నీ పంపించలేదన్నారు, తరువాత, ప్రొడ్యూసర్‌ది కాదు తప్పు ఎక్సయిజ్ డిపార్టుమెంటుది అన్నారు. తరువాత ఎక్సయిజ్ డిపార్టుమెంటు వారు సీల్ చేయడంతప్ప వారికింకేమీ బాధ్యత లేదన్నారు. కోర్టులో కేసు వుంది కాబట్టి ఆ తరువాత మేమింకేమీ ముట్టుకోలేదన్నారు, అన్నిటికన్నీ యిట్లాగే అయిపోతే యింక యీ గవర్నమెంటు ఎందుకు? ఇట్లా చేసుకుంటూ పోవడానికి గల కారణం ఏమిటి? గవర్నమెంటుకు యిందులో యింటరెస్టు ఏమైనా వుందా? హైకోర్టులో రిట్ వుంటే డబ్బు వసూలు చేయడానికి అభ్యంతరం ఏమిటి? ఎందుకని వసూలు చేయులేదు?

శ్రీ టి. వి. రాఘవులు:— ఇందులో యివేడ్ చేయాలనే ఉద్దేశమేమిలేదు. ఎసిబి ఎంక్వయిరీ జరుపుతున్నది. ఎప్పుడు ఏ చర్య తీసుకోవాలో ఆ చర్య ప్రభుత్వం తీసుకుంటూనే వుంది.

శ్రీ టి. నాగిరెడ్డి:—ప్రభుత్వం ఎందుకని పన్ను వసూలు చేయలేదు?

శ్రీ టి. వి. రాఘవులు:—డినేచర్డ్ స్పిరిట్‌గా ఆల్కహాల్ పంపిస్తున్నారు కాబట్టి దాని ప్రకారం యివ్వవలసిన ఫీజు యిది. ఆ తారతమ్యం వర్కౌట్ చేస్తే రెండున్నర లక్షలు అంటున్నాం. That must be pronounced by an authentic Court.

శ్రీ టి. నాగిరెడ్డి:—వసూలుచేసిన తరువాత అది తప్పు అంటే తిరిగి యివ్వవచ్చు గదా. అందుకు అభ్యంతరం ఏమిటి? ఆ విధంగా మనం ఎన్ని సార్లు వసూలు చేయలేదు గతంలో.

శ్రీ టి. వి. రాఘవులు:— కోర్టువారు చెప్పాలి. ఎనాలసిస్ తీసుకువచ్చి రుజువు చెయ్యాలి. ఆ తరువాత యిది జరుగుతుందిగాని......

శ్రీ టి. నాగిరెడ్డి:—ఎనాలసిస్ ఎందుకుతీసుకోలేదు? దానికెన్నాళ్లు పడుతుంది?

శ్రీ టి. వి. రాఘవులు:—తీసుకున్నారు.

Mr. Speaker:— I am not able to understand. Why should Government go to Court to tax the amount?

శ్రీ టి. వి. రాఘవులు:—అధ్యక్షా, డినేచర్డ్ స్పిరిట్‌గా వారు సర్టిఫికేట్ పొంది తీసుకుపోతున్నారు. ఇది ఆల్కహాల్. మనం దానిని లేమాన్‌గా చెబుతున్నాం. అందుచేత ఎనాలసిస్‌కు పంపించి నాకు నేనే అనలైజు చేసుకోవడం, నాకు నేనే వసూలు చేసుకోవడం కాదుకదా.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఇన్నాళ్లు కెమికల్ అనాలసిస్‌కు ఎందుకు పంపించ లేదు? నా సీరియస్ ఛార్జి ఏమంటే-యీ టాక్సు ఎవేడ్ చేయించడానికే ప్రభుత్వం యిట్లా చేసింది అని.

Mr. Speaker :—Uuder the Act the Government have certain powers to levy certain amount and collect it. An aggrieved party can go to the Court. To say that the Government have to go to Court to collect the amount is something which I cannot under stand.

Sri T. V. Raghavulu :—I shall get it examined.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా. మాకు ప్రొటెక్షను కావాలి. వారు నాలుగు కాంట్రడిక్టరీ స్టేటుమెంట్సు యిచ్చారు. ఆఫీసర్సుకు బాధ్యత వున్నది కాని ప్రొడ్యూసరుది కాదు అని అన్నారు. తరువాత, ఆఫీసరుకు రెస్పాన్సిబిలిటీ లేదు, రియిన్ స్టేట్ చేశాము అన్నారు. ఇప్పటికే సంవత్సరంనర అయింది. యీ లోపల స్పిరిట్ ఎవాపొరేట్ అయిపోతుంది, అసలు ఏవరు బాధ్యులు? అక్కడ మంచినీళ్ల తప్ప యింక అనాలసిస్ చేయడానికి ఏమీ వుండదు. కన్సిడర్ చేస్తానంటే— What is there to consider· . . ,

శ్రీ టి. వి. రాఘవులు:—వారు కొంచెం కన్ ఫూజ్ చేస్తున్నారు . . .

Sri Vavilala Gopalakrishnayya :—There is no confusion. I take serious objection to it.

Sri T. V. Raghavulu :—Sir, I am on my legs.

Sri T. Nagireddy,—He is all the time on his legs.

శ్రీ టి. వి. రాఘవులు:—గుంటూరులో వున్న సబ్ ఇన్ స్పెక్టరు ఆ కన్ సైన్ మెంటు చక్ చేసి బారల్స్, సీల్స్ ఇన్ టాక్టగా వున్నాయని, లీకేజి లేకుండా—నంబరు సరిపోయిందని సర్టిఫై చేశారు. అయితే, మొట్టమొదటిలో వారి ఎక్స్‌ప్లనేషను విన కుండా వారిని సస్పెండు చేయడం, ఆ తరువాత వారి ఎక్స్‌ప్లనేషను విన్న తరువాత రూల్స్ ఆఫ్ ప్రొసీజరు ప్రకారం కంటెంటును వెరిఫై చేసి, వారికి కేవలం సీల్స్ వెరిఫై చేయడం, నంబర్ ఆఫ్ బారల్స్ వెరిఫై చేయడమే కనుక వారి తప్పు లేదు అనుకొని ఇంకొకచోట పోస్టింగు యిచ్చారు. రెండవది, ప్రొడ్యూసరుకు సంబంధించిన లైబిలిటీస్—ముందు ఆల్కహాల్ తయారు చేస్తారు, అది డినేచర్డు స్పిరిటుగా మార్చడం—ఎక్సైజువారు, డిస్టిలరీ ఆఫీసరు—వారిది ఎక్కువగా బాధ్యత అని మనవి చేసాను. అక్కడ తంబాల వారికీ గుంటూరులోవుండే సబ్ ఇన్ స్పెక్టరుకు కలపడం ఏమి న్యాయం అవుతుంది?

మిస్టర్ స్పీకర్:— కంటెంట్స్ గురించి సర్టిఫై చేయవలసిన వారు ఎవరు?

శ్రీ టి. వి. రాఘవులు:— కంటెంట్సు గురించి సర్టిఫై చేయవలసినవారు ఎక్సైజువారు, డిస్టిలరీ ఆఫీసరు.

Mr. Speaker:—Then, what is the action taken against those people?

శ్రీ టి. వి. రాఘవులు: —సస్పెండు చేశాము కదా.

Mr. Speaker:—But one man has been reinstated.

శ్రీ టి. వి. రాఘవులు:— అదికాదు. డిస్టిలరీ ఆఫీసరు - అక్కడవుండే ఎక్సైజు ఆఫీసరు సస్పెండు అయ్యారు కదా. ఎ.సి.బి. ప్రొసీడింగ్సు జరుగుతూనే వున్నాయి. మధ్యన గుంటూరులో చక్ చేసిన ఆఫీసరు కోటేశ్వరరావు. అతనిని రియిన్ స్టేటు చేయడం జరిగింది. అతను చేక్ చేసినది ఏమంటే—నంబర్ ఆఫ్ బారల్స్ ఇంటాక్టగా వున్నాయా లేదా, లీకేజి వుందా, సీల్సు సరిగా వున్నాయా లేదా అనేది. నేను అంతవరకే చక్ చేశాను, అంతకుమించి చేక్ చేయలేదు అన్నారు వారు.

Mr. Speaker :—It looks as though that action is being taken against the persons who were actually responsible for this fraud. They are kept under suspension and the matter is also referred to the Anti-Corruption Bureau and their report is awaited.

Sri T. Nagi Reddy :—One part of the question is so far as the responsibility of the officers concerned and what action should be taken against them. But what about tax evasion ?

Mr. Speaker:—They will take steps to recover the amount ?

Sri T. Nagi Reddy :— There is another point, Sir. ఇది అల్కహాలు అని సర్టిఫై చేయడానికి కెమికల్ ఎగ్జామినేషను జరగాలి ఇది ఒక్క దాంట్లోనే జరిగింది, మిగతావాటిలో జరగేవరకు టాక్సు ఫిక్స్ చేయలేము కాబట్టి వసూలుకూడ చేయలేమనేది ఆర్గుమెంటు. ఎప్పుడు అల్కహాలు టెస్టు జరుగుతుంది? ఎప్పుడు ఫిక్స్ చేస్తారు, ఎప్పుడు వసూలు చేస్తారు?

Why is it that they have taken such a long time to get it examined ?

(No answer)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: —కోర్టులో యీ సమస్య వుందంటున్నారు. కోర్టులో వున్నది ఇదికాదు. అతని లైసెన్సు రద్దు చేస్తే, చేయవద్దు అన్నాడు. కాని డబ్బు వసూలు చేయడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ కె. గోవిందరావు: —కోర్టులో వుండిపోయాయి ఆ బారల్స్. ఒక్కదానిని మాత్రమే చూచాము అన్నారు. ఆ ఒక్కదానికి టాక్సు ఫిక్స్ చేసి వసూలు చేయవచ్చు కదా. ఒకటిన్నర సంవత్సరాలనుంచి తమచేతిల్లో పెట్టుకొని ఎనాలసిస్‌కు పంపించక పోవడానికి కారణం ఏమిటి? మేనేజిమెంటు, ప్రొహిబిషను ఆఫీసరులు అంతా కలిసి కుంభకోణం చేస్తున్నారు, రెక్టిఫైడ్ స్పిరిటును డినేచర్డ్ స్పిరిటుగా అమ్మకం చాల కాలంనుంచి సాగిస్తున్నారు, ఇదిమేము ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ, లారీ దొరికి నప్పటికీకూడ అనాలసిస్ చేయించడానికి కూడ యీ ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. charge this -Government that it is not paying attention towards corruption.

శ్రీ టి. వి. రాఘవులు: —ఆ ఛార్జికి సంబంధించినంతవరకు-నేను యీ పోర్టు ఫోలియో తీసుకుని ఎన్ని రోజులు అయినదో తమకు తెలుసు. ఆ సాంపిల్స్ ఎందుకు ఎనాలిసిస్ చేయడం జరగలేదు అన్నది నేనే మళ్లా వ్రాసి తెప్పించుకున్నాను. ఇది నేను మళ్లా పర్యాయ చేసాను.

Mr. Speaker:— It is rather unfair to make any charges against him. He has been in charge of the portfolio hardly for a month. Any how, please see that the matter is expedited and disposed of.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు: — ఎక్సైజు డ్యూటీ పే చేయడానికి లైయబుల్ ఎవరు? అక్కడ వేర్‌హౌవుస్ వుంటుంది, ఎక్సైజు ఆఫీసరు వుంటారు. ఎక్సైజు డ్యూటీ పే చేసిన తరువాతనే ఆఫీసరు స్టాక్ రిలీజు చేస్తారు. అల్కహాల్ ఆవిరైపోయి అయింది. డినేచర్డ్ స్పిరిట్ అనే కవరు క్రింద తీసుకువెడుతున్నప్పటికి

స్టాక్ చెక్ చేస్తే తెలుస్తుంది కదా. లయిసెన్సీ మాన్యుఫ్యాక్చరర్ది కనుక అతని దగ్గరనుంచి is there any stay order issued by the Court in favour of the manufacturer?

శ్రీ టి. వి. రాఘవులు:—నేను ఎగ్జామిన్ చేయిస్తాను. వారు డినేచర్డ్ స్పిరిట్ గా తీసుకు వెడుతున్నారు.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు):—ఈ బారల్స్ కోర్టులో ప్రొడ్యూస్ చేశారా లేక యింకా వారి దగ్గర వున్నాయా? కెమికల్ ఎనాలసిస్కు కోర్టువారు పంపించలేదా, వారే పంపించలేదా?

శ్రీ టి. వి. రాఘవులు:—కోర్టులో శాంపిల్స్ వుంటాయి కాని ఇదంతా తీసుకు వెళ్లి కోర్టులో పెట్టారని అనుకోను.

శ్రీ ఎ. మాధవరావు:—నాలుగు బారల్స్ లోంచి శాంపిల్స్ తీసి కోర్టుకు పంపితే కోర్టువారు కెమికల్ అనాలసిస్కు పంపించారా లేకపోతే వారు ప్రొడ్యూస్ చేసిన తరువాత డిస్ట్రాయి చేయాలని ఉత్తర్వులు వేయాలి.

Mr. Speaker :—These barrels were the subject matter of some offence. Perhaps this matter was referred to the Court. The property also would have been disposed of according to the orders of the Court. We do not know what the Court has ordered and how they have been disposed of.

Sri T.V. Raghavulu :—That must be pronounced by an authentic Court.

Mr. Speaker :—Why should the Government go to Court to tax the amount ? In other words, why the Government has to petition and ask the Court to fix the amount. I do not think it is necessary. The concerned officer after getting the report of the Chemical Examiner should proceed in the matter and then if the aggrieved party feels that the amount is sought to be collected unjustly, he should go to Court, I am not aware of any procedure where by the Government is compelled to go to Court and fix the amount. After getting the report of the Chemical Examiner the Government will know it and then it can fix the amount.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ):—Manufacturers Society అంటున్నారు. అందులో కార్యవర్గ సభ్యులు ఎవరు? ప్రెసిడెంటు, కార్యదర్శి ఎవరు? అందులో ఏ పార్టీకైనా సంబంధం ఉన్నవారున్నారా?

*Mr. Speaker:*—If the hon. Minister has got the information he can furnish. Otherwise he can say he has no information.

శ్రీ టి. వి. రాఘవులు:—లేదు. ఆ information లేదు. కులగోత్రాలకు సంబంధించిన సమస్య.

శ్రీ జి. సి. వెంకన్న:—అందులో సెక్రటరీ స్వతంత్రపార్టీవారని తెలుస్తోంది.

శ్రీ వి. పాలవెల్లి (కోడవరం):— Board of Directors లో కాంగ్రెసు, కమ్యూనిస్టు, స్వతంత్ర అన్ని పార్టీలవారున్నారు.

మిస్టర్ స్పీకర్ :—మంచివాళ్ళు, చెడ్డవాళ్ళు అన్ని చోట్ల అన్ని పార్టీలలోను ఉంటారు.

ఒక గౌరవ సభ్యుడు:—అనకాపల్లి కోఆపరేటివ్ అగ్రికల్చరల్ ఇండస్ట్రియల్ సొసైటీకి వి.వి. రమణగారు సెక్రటరీగా ఉన్నారనితెలుస్తోంది. He is an ex-M.P. of Swatantra Party. అది నిజమేనా?

Mr. Speaker :—Has the hon. Minister got information that Sri V. V. Ramana is the Secretary of that Society?

Sri T. V. Raghavulu :—I require notice, Sir.

శ్రీ వి. పాలవెల్లి :—వి.వి. రమణగారు సెక్రటరీగా ఉన్నారని అంటున్నారు, ప్రెశిడెంటుగా ఉన్నది కాంగ్రెసువారైన పి. ఎల్. ఎన్. రాజుగారు, పి. వి. రమణ, Ex. M. L. A. దాని డైరక్టరు, మిస్సుల సూర్యనారాయణగారు, కాంగ్రెసు M. P. వైస్ ప్రెశిడెంటు. జరగవలసిన procedure జరుగుతోంది. ఎక్కువ బాధ్యత కాంగ్రెసు వారిదే.

Mr. Speaker :—What the hon. Member says is–the President is a Congressman. The Minister has no information about all these things. If members are so much interested they can send separate questions. He will collect the information and furnish to the House.

MUNSIFF MAGISTRATE COURT FOR EACH TALUK.

S. No. 1-N .

S. No. Q. No. 55-W :—Sarvasri S. Jagannadham & Ch. Satyanarayana (Pondur) :—Will the hon. Minister for Law and Prisons be pleased to state :

a) whether the new scheme of one Munsiff Magistrate Court for each taluk has been finalised:

b) whether each Court is provided with an Assistant Public Prosecutor; and

c) if not, the reasons therefor?

The Minister for Law and Prisons (Sri P.V. Narasimha Rao):—

(a) The answer is in the affirmaiive.

(b) The answer is in the negative.

(c) The work load in a Munsiff Magistrate's Court does not warrant the appointment of an Assistant Public Prosecutor for each Court exclusively.

శ్రీ పి. వి. నరసింహారావు :—(ఎ) అవును (బి) కాదు (సి) ఒక్కొక్క మునిసిఫ్ మేజిస్ట్రేటు న్యాయాలయాలలో ఉండే పని అక్కడ నేరుగా ఒక ఎ.పి.పి.ని నియమించవలసినంత ఉంటుందని లేదు. ఉన్నచోటనే పెట్టినాము, లేనిచోట పెట్టే ప్రశ్న ఉదయించదు.

శ్రీ జె. జోజి (పాలకొండ) :— పాలకొండ మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టు ఎన్నికలు జరిగిన తక్షణమే ఇస్తామని బ్రహ్మానందరెడ్డి గారు announce చేసారు,

నోటిఫికేషన్ గూడా జరిగింది. ఇంతవరకు నోటిఫికేషన్ అమలుచేయక పోవడానికి కారణం ఏమిటి ?

Mr. Speaker :—Better to put a separate question. Any how has the hon. Minister got any information on that?

Sri P. V. Narasimha Rao :—No, Sir.

Mr. Speaker :—The hon. Chief Minister seems to have made an announcement to establish a separate court at Palakonda along with the next batch of Munsif Magistrates' Courts that are going to be established.

శ్రీ పి. గున్నయ్య :— ప్రతి తాలూకాలోను మునిసిఫ్ మేజస్ట్రేట్ కోర్టులను ప్రభుత్వం పెట్టినందుకు ప్రజలు చాలా ఆనందిస్తున్నారు. ఖర్చులు చాలా తగ్గినాయి.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్న అడిగితే బాగుంటుంది.

శ్రీ పి. గున్నయ్య :— ప్రశ్ననే అడుగుతున్నాను. కోర్టులు పెట్టారు. కాని కోర్టులు ఎవరికోసం పెట్టారో ఆ పార్టీలు రోడ్లమీద ఉంటున్నారు—ఎండలోను, వర్షంలోను కూడా, వారిని క్రమశిక్షణలో పెట్టే అధికారులు, బంట్రోతులు పంకాలక్రింద ఉంటున్నారు. కోర్టులు పెట్టిన ప్రతిచోట మనలను ఎన్నుకున్న వోటర్లను కొంచెం నీడ అయినా కలిగించడానికి షెడ్లు కట్టించడానికి ఆలోచిస్తున్నారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— క్రొత్తగా కోర్టులు పెట్టినచోట వాటికి సంబంధించిన అవసరాలు కొన్ని ఉన్నాయి. We are looking to it.

Sri P. Basi Reddy (Pulivendla) :—What are the districts where the scheme has not been introduced yet? When do the Government propose to introduce the scheme in those districts?

Sri P. V. Narasimha Rao :—The districts are Guntur, Chittoor and the district from which the hon. Member hails. These are the three districts where this has not been introduced. We are taking steps to introduce it at the earliest.

శ్రీ పి. సుబ్బయ్య :— అన్ని తాలూకాలలోను పెట్టారని అన్నారు. కొన్ని తాలూకాలలో పెట్టలేదు, ఉదహరణకు పొదిలి తాలూకాలో మునిసిఫ్ మేజస్ట్రేటు లేదు. రామన్నపేటలో లేదు. పెట్టని తాలూకాలకు విస్తరింపజేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— Next batch లో ఆలోచిస్తాము. Work load ను బట్టి అనవసరమని హైకోర్టువారు అన్నారు. నెల్లూరు జిల్లాలో మాత్రం ఒక కోర్టుక్రింద రెండు తాలూకాలు ఇప్పుడున్న మాట వాస్తవమే. Work load ను బట్టి ఆలోచిస్తాము.

The intention is to complete it as early as possible. But there are certain difficulties such as financial stringency and so on. But still I hope we will be able to complete it very early.

Sri P. Basi Reddy :—May we have an idea as to what time the Government is likely to take for the completion?

Sri P. V. Narasimha Rao :—That is the idea I am able to give at present.

Mr. Speaker :—As and when finances permit.

శ్రీ ఎస్. వేమయ్య :— అన్ని తాలూకాలలోను పెడతామని మంత్రి గారు అన్నారు. పెట్టినచోట్ల కూడా minimum accommodation లేకుండా ఉంది. నీళ్ళ, నీడకూడ లేకుండాఉన్నాయి, minimum requirements అయినా ఉండేటట్లు చూస్తారా ?

Sri P. V. Narasimha Rao:—Hon. Members know that this scheme was introduced in stages. Now in the introduction of the scheme in a few districts we are also looking into the different needs that have arisen and those needs are sought to be met. Therefore it is being taken as a phased programme and I am sure that the completion of the introduction will not take very long, Sir.

శ్రీ ఎ. మాధవరావు:—తాలూకాలలో కోర్టులు పెట్టిన కొన్నిచోట్ల filing లేకుండా establishment ఖర్చులు చాలా పెరిగిపోయాయి. అవికూడా రావడంలేదు. ప్రతి తాలూకాలోను పెట్టే బదులు రెండు తాలూకాలకు కలిపి పెడితే establishment ఖర్చులు కలసివస్తాయి. నెల్లూరుజిల్లాలో ఆత్మకూరులో ఒక కోర్టు ఉన్నది. అక్కడ establishment ఖర్చులుకూడా రావడంలేదు. ఇటువంటి సందర్భాలలో రెండు తాలూకాలకు కలిపి పెట్టడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఉదయగిరికి, ఆత్మకూరుకు కలిపి ఉన్నాయను కుంటాను. ఈ స్కీము మొదట ప్రవేశపెట్టినపుడు లాభసాటిగా ఉంటుందా లేదా అనేది ఆలోచించడం సరియైనది కాదు; ప్రజల సౌకర్యం దృష్ట్యానే చూడవలసి ఉంటుంది; అది ముఖ్యమైన విషయం అనుకోవడం జరిగింది. ఆదాయం ఎంత వస్తుందనే దృష్టి ఇదివరకు ఉండేది. ఆ దృష్టి సరియైనది కాదని తిరిగి ఆలోచన చేయడం జరిగింది.

శ్రీ టి.జి.ఎల్. తిమ్మయ్య (ఆదోని):—Work load అనుసరించి పెడతామని అన్నారు. ఆదోని తాలూకాలో work load ఎక్కువగా ఉన్నది. అక్కడ Additional Munsif Magistrate Court ఇస్తారా?

Sri P. V. Narasimha Rao:—There is always the possibility of having an additional court whatever the work load permits. If there is any such thing, perhaps the High court will be seized of it and they will recommend to Government.

శ్రీ పి. జంగారెడ్డి (పర్కాల్):— రెండు తాలూకాలకు కలిపి పెడతామని అన్నారు. వరంగల్లు, ములుగు. పరకాల తాలూకాలకు కలిపి వరంగల్లులో ఒకటి ఉండడంవల్ల ప్రజలు బాధపడుతున్నారు. పరకాలలో కోర్టు పెట్టడానికి ఆలోచన ఉన్నట్లు విన్నాము. దీనిని గురించి ఏమయినా సెలవిస్తారా?

Sri P. V. Narasimha Rao:—That is a fact. పరకాలలో ఇదివరకు కోర్టు ఉండేది. ఇటీవల వరంగల్లు తేవడంజరిగింది. Finances చూసి తెలంగాణా లోని కోర్టులను తాలూకాలకు ఉండేట్లు పరిశీలించడానికి ప్రయత్నం చేస్తాము.

Sri G. Sivayya (Puttur) :—In view of the delay in implementing this new scheme is the Government prepared to make all temporary courts as permanent courts?

Sri P. V. Narasimha Rao :—Now, I don't think there are many temporary courts, i.e., Munsif-Magistrates' courts. All the courts we have established recently-they are all permanent.

Sri G. Sivayya :—It has not yet been issued. There are many temporary courts still extending from year to year.

Sri P. V. Narasimha Rao :—That is only in the districts where the scheme has not been introduced. In the nature of things when we established courts in the other eight districts, the courts were all permanent. The temporary courts are running only in Chittoor, Cuddapah and Guntur. So, when the new scheme is introduced in those districts also the question of temporary courts will not arise any longer.

Sri P. Basi Reddy :-Is it true that Cuddapah district was among the first three districts selected for introduction of the scheme and that it was later on dropped? If so, may I know the reason for dropping the district?

Sri P. V. Narasimha Rao :—I don't think there was any such clear-cut priority fixed to any district. There were several priorities drawn up and several matters were taken into account. In the Cabinet we thought we would take at one stretch. So we started from Srikakulam and somehow gaps have been filled.The three districts are more or less clustered together-Guntur, Cupdapah and Chittoor-they will be taken up. I don't think there were any special reasons which weighed with Government for taking up a district or not taking up a district.

Sri P. Basi Reedy :—My question has not been answered. Is it a fact that Cuddaph was selected along with the other two districts and that it was later on dropped and some other district was substituted.

Sri P. V. Narasimha Rao :—No, Sir, there is no question of selecting the district and then dropping it. Such a thing did not take place.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు):—గుంటూరుజిల్లా ఎక్కువ కంట్రిబ్యూటు చేస్తున్నది. గుంటూరులో 9 సబ్‌కోర్టులున్నాయి కదా. గుంటూరు జిల్లాలో యీ స్కీమును మొదలుపెట్టకుండా తక్కినజిల్లాలలో ప్రవేశపెట్టడానికి కారణాలు చెబుతారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—తీసుకున్నప్పుడు ఒకటి రెండు లైటు డిస్ట్రిక్ట్సు ఒక హెవీ డిస్ట్రిక్టును కంబైను చేసి తీసుకోవడం జరిగింది. ఇప్పుడు గుంటూరు జిల్లా హెవీ డిస్ట్రిక్టు మిగిలిపోయింది. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరిజిల్లాలను తీసుకోవడం జరిగింది. అందువల్ల గుంటూరు జిల్లా వెనక ఉండడానికి కారణం ఏమీ లేదు. ఇప్పుడు వచ్చే బ్యాచిలో గుంటూరు జిల్లా తప్పకుండా వస్తుంది.

శ్రీ కె. మునుస్వామి (సత్యవీడు):— నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేటనుంచి వెంకటగిరి కోర్టుకు పోవాలంటే బస్సు రూటు లేదు, కనెక్షను లేదు. యాజిటేషను

చేశాము, అప్లికేషను యిచ్చాము. కలెక్టరుగారు వచ్చినప్పుడు చెప్పాము. సూళ్ళూరుపేటలో పెట్టడానికి స్కీము ఉన్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు:—బస్సు రూటు కావాలంటున్నారో, కోర్టు కావాలంటున్నారో అర్థంకావడం లేదు.

శ్రీ కె. మునుస్వామి:—కోర్టు.

శ్రీ పి. వి. నరసింహారావు:—కోర్టు విషయం నేను ఇదివరకు మనవిచేశాను. నెల్లూరు జిల్లాలో రెండు తాలూకాలకు ఒక కోర్టు పెట్టడం జరిగింది. పెట్టినా కూడా పునరాలోచన చేస్తామని యిదివరకు మనవిచేశాను.

శ్రీ పి. గున్నయ్య:—అధ్యక్షా, శాసనసభ జరుగుతూ ఉండగా శాసనసభ్యుల మీద జడ్జిగారు వారంటు యిస్యూచేస్తున్నారు. శాసనసభ్యుల గౌరవం కాపాడడానికి శాసనసభ జరుగుతూ ఉండగా నోటీసు యెలా చేయకూడదు. తరువాత శాసనసభ లేని కాలంలో నోటీసు శాసనసభ్యునికి యివ్వవచ్చు. నోటీసుప్రకారం వెళ్ళేటప్పుడు కనీసం శాసనసభ్యునియొక్క గౌరవాన్ని కాపాడడానికి ఆయన వచ్చారు దయచేసి కూర్చోండని బంట్రోతుచేత చెప్పించడానికి ప్రయత్నం చేసి మునసబుగారు పిలిచే వరకు కూర్చొనడానికి తగిన అవకాశం యివ్వడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:—అది తమరు ఆలోచించిచెప్పండి. శాసనసభ్యుల రైట్సు అనేటటువంటివి—I think the instructions should come from the hon. Speaker.

శ్రీ పి. గున్నయ్య:—అధ్యక్షా, ఒక ఎం. ఎల్. సి. గారికి వారంటు యిస్యూ చేశారు. భయపడిపోయి ట్రెయినులో వెళ్ళారు. శాసనసభ కార్యక్రమాలు జరుగుతూ ఉండగా యే ఆఫీసరూ శాసనసభ్యునికి నోటీసు యివ్వకూడదని రూలింగు యివ్వాలని ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—యెవరిహక్కుకు భంగం కలిగించారో పేరు యివ్వండి.

శ్రీ పి. గున్నయ్య:—యెం. యెల్. సి. గారికి జరిగింది.

మిస్టర్ స్పీకర్:—కౌన్సిలు చైర్మనుగారు చూసుకుంటారు.

శ్రీ టి. లక్ష్మారెడ్డి (ఘనపూర్):—మొత్తంమీద చాలా కోర్టులు పెట్టవలసినవి ఉన్నాయి. ప్రయారిటీలను యేర్పరిచేటప్పుడు ప్రిన్సిపుల్సు పెట్టకూడదా?

శ్రీ పి. వి. నరసింహారావు:— ఒక్కసారి పెట్టడానికి డబ్బులేదు కాబట్టి అప్పుడు మూడు జిల్లాల చొప్పున తీసుకోవడం జరిగింది. మిగిలినవి 8 జిల్లాలు. కనుక యిబ్బంది లేదు.

LIFT IRRIGATION SCHEME TO MAHENDRA TANAYA.

S. No. 1-0 .

S. No. Q. No. 55-E. Sri P. Gunnayya :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that consequent to the failure of the Government to take up the Lift Irrigation Scheme to Mahendra Tanaya, near Meliyaputti, Pathapatnam taluk, Srikakulam district for which investigation has been completed ten years ago, paddy crops are lost every year in an extent of 50 thousand acres of land; and

(b) if so, when the said work will be taken up?

The Minister for Irrigation (Sri S. Sidda Reddy):—(a) No, Sir.

(b) Does not arise.

(ఎ) అటువంటి ప్రతిపాదన యేమీ లేదు.

(బి) ఉదయించదు.

శ్రీ పి. గున్నయ్య:—మహేంద్రతనయ లిఫ్టు యిరిగేషను స్కీము గురించి 10 సంవత్సరాలనుంచి నేను, రాష్ట్రనాయకులైన లక్ష్మణదాసుగారు ఆందోళన చెందుతున్నాము. ఈ ప్రశ్న డిపార్టుమెంటుకి వెళ్ళిందో లేదో తెలియదు. ఈ స్కీము వల్ల 50 వేల ఎకరాల భూమి తడుస్తుంది. 10 సంవత్సరాలనుంచి అడుగుతున్న దానికి పిటిషను లేదు, ప్రశ్నే ఉద్భవించదు అంటున్నారు, యెందువల్ల.

శ్రీ ఎన్. సిద్దారెడ్డి:—అట్లాంటిది యేమీ లేదు. ప్రతిపాదన లేదు. ఇన్వెస్టిగేషను జరగలేదు. దర్యాప్తు యేమీ లేదు.

శ్రీ పి. గున్నయ్య:—అధ్యక్షా, కొద్దిరోజులైనది పిటిషను యిచ్చాము. ఆ యేరియా ఒరిస్సా బోర్డరులో ఉంది. ఒరిస్సాలో సస్యశ్యామలంగా ఎకరానికి 50 బస్తాలు పండుతున్నాయి. మన ఏరియాలో 5 బస్తాలు పండకపోతే ఆంధ్రదేశం యిలాగే ఉందనుకుంటారు. దయచేసి నేను యిచ్చిన పిటిషను పైన ప్రభుత్వంవారు గట్టి చర్య తీసుకుంటారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:—ఆ పిటిషనుమీద విచారణ జరిపిస్తాము.

శ్రీ పి. సుబ్బయ్య:—కేంద్రప్రభుత్వానికి కొన్ని లిఫ్టు యిరిగేషను స్కీములు పంపించినట్లు చెప్పారు. కోయలకుంట్లలోని స్కీముల విషయం యేమయింది? డబ్బులేని కారణంవల్ల నిరాకరించారా?

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి:—చాలా స్కీములు పంపించబడినవి. కొన్ని అమలు జరుగుతున్నాయి. కొన్ని లేదు. సెపరేటు క్వశ్చను వేస్తే డిటెయిల్సు తెప్పించి యిస్తాను.

Mr. Speaker:— There are two more questions by Sri M. Veeraraghava Rao. He is not here to put the question.

An hon. Member:—He has authorised me to put the questions.

Mr. Speaker: —There is no question of authorising any other hon. Member. The answers will be read out for the information of the House.

## APPOINTMENT OF ADDITIONAL PUBLIC PROSECUTOR IN THE AMALAPURAM COURT.

S. No. 1-P:—

S. No. Q. No. 56-F: Q.—Sri M. Veeraraghava Rao:—Will the hon. Minister for Law and Endowments be pleased to state:

(a) Whether the Government have called for applications for appointment of an additional Public Prosecutor in the Amalapuram Court;

(b) If so, the qualifications to be fulfilled by the applicants: and

(c) the names of the applicants?

Sri P. V. Narasimha Rao:— (a) No, Sir.

(b) Does not arise.

(c) Also does not arise.

## APPOINTMENT OF ADDITIONAL PUBLIC PROSECUTOR AT KAKINADA

S. No. 1-Q:—

S.No.Q.No. 56-G:—Sri M. Veeraraghava Rao: — Will the hon Mintster for Law and Endowments be pleased to state:

(a) whether the Government have called for applications for the appointment of an Additional Public Prosecutor at Kakinada;

(b) if so, the qualifications required for the post;

(c) the number and names of the applicants who have submitted their applications in time?

Sri P. V. Narsimha Rao:— (a) No, Sir.

(b) Does not arise.

(c) Also does not arise.

## MESSAGES FROM THE COUNCIL

*re :* THE ANDHRA PRADESH APPROPRIATION (VOTE ON ACCOUNT) BILL, 1967

*re* : THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1967.

*re :* THE ANDHRB PRADESH SUGAR-CHNE (REGULATION OF SUPPLY AND PURCHASE) AMENDMENT BILL, 1967.

Mr. Speaker:— I am to announce to the House that I have received the following messages from the Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of each of the following bills which were passed by the Legislative Assembly at its sitting held on 31st March, 1967 and transmitted to the Legislative Council for re-consideration, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said bills.

1. Andhra Pradesha Appropriation (Vote on Account) Bill, 1967

2. Andhra Pradsh Appropriation Bill, 1967.

Chairman, A. P. Legislative Council."

The next one. "In accordance with Rule 174 of the Andhra pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendment Bill, 1967, i. e. L. A. P. 1/67 as passed and agreed to by the Legislative Council on 1st April, 1967 without any amendment and signed by me.

Chairman. A. P. Legislative Council."

Now, there are 15 matters under Rule 74. So, if the hon. members Co-operate with me, I will dispose them of in 45 minutes. I would request the hon. Members to be brief, and the Ministers also should be brief in answering and making their statements. That would be better.

## POINT OF INFORMATION

### *re* :—INCLUSION OF NEW MINISTERS IN THE CABINET

Sri C. V. K. Rao :— Mr. Speaker, Sir. I desire a clarification from the Chief Minister. As the sittings of the House are going on, there have been news items in the Press that 5 Ministers are going to be appointed by the Chief Minister. Any member who is responsible to this House expects that such a pronouncement comes out from the mouth of the Chief Minister. Is it not advisable that he should enlighten this House, Sir.

Mr. Speaker :—I do not know what the Chief Minister is going to do. So far as I am concerned, I have no information as to what the Government or the Chief Minister is going to do. We cannot ask the Chief Minister to give out the names of the Members he is going to take in his ministry. If the Chief Minister himself offers to give out the names, I have no objection.

Sri C. V. K. Rao :—I would request the leader of the House and the Chief Minister to announce and take the House into confi-

dence. Let us know it before-hand. It is in the fitness of things that the Chief Minister and the Leader of the House should take this House into confidence. I would request him through you, Sir.

Mr. Speaker :—Is the Chief Minister going to comply with his request ?

Sri T. Nagi Reddy (Anantapur) : -He has complied with the request of the press, Sir. Now, he can as well comply with the request of the House.

(Laughter)

## CALLING ATTENTION TO MATTERS OF PUBLIC IMPORTANCE

*re:* - The reported statement of the Minister for Public Works, Mysore, regarding the stoppage of second phase of Nagarjunasagar and Srisailam Projects in the Mysore Legislative Assembly.

Mr. Speaker :—Now we shall take up the first item of the Call Attention to matters of Urgent Public Importance given notice of by Sarvasri T. C. Rajan, Chowdary Satyanarayana, K. Butchi Rayudu, G. Satyanarayana Rao, K. Appala Naidu and Vavilala Gopalakrishnayya calling the attention of the Chief Minister regarding the reported statement of the Minister for Public Works, Mysore regarding the stoppage of second phase of Nagarjunasagar Project and the Srisailam Project in the Mysore Legislative Assembly.

(Sri T. C. Rajan Rose in his seat)

Mr. Speaker :—Very good. Has he got an extract of the press. Please read out that thing. Let us see what the Minister has got to say about it.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు):—శాసనసభలో మైసూరు పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి వీరేంద్రపాటిల్ వెల్లడి గోదావరి నదీజలాల వివాదం ట్రిబ్యునల్ ద్వారా తేలాలని పట్టుదల "నాగార్జునసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రారంభించకుండా మైసూరు ప్రభుత్వము నిరోధించినదని నేడు మైసూరు శాసన సభలో పబ్లిక్‌వర్క్స్ శాఖామంత్రి వీరేంద్రపాటిల్ ప్రకటించారు. అంతర రాష్ట్రీయ నదీజలాల వివాద చట్టము ప్రకారం కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపాలన్న తమ దరఖాస్తును మైసూరు ప్రభుత్వము ఉపసంహరించుకోలేదని ఆయన తెలిపారు. గవర్నరు ప్రసంగముపై జరుగుతున్న చర్చలో శ్రీ పాటిల్ నిన్న జోక్యము చేసుకొని చేసిన ప్రసంగాన్ని నేడు కొనసాగిస్తూ పై విధంగా చెప్పారు. మైసూరు అవసరాలు తీరిన అనంతరము కృష్ణా నదిలోవున్న మిగులు నీటిపై నాగార్జున సాగర్ రెండవ దశ నిర్మాణం ఆధారపడివుందని ఆయన అన్నారు. ఈ వివాదాన్ని

ట్రిబ్యునల్‌కు నివేదించవలసినది కేంద్రప్రభుత్వమే అని చెప్పారు. అందువల్ల ఇంకా ఆలస్యమైతే మన ప్రజలపైన ఎక్కువ భారముపడుతుంది. అందువల్ల ఎలాంటి ఆలస్యము చేయక రెండవ దశ నిర్మాణానికి ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ఏమిటిఅని అడుగుతున్నాను.

*Mr. Speaker:*—The Minister for Public Works, Mysore seems to have made a statement on the floor of the House that steps should be taken to stop the second phase of the Nagarjunasagar project.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—అధ్యక్షా, ఇంతవరకు ఎందుకు చేయలేదు అంటె తను లేడనికారణము చెప్పారు. అందువల్ల ఆలస్యమైనదట తను వచ్చారు కనుక ఆపివేస్తున్నారుట. శ్రీశైలం ప్రాజక్టును పూర్తిగా obstruct చేస్తామని అన్నారు. వారే ఆపారని వారు అంటున్నారు. అది మాకు ఆశ్చర్యము. కేంద్ర ప్రభుత్వమువారు ఆపాటు అంటే కొంత అర్థము చేసుకొనవచ్చు. Mysore prevented Andhra from taking up the Srisailam and the second phase of the Nagarjunasagar project. The Public Works Minister, Sri Veerendra Patil told the excited Mysore Assembly yesterday. అది చాలా serious objection. Second phase రాలేదేమిఅంటే ఒక టే phase రెండు ఫేజులులేవు convenience కోసము అట్లా మనము పెట్టుకొన్నాము అని మన మంత్రిగారు చెబుతారు. రెండవ దశను ఆపాము అనివారు అంటున్నారు. ఏదీ తేలకుండాపుంది. ఇది స్పష్టము చేయాలని మనవిచేస్తున్నాను.

Sri K. Brahmananda Reddy :—Sir, the Nandikonda, now Nagarjunasagar Project, the project estimate as jointly submitted by the Governments of Andhra and Hyderabad in 1954 envisaged construction of a dam at Nandikonda to an ultimate heiget of FRL plus590 the dam being built to FRL plus 525 in the first phase of the project. According to. This project report the length of the Nagarjunasagar Right Canal will be 276 miles and that of the Left Bank Canal will be 140 miles. The total ayacut expected to be benefited under the Nagarjunasagar Project according to the Joint Report of 1954 was 31.83 lakhs acres. The Technical Committee of the Planning Commission who have examined the Joint Report accepted this scheme in full but suggested, on financial considerations that only the first phase of the Project, Nagarjunasagar Project might be taken up for execution. The first phase of the project has therefore been taken up for execution. Subsequently, in 1960 a Commission on Plan Projects had recommended that the construction of Nagarjunasagar dam should to an height of FRL *plus* 546 in the spill-way portion against FRL *plus* 525 originally sanctioned and to *plus* 590 in the non spill-way portions. This recommendation was accepted by the Government of Andhra Pradesh and construction of the dam is being proceeded with.

Accordingly, the length of the Nagarjunasagar right and left canals in the first phase which is under execution will be 127 miles and

111 miles respectively. Both the canals are being constructed for carrying head discharge of 11,000 cusecs. The canals are being executed in such a way that by merely lining the existing canal and raising the bank by 3' they will carry the ultimate discharge of 21,000 cusecs in the Right canal and 15,000 cusecs in the Left canal. The dam is also being built for a section to suit to the ultimate height of plus 590 FRL. Thus, a sizable portion of expenditure relating to the second phase is included in the sanction of the first phase. The total ayacut which is expected to be benefited under the Nagarjunasagar project is fixed as 22 lakhs acres. The first phase of the project which is under execution is expected to be completed during the IV Five-Year Plan. Proposals for second phase of the Nagarjunasagar project have been called *for* from the Chief Engineer, Nagarjunasagar canals and they are awaited. The Union Minister for Irrigation and Power in his statement in the Lok Sabha on 23rd March, 1963 clearly indicated that the second stage of Nagarjunasagar Project could not be cleared after investigations and diversion of Godavary supply are completed and the quantum and levels of such diversions are known. The CWPC are now conducting investigations on diversion of Godavary supply and they are in progress. Therefore, we are confident that the second stage of the Nagarjunasagar project will be cleared by the Government of India after the investigations are over. The Srisailam project is being executed as planned and the works in progress, అదే వారక్కడ చెప్పారని పత్రికల్లో వచ్చింది. ఎందుకు చెప్పారో ఏమో నేనిప్పుడు చెప్పలేను. అందుకని మనకున్న స్టాండ్ కాని, మొట్టమొదటనుండివున్న ఎగ్రిమెంట్ విషయం కాని స్టేటుకు, దేశానికి అందరకూ తెలిసినవే, అందుకు నాగార్జునసాగర్ రెండవ స్టేజి ప్రాజెక్టుకు ఫస్ట్ ఫేజ్ పూర్తి కాగానే ఎంతవరకు ప్రయత్నంచేసి తీసుకురావటానికి వీలుంటుందో అంతవరకూ ప్రభుత్వం కృషిచేస్తుందని మనవిచేస్తున్నాను.

*re:* Alleged murder of Sri B. Tirupatayya, Sarpanch, Dhulipalla.

Mr. Speaker :—The next one is the one in which Sri Vavilala Gopalakrishnayya has given notice. That is regarding the alleged murder of Sri B. Tirupatayya, Sarpanch, Dhulipalla. Please try to be brief.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వున్నారు, జనసంఘ అభ్యర్థి వున్నారు, నేను ఇండిపెండెంట్‌గా నిలబడివున్నాను. అక్కడ కులతత్వం తీవ్రంగావచ్చింది. వారు కమ్మకులంకు చెందినవారు. తిరుపతయ్య గారు లీడర్‌గా వ్యవహరించి పని చేశారు. ఆ గ్రామాల్లోవున్న కమ్మవారు ఓటు చేశారు. కాని పనిచేసింది ఆయనొక్కరే. వారిని 6వ తేదీ ఉదయం వారి ఇంటి ముందు హత్యచేశారు. నాకిక్కడకు వెంటనే టెలిఫోన్ వచ్చింది. వాతావరణం ప్రమాదస్థితికి రాబోతున్నది, మిగిలినచోట్లకుకూడా రాబోతున్నది. దీనిగురించి ఏమి దర్యాప్తు చేశారో వివరించవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను,

Sri K. Brahmananda Reddy :—Sir, the village of Dhulipalla in Sattenapalli taluk has a population of 2,200. The dominant Kamma community in the village was divided into two rival groups, Communists and the Congress, one led by the deceased Sri Badampalli Tirupatayya and the other by Unnava Audiah, one of the accused in this murder case. Ill-feelings between the two groups were existing ever since the deceased became the sarpanch of the village in the year 1953. The recent general election gave them an opportunity to release their pent up feelings. Both the groups tried to wrest as many votes as possible to the respective candidates. But ultimately Sri Vavilala Gopalakrishnayya supported by the deceased secured majority of the votes inspite of strenous efforts made by the other group. The deceased group started heckling the other group. The leaders of the other group took this as humiliation and resolved to put an end to the deceased. But, the deceased was rarely found in the village after the elections, on 5-3-1967 he came to the village. On the morning of 6-3-1967, when he was going to village chavadi 13 persons armed with spears, arms and stones took him unawares and stabbed him to death. The accused ran away. The police, on receipt of information rushed to the scene of offence and registered a case under Sections 147, 148, 149 and 302 I. P. C. in Rajupalem Police Station and took up investigation. An autopsy was conducted over the dead body of the deceased and the Doctor opined that the deceased died of shock and hmorrage as a result of injuries sustained. The Superintendent of Police, Guntur has added that in his opinion, it is a clear case of pre-medicated murder where sufficient direct evidence is available. The accused has been absconding eversince the commission of the offence. The police are making strenous efforts to arrest the accused. The Circle Inspector of Police, Sattenapalli has been instructed to apprehend the accused and charge the case in consultation with the A. P. P.

*re* : Stoppage of Salaries to the employees of the Electricity Board.

Mr. Speaker :— Now, the next one in which Sri V. Palavelli has called the attention of the Chief Minister regarding the stoppage of salaries to the employees of the Electricity Board.

శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, ప్రభుత్వోద్యోగులందరూ ఒకటవ తేదీ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూడటం అనుభవంలోవున్న విషయం. వారి దృష్టిలో మొదటి వారం కరెన్సి వీక్, రెండవ వారం కాయిన్స్ వీక్, మూడవవారం కాపర్స్ వీక్, నాల్గవ వారం పాపర్స్ వీక్. నాలుగు వారాలుగడిపి వారు ఒకటవ తేదీ కోసం ఎదురు చూడడం, ఒకటవ తేదీ దాటాక పాలవాడు పెరుగువాడు ఇంటిచుట్టూ మూగడం మనందరకూ తెలుసు. ఇటువంటి పరిస్థితిల్లో స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు వారు 31381-ఎ 1-66-4 డేటెడ్ 30-3-67 నాడు మోస్ట్ ఇమీడియట్ అంటూ ఉద్యోగస్తుల శాలరీస్ ఆపుచేయాలంటూ ఒక మెమురాండం ఇచ్చారు. దీని విషయంలో వెంటనే ప్రభుత్వం జోక్యం కల్గించుకొని వారికి జీతాలు ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

Sri K. Brahmananda Reddy :—The sanction for most of the posts in the Andhra Pradesh Electricity Board lapsed on the 28th February, 1967. During the month of February, on account of the closure of certain works etc., a number of posts were suppressed, with the result the staff position was not clear and the salaries could not be disbursed days earlier. but lapsed sanction. In order to avoid any irregular payments, it was directed by the Electricity that salaries be paid only on specific sanction of the Board. A sanction was issued by the Board on the 31st March based on the proposals received from the Chief Engineer on the same day. Instructions have been issued on 31st to all subordinate officers to effect payments so far as possible on 1st Appril itself to avoid any hardship to the employees. It is not, therefore; correct to say any hardship has been caused to the employees.

*re :* RESTRICTIONS IMPOSED ON THE HOLI FESTIVAL CELEBRATIONS IN NIZAMABAD.

Mr. Speaker :—The next one is given notice of by Sri Badri Vishal Pitti and Sri K. V. Gangadhar calling the attention of the Cheif Minister regarding the restrictions imposed on the Holi festival celebrations in Nizamabad.

श्री बदरी विशाल पित्ती (महाराजगंज) :—अध्यक्ष महोदय । धर्म निरपेक्षता और कानून की व्यवस्था के नाम पर २५ फरवरी को निजामाबाद मे होली मनानेपर पाबन्दी लगादी गई । इस संबन्ध मे मुख्यमंत्री जी अगर कुछ रोशनी डालें तो अच्छा होगा

Sri K. Brahamananda Reddy :—Sir, the Hindu function referred to is the burning of holika or otherwise referred to as the burning of the 'kamudu pindam'. In view of the tension prevailing in Nizamabad, restriction was reported to have been imposed only to the burning in public places. But no restrictions whatsoever were reported to have been imposed on the burning of holikas in private places. There is a very strong belief prevalent among certain sections of the Hindus that what is being used for burning of holikas should be stolen and burnt. There was specific represention to the police from a wide cross section of the residents of Nizamabad, both non-Hindus and Hindus that a lot of petty thefts take place on the eve of Holi festival and that such thefts should be prevented. In connection with the burning of Holi there was trouble in Nizamabad town which has culminated in setting fire to a house and there was stone-pelting in the same connection between the Hindus and Muslims:

Forstalling such troubles this year also, particularly in view of the tension prevailing in Nizamabad Town, on account of recent disturbances there during February, 1967, it was considered necessary in the larger interests of law and order maintenance to impose restrictions on the of burning holicas in different places by promulgating orders under Section 144 Cr. P. C. against (1) carrying of arms, lathies etc. (2) shouting of slogans of any nature, (3) holding of public meetings and throwing of coloured water or powder with effect from 3.00 p. m. of 21st March, 1967 to 3.00 p. m. of 27th March, 1967 covering both Bakrid and Holi festivals.

శ్రీ కె. వి. గంగాధర్ (నిజామాబాద్): - అధ్యక్షా : ముఖ్యమంత్రిగారు హోలి పండుగ సందర్భంలో చెప్పిన విషయం అందరికి తెలిసిందే. ఈ హోలి-పండుగ రోజున కాముడిని కాల్చడానికి ప్రత్యేకంగా ఒకస్థలం ఉంటుంది. 25 న హోలి పండుగవుంది. 22 న బక్రీద్‌వుంది ఒక మతానికి అనుమతి ఇచ్చారు. అదే విధంగా హిందూవులకు ఇవ్వకపోవటం చాలా శోకకరమైనటువంటి విషయం. ఏ విధమైన వాతావరణం లేకపోయినా అట్లా ఎందుకుచేశారో అర్థంకావటంలేదు. ఇది హిందూ సమాజానికి చాలా అసంతృప్తి బాధకలిగించాయని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: - అధ్యక్షా! హోలి పండుగలో హిందువులు చాలా మంది పాల్గొంటారని తెలుసు. వారి మనస్సులను బాధకలిగించటం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు ఏది అయినా వారి మనస్సులు బాధపడివుంటే నేను విచారిస్తున్నాను. అక్కడ ఉన్న అధికారాలు అక్కడి పరిస్థితులు దృష్టిలోపెట్టుకొని, ఆ కార్యక్రమం చేసినట్లు ఉంది. ఏది అయినా దాన్ని అందరూ విశాలమైన దృష్టితో చూడాలని మనవిచేస్తున్నాను.

## *re:* Reported Stoppage of Rice Quota by the Government for the Non-rationed Area in Visakhapatnam District.

శ్రీ కె. గోవిందరావు:—అధ్యక్షా : విశాఖపట్టణం జిల్లాలో ఆహార పరిస్థితి రోజు రోజుకు క్లిష్టతరం అవుతోంది. గత రెండు సంవత్సరాలుగా పంటలు పోయిన సంగతి అందరికితెలుసు. ఇక్కడ పండేపంటలు జిల్లాలో సగంకూడా సరిపోవు. 6 నెలలు ఇతర చోట్ల పండిన పంటను తెచ్చుకొని తినవలసిన పరిస్థితి ఆ జిల్లాలోవుండగా దానికితోడు 2 సంవత్సరాలు వరుసగా పంటలు పోవటం, వీటన్నిటి మూలంగా, ఈ రోజు రైతులుకూడా, తమకువున్నటువంటి కొస్త పంట అయిపోయి బాధపడుతున్నారు. ప్రతిరైతుకూడా ఈ నాడు కొనుకోవలసిన పరిస్థితివుంది. ఈ పరిస్థితులలో, December మాసం నుంచికూడా ప్రభుత్వం wheat గాని, Rice గాని దాదాపు ఇవ్వటంలేదు. Rationed area city లో తప్ప, Non-Rationed area లో ఉన్న 20 లక్షల జనాభ Responsibility ఏమాత్రం తీసుకోకుండా విడిచిపెట్టటం జరిగింది. అయితె వారు zone ఏర్పాటుచేశారు. East Godavari నుంచి తెచ్చుకోవచ్చు అంటున్నారు. కాని ఆచరణలోతేలింది ఏమిటి? East Godavari లో ఉన్న Mill Owners ఒత్తిడి మూలంగా ఈ Central ధరని ఒక్క లారీకూడా తెచ్చుకోలేని పరిస్థితివచ్చింది. Zone ఏర్పాటు paper లో ఉందితప్ప, ఆచరణలో అనేకమైన అడ్డంకులు కలుగటంతో ఏమీ కాకుండా పోయింది. మరల ఇప్పుడు 3 వేల టన్నులకు Permit ఇస్తున్నాం అని చెప్పారు అయితే Ex M.L.A. అయిన రమణగారు వ్రాసిన ఉత్తరం ఏమిటంటే, ఒక permit తీసుకొని, East Godavari వెడితే, 74 Kg ల బస్తా 105 రూ.లను తక్కువ కాకుండా అమ్ముతున్నారు. అక్కడే 105 రూపాయిలు అమ్మితే, ఇక్కడకు వచ్చేటప్పటికి 74 Kg ల బస్తా 110, 115 రూపాయిలు అమ్మే పరిస్థితులు ఉన్నాయి. ఇంకా ఎక్కడకు పోతుందో తెలియకుండా ఉంది. అందువల్ల నా request ఏమిటంటే, గవర్నమెంటు responsibility తీసుకొని, ఇతర రాష్ట్రాలకు ఇవ్వటం ధర్మమే

అయినప్పటికీ, West Godavari District నుంచి procure చేసిన కోటాలో, కనీసం 10 వేల టన్నులు అయినా నెలకు ఇచ్చి కాపాడక పోయినట్లయితే, చాలా తీవ్రమైన పరిస్థితులు ఏర్పడులాయని, దాన్ని ఊహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

రెవిన్యూ మంత్రి (శ్రీ వి. బి. రాజు):— అధ్యక్షా : 7 నెలల క్రిందట తూర్పు గోదావరి జిల్లా విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు, ఈ 3 జిల్లాలు కలిసి ఒకే block చేయబడినాయి. శ్రీకాకుళం జిల్లాలో స్వయం సమృద్ధి ఉన్నది గనుక, దాన్ని గురించి అంత బాధ పడవలసిన అవసరం లేదు. విశాఖపట్టణం జిల్లాలో లోటు ఉన్నది గనుక, తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న మిగులుతో ఆ లోటు పూర్తి చేయదానికి వీలవుతుంది. 125 వేల టన్నులు తూర్పు గోదావరిలో ఉండదానికి అవకాశం ఉంది. ఈ 3 జిల్లాలు కలిసి block గా చేయటం జరిగింది. గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు, ఇది అమలు జరగటంలో అక్కడక్కడ ఆటంకాలు ఉండవచ్చు. కాని ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితి ఏమిటంటే, విశాఖపట్టణం జిల్లాకు విరివిగా తూర్పు గోదావరి నుంచి బియ్యం పోతున్నాయి. Collector కు ఇచ్చిన ఆదేశాలు ఏమిటంటే, విశాఖపట్టణం జిల్లాకు సంబంధించినంతవరకు, Ration ఉన్నా విశాఖపట్టణంలో 3 వేల టన్నులు. Food Corporation of India దగ్గరనుంచి తీసుకొని ఇవ్వాలి. ఇంకా 3 వేల టన్నులు తూర్పు గోదావరి జిల్లా Mill Owners నుంచి తీసుకొని, Non-Rationed area కు పంపాలి. ఈ కార్యక్రమం అమలు జరపమని Collector కు ఆదేశం ఇచ్చాము. విశాఖపట్టణానికి కావలసిన 3 వేల టన్నుల సరఫరా సక్రమంగా జరుగుతోంది. కాని non-rationed area అయిన విశాఖ పట్టణం జిల్లాకు మిల్లు యజమానులు supply చేయలేక పోతున్నారు ఎంత supply చేయలేక పోతున్నారంటే, గోదావరి జిల్లాలో రైతులు—ఎక్కువ ధరకు విశాఖపట్టణం, శ్రీకాకుళం Millers కు అమ్ముతున్నారు. ఇట్లా ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడింది. Free Zone చేసిన తర్వాత, ఎవరైనాసరే కొనవచ్చు. గనుక ఎక్కువ ధర పెట్టి millers కొంటున్నారు. విశాఖపట్టణం, శ్రీకాకుళం ఇంకా ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు తూర్పు గోదావరి జిల్లాలో కొనటంవల్ల millers కు ధాన్యం దొరకటం లేదు. అందుచేత తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న millers ఎవరి మీద అయితే శాసింప బడ్డారో— ఆ Non-Rationed area అయిన విశాఖ పట్టణం జిల్లా area కు 3 వేల టన్నులు supply చేయలేక పోతున్నారు. ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వానికి info mation వచ్చింది. రాత్రి కూడా మూడు జిల్లాలలోని Collectors ని కూర్చోపెట్టి రెండు, మూడు విషయాలలో నిర్ణయాలు తీసుకున్నాము. ఒక zone లో ఆంక్షలు వుంచకూడదు. లారీలు ఆపకూడదు. రైళ్ళ మీద, రోడ్డుమీద తీసుకుపోవచ్చు. ఆ zone లో ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఏ మాత్రం ఆటంకం జరుగకూడదు. విశాఖపట్టణానికి 3 వేల టన్నులు Food Corporation of India దగ్గరనుంచి తీసుకొని అక్కడకు supply చేయ్యబడు తున్నాయి. Non-Rationed area కోసం, విశాఖ, తూర్పు గోదావరి, శ్రీకాకుళం

ఈ మూడు జిల్లాలలో ఎవరి దగ్గర అయినా మెట్ట పంట ధాన్యం కనుక పెద్ద రైతుల దగ్గర, వ్యాపారస్థుల దగ్గర Declared Stock కాక మిగిలిన దానిని ఏమీ యిబ్బంది కలుగకుండా అలజడి కలుగకుండా మంచిగా వ్యవహరించి అది తీసుకొని non-rationed area కు supply చెయ్యవలసిందని ఆ బాధ్యత ప్రభుత్వం వాళ్ళమీద వుంచింది. నాకు విశ్వాసం వుంది. కొంత ఓపికతో సహకారం దొరికితే పరిస్థితులు వాటంతట అవే సర్దుకుపోతాయి. Free market చేశాం కనుక ఏ restrictions లేవు కనుక పరిస్థితి చక్కబడుతోంది. అలా జరగడానికి అవకాశం లేనట్లైతే ప్రభుత్వం పునరాలోచన చేస్తుంది.

*re* :— NEED FOR OPENING OF FAIR PRICE SHOPS IN CHILAMATTUR, PARGI AND HINDUPUR FIRKAS.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :— అధ్యక్షా ! అనంతపురం జిల్లా క్షామాలకు గురికాతున్న విషయం తమ [illegible]ను. హిందూపురంలో మూడు సంవత్సరాలు వర్షాలు పడనటువంటి పరిస్థితులు వున్నాయి. మూడు సంవత్సరాల క్రితం ఉధృతంగా వర్షాలు వచ్చినప్పుడు రైల్వే line కి తూర్పు భాగంగా వున్నటువంటి ప్రాంతాలలో అధిక వర్షాలవల్ల చెరువులు తెగిపోయినాయి. రెండు సంవత్సరాలు పూర్తిగా Repair చెయ్యడానికి కాలం తీసుకుంది. ఆ తరువాత వర్షాలు రాకపోవడం పంటలు కూడా తెగుళ్ళతో దెబ్బ తినడంవల్ల ఆ ప్రాంతంలో చాలా దుస్థితి వుంది. వాటిని వెంటనే పరిష్కరించడం కోసం ప్రయత్నించి చౌకడిపోలద్వారా ధాన్యాన్ని సరఫరా చెయ్యాలి. జిల్లా పరిషత్తు యిచ్చినటువంటి రెవ్యూలో కూడా irrigated ragi crop was however affected by the peculiar pest un-seen any time in previous years అని కూడా వుంది. చాలా క్లిష్టమైన పరిస్థితులు వున్నాయి. జిల్లా పరిషత్తు ప్రాంతంలో fair price shops యిస్తున్నారు. ప్రతి గ్రామంలో కూడా fair price shops పెట్టి సప్లై చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా ! అనంతపురం జిల్లా కలెక్టరు గారి ఆధీనములో 9 లక్షల రూ.లు వుంచాము. అక్కడ గ్రామాలలో fair price shops పెట్టారు. ధాన్యం వుంచడం కోసం Collector గారికి మళ్ళీ instructions యివ్వబడుతున్నాయి. ఇటువంటి యిబ్బందులు అనంతపురం జిల్లాలో జరుగకుండా ప్రభుత్వం రిపోర్టు తెప్పించి Collector గారి దగ్గరనుంచి తప్పకుండా ఈ యిబ్బంది తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నాము.

*re :* HAILSTORM IN CERTAIN VILLAGES OF NALGONDA AND KARIMNAGAR DISTRICTS.

Mr. Speaker :— Sri N. Raghava Reddy, Sri U. Malsur, Sri B. Narasimha Reddy, Sri Ch. Rajeswara Rao and Sri P. Govardhana Reddy regarding the hail storm in certain villages of Nalgonda and Karimnagar District and serious famine conditions in Nalgonda Dt. Any one of you.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—అధ్యక్షా ! మా నల్లగొండజిల్లా గత మూడు సంవత్సరాలుగా తీవ్రమైన క్షామానికి గురౌతున్న విషయం మీకు తెలుసు. అంతేకాకుండా ఈ సంవత్సరం వర్షాకాలంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ వేసంగిలో చెరువులు ఎండిపోయినాయి. బావులక్రింద వున్న పైరు అంతా పెద్ద వడగండ్ల వానవల్ల దెబ్బతిని 23 గ్రామాల మునుగోడు పంచాయితీ సమితిలోను 7 గ్రామాలు చింతపల్లి పంచాయితీలోను దెబ్బతిన్నాయి. దానివల్ల 500 పెంకుటిళ్ళు నాశనమైపోయినాయి. 500గొఱ్ఱెలు చనిపోయినాయి. చాల పశువులు చనిపోయి నాయి. యింకా అయిదు గ్రామాలలో తీవ్రమైనటువంటి రాళ్ళు ఒక అడుగున్నర మందంవరకు రాళ్ళు పేరుకొన్నాయి. గడ్డి పూర్తిగా నాశనమైపోయింది. నేను ప్రభుత్వాన్ని ముఖ్యంగా కోరుతున్నది — వెంటనే fair price shop లో జొన్నలు, బియ్యం పంచవలసినదిగాను, నష్టపరిహారం యిప్పించవలసిందిగాను, మధ్య తరగతి రైతులకు గడ్డి కొనుక్కోడానికి, గింజలు కొనుక్కోడానికి 500 ల నుంచి 1000 రూపాయాలవరకు యిప్పించేందుకు మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వెంటనే చర్య తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—అధ్యక్షా ! నల్లగొండజిల్లాలో కరువు పరిస్థితులు గత సంవత్సరాల రెండు సంవత్సరం తీవ్రమైనటువంటి పరిస్థితులు ఏర్పడి వాయి. వడగండ్ల వానపడింది. అంతేకాకుండా గత రెండు సం॥రాలలో మొత్తం పంట దెబ్బతిన్నది. గత సంవత్సరం శిస్తులు మాఫీ చేసింది. కరువు నివారణకు 8 లక్షలు కేటాయిస్తే 20 లక్షలు Collector మంజూరు యిచ్చినప్పటికి జనానికి పనులు కల్పించబడలేదు. ఇప్పటికి దాదాపు మొత్తం 30 వేల కుటుంబాలు వలసవెళ్ళినాయి. గ్రామంలో 500 ration shops open చేయాలి. 100 Shops కు Rations ఇప్పుడు supply చెయ్యబడుతున్నాయి. గ్రామాలలో శేరు రు. 1-00 నుంచి రు. 1-40 వరకు బియ్యం అమ్ముకొనే పరిస్థితివుంది. దాదాపు 20 వేల పశువులు చనిపోయినాయి గత సంవత్సరం. ఈ సంవత్సరం మరీ సీరియస్‌గా వుంది. పశువుల సమస్య తీవ్రంగావుంది. దీన్ని తట్టుకోడానికి తిండిగింజలు సప్లై చెయ్యాలి. అంటువ్యాధులు వ్యాపించి, కలరా, స్ఫోటకం ఇట్లాంటి వ్యాధులవల్ల దాదాపు 300 మంది వరకు చనిపోయారు. ఎన్ని మందులు యిచ్చినప్పటికి కూడా, ఆహారం కొరతవల్ల తగ్గడంలేదు. దినదినం వ్యాధులు వ్యాపిస్తున్నాయి రాళ్ళ వానవల్ల 40 గ్రామాలలో గోవర్ధనరెడ్డిగారు చెప్పింది ఒక గ్రామానికి సంబంధించినది. నష్టబడ్డాయి. 500 వందలేకాదు. యింకా 200 వందలు యితర ప్రాంతాలలో మేకలు, గొఱ్ఱెలు చనిపోవడం జరిగింది. వెంటనే సహాయం చెయ్యడానికి ఏర్పాట్లు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా ! మార్చి 17, 18 తారీఖులలో నల్లగొండ జిల్లాలో నాలుగు తాలూకాలలో నల్లగొండ, రామన్నపేట, భువనగిరి, దేవరకొండ ఈ 4 తాలూకాలనుంచి రాళ్ళవర్షం పడిందని, కొంతనష్టం కలిగిందని తెలియవచ్చింది. నల్లగొండతాలూకాలో 1,736 ఎకరాలు, భువనగిరిలో 996 ఎకరాలు, రామన్నపేటలో

1072 ఎకరాలు. దేవరకొండలో 446 ఎకరాలు ఆ రకంగా నష్టంకలిగింది. పంటలు పాడైనాయి, యిళ్ళుకూడా కాలిపోయినాయి. 4 తాలూకాల నష్టాన్ని నల్లగొండ Collector నల్లగొండకు 8 వేలు, భువనగిరికి 2 వేలు, రామన్నపేటకు 4 వేలు, దేవరకొండకు మూడువేలు నష్టాన్ని relief కొరకు డబ్బు యిచ్చారు. ప్రభుత్వం దగ్గర తానుచేసిన శాసనం, రూల్సు ప్రకారం 30 రూ॥లు 50 రూ॥లు యిచ్చి ఆ ప్రకారంగా చేయబడుతోంది. రేషన్ అడిగారు. వసూళ్ళను ఆపవలసింది గాను యితర మెజర్సుకూడా తీసుకోవలసిందిగాను చెప్పాము. యింతకన్నా చెయ్యవలసిందిలేదు. దీర్ఘకాలంలో హెల్ప్టారమ్‌వర్కు చెయ్యవలసినంతపని చేసినట్లుగా వుంది. ఈ పనులు యింతవరకు జరిగాయి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— ఆ రెండింటిపైన నేనిచ్చిన call attention వుంది. రెండింటిని మీరు club చేశారు. ఒకదానికి మాత్రమే యిప్పుడు మంత్రిగారి దగ్గర నుండి statement వచ్చింది. రెండవదానికి కూడా statement యిప్పించాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—కరీంనగర్ జిల్లాలో, కరీంనగర్ తాలూకా, హుజురాబాదు తాలుకా, ముట్టపల్లి తాలుకా, సిరిసిల్ల............

మిస్టర్ స్పీకర్ :—Famine conditions గురించి మీ సమాధానం కావాలంటున్నారు. వర్షాభావం వల్ల కరువు పరిస్థితులు ఏర్పడినాయి. దాని విషయమై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నారో తెలుసుకోవాలని వారు కోరుతున్నారు. They want information regarding the serious famine conditions in Nalgonda district. Please take necessary action.

శ్రీ వి. బి. రాజు :—కరీంనగర్ జిల్లాలో మూడు రోజులు కురిసిన వడగళ్ల వానవల్ల నాలుగు తాలూకాల్లో కలిగింది. అక్కడ కూడ యిందాక నేను మనవి చేసినట్లుగా............

మిస్టర్ స్పీకర్ :—కరువుపరిస్థితులు వున్నచోట సహాయచర్యలు తీసుకోవాలని వారు అడుగుతున్నారు. దాన్ని గురించి చెప్పండి.

శ్రీ వి. బి. రాజు :—ఈ famine విషయమై రేపు కలెక్టర్ల కాన్ఫరెన్సు జరిగినప్పుడు ప్రతిజిల్లా కలెక్టరుతోనూ మాట్లాడి, దీర్ఘకాల పనులను చేపట్టాలని....

Mr. Speaker :—If necessary we can also invite the concerned M. L. As. and invite their suggestions.

Sri V. B. Raju :—Yes, I will keep in touch with the M. L. As. of the concerned districts.

*re :* FIRE ACCIDENT IN MAKKUVA VILLAGE, SALUR TALUQ.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా ! మార్చి ఏడవ తేదీన శ్రీకాకుళంజిల్లా, సాలూరు తాలూకాలోని మక్కువ గ్రామంలో 228 యిళ్లు అగ్నిప్రమాదానికి గురి అయ్యాయి. ఇళ్లు పోగొట్టుకున్న వారిలో ఎక్కువమంది హరిజనులు, యాదవులు

వున్నారు. వారికి ప్రస్తుతం ప్రభుత్వంవారు చేస్తున్న సహాయమేకాకుండా అదనపు సహాయం కావాలని కోరుతున్నాను. అక్కడకు దగ్గరలో దగ్గేరు అనే అడవివుంది. తిరిగి వారు యిండ్లు కట్టుకునేదానికి ఆ అడవినుండి కర్రలు తెచ్చుకోవడానికి అనుమతి యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారు చాలా నిరుపేదలు, నిరాశ్రయులు. కూలిపనులు కూడా దొరకని ప్రదేశమది. కనుక వారికి తప్పకుండా సహాయం చేయాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—మక్కువ గ్రామంలో 8-3-67 నాడు జరిగిన అగ్ని ప్రమాదంలో 205 గుడిసెలు, 23 పశువుల పాకలు దగ్ధంఅయినాయి. జరిగిననష్టం 42, 400 రూపాయలుగా అంచనా వేయబడింది. 6 వేల రూపాయలు ఆ వ్యక్తులకు ప్రభుత్వం సహాయం చేసింది. ఇంకా స్థానికంగా బియ్యం, బట్టలు సప్లై చేయడం కూడ జరిగింది.

ఒక గౌరవ సభ్యుడు :—దగ్గేరు అడవులనుండి కర్రలు తెచ్చుకునే అవకాశం కూడా కల్పించమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—ఆ విషయం కూడా కలెక్టరుగారికి తెలియజేస్తాను.

*re*: NON-PAYMENT OF COMPENSATION TO TENANT VICTIMS OF FIRE ACCIDENT WHICH TOOK PLACE IN 1966 AT VIJAYAWADA:

Dr. T. V. S. Chalapathi Rao :— The call attention motion of which I have given notice seeks to know information regarding 'non-payment of compensation to the *tenant* victims' and in the agenda paper it is mentioned only as 'non-payment of compensation to the victims I am clarifying this, as otherwise it may mislead the Minister. విజయవాడపట్టణంలో రెండుదఫాలుగా అగ్నిప్రమాదాలుజరుగుతున్నాయి. 1964వ. సంవత్సరంలో చాలా విపరీతంగా జరిగాయి. అక్కడ రెండు రకాల victims వున్నారు. ఒకటి—owner victims ; రెండు —tenant victims. 64లో ప్రమాదం జరిగినప్పుడు ఆ రెండు రకాల victims కు కూడా సమానంగా 50 రూపాయల చొప్పున యివ్వమని ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చినది. కాని 66లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సహాయం చేయడంలో కొంత భేదం జరిగింది. owner victims కు అక్కడికక్కడే compensation యివ్వమన్నారు ; కాని tenants victims విషయం discretion of the collector కు వదలివేశామన్నారు. అట్లా చేయడం మంచిది కాదు ; 1964లో చేసినట్లుగానే యిప్పుడూ చేయండి అంటే, కలెక్టరుగారు బాగా పరిశీలించి న్యాయం జరిగేట్లుగానే చేస్తారు అని హామీ యిచ్చారు. కాని సంవత్సరం గడిచినా యింతవరకూ వారికి ఎటువంటి సహాయమూ లభించలేదు. కలెక్టరుగారిని అడిగితే, గవర్నమెంటుకు తెలియపరచినాను ; రివిన్యూ శక్రటరీ గారికి ఏడు D. O. లు వ్రాసినాను; వాటికి సమాధానం వచ్చేవరకూ నేను ఏమీ చేయలేను, అని వారు చెబుతారు; ఇక్కడ అడిగితే కలెక్టరుగారు మాకు

వ్రాసింది వేరే విషయం, ఈ విషయమై ఏమీ వ్రాయలేదు అని వీరు చెబుతారు. కనుక ఈ విషయమై మంత్రిగారు శ్రద్ధ తీసుకొని 1964 లో ఏ విధంగా చేశారో 1966 లో కూడా అట్లాగే యిప్పించాలని విన్నవించుకుంటూ సెలవు తీసుకుంటున్నాను,

Sri V. B. Raju :- Mr. Speaker, Sir, it is correct to say that the matters are still under correspondence between the Revenue Board, the Government and the Collector. I will read a statement, Sir, with your permission.

It is a fact that the tenant-victims of 1964 accidents were given monetary relief on par with the owner-victims. Under the rules, tenant-victims are not eligible for relief. But, still the concession was extended to the tenent-victims on par with owner-victims in view of the serious loss incurred by the tenant and also on account of the devastating fire accidents of 1964 after personal inspection by the Chief Minister, and the same concession was given to the tenant-victims of the fire accidents of May 1966 also. Hence, it is not correct to say that in respect of accidents of May 1966 tenant-victims were not granted relief on par with owner-victims. Though rules do not provide, the enormous loss sustained by the tenant-victims was duly taken into consideration and the Government specifically issued orders for payment of monetary relief to tenant-victims on par with owner-victims in respect of accidents of 1966 in and around Vijayawada town. But, it may be stated, in this connection, that there is some dispute about grant of relief to non-resident owners who give houses exclusively on rent. Correspondence is going on with the Collector, the Board of Revenue and the Government in this regard and a final decision will be taken shortly.

Dr. T. V. S. Chalapathi Rao :- With due respect to the hon. Minister. I can say with all authority at my command that not a single pie has been paid till today to the tenant victims.

Sri V. B. Raju :- I shall take note of it and take action in the matter if it is correct.

Mr. Speaker :- It looks as though the matter is under correspondence. Is any compensation paid at all to the victims, either to the tenants or the owners ?

Sri V. B. Raju :- It is a relief. The department says that it has been paid and only a small section has been left out.

Mr. Speaker : The hon. Minister must know the amount actually paid to the victims. What is actually contested by the hon. Member is that nothing has been paid to the tenants.

Sri V. B. Raju :- But the department is saying that a section has been paid. But, if what the hon. Member says is correct I will institute an enquiry into the matter.

re :- NON-SUPPLY OF RICE AND OTHER FOOD-GRAINS TO THE FAIR PRICE SHOPS IN DHARMAVARAM, HI DPUR AND PENUKONDA TALUKS OF ANANTHAPUR DISTRICT.

శ్రీమతి పి. పద్మాభాస్కరరెడ్డి (గోరంట్ల) :— అధ్యక్షా ! ప్రభుత్వానికి యిప్పుడు మనవిచేసేది ఏమిటంటే—హిందూపురం, పెనుగొండ తాలూకాల్లో రెండు సంవత్సరాలుగా వర్షాలు లేవు. పంటలు పండలేదు, ప్రజలు తిండి గింజల కొరకు చాలా యిబ్బందులు పడుతున్నారు. అందులోను గోరంట నియోజకవర్గంలో ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. అక్కడ యిదివరలో 55, 60 fair price shops వుండేవి. వాటికి ధాన్యం సప్లై చేస్తున్నారు. హైస్కూళ్లు వున్న గ్రామాలకు మాత్రమే సప్లై చేస్తున్నారు. ఇతర గ్రామాల ప్రజలు మలమలమాడి పోతున్నారు. కనీసం చిన్న పిల్లలకు కూడా తిండి పెట్టలేక కటకటలాడి పోతున్నారు.

In this connection, I am reminded of a sad incident; some two or three dogs and some boys were fighting for some food thrown out; the boys succeeded in taking away the dogs' food. It is not a cock and bull story; I can say it has really happened.
అక్కడ కొన్ని విచిత్రమైన దొంగతనాలు జరుగుతున్నాయి. దొంగలు యిండ్లలో పడుతున్నారు కాని వస్తువులేమీ అపహరించడం లేదు. తిండి సామగ్రి మాత్రం తీసుకుపోతున్నారు.

If only they are provided foodgrains, I think they would not have stooped to this. What I would request the Government is that all the fair price shops may be supplied with the foodgrains so that the people may not suffer.

శ్రీ వి. బి. రాజు :— 1966-67 సంవత్సరానికి 9 లక్షల రూపాయలు కలెక్టరు గారి దగ్గర వుంచి, fair price shops open చేసేదానికి capital గా ఉపయోగించమని చెప్పినాము. అనంతపురం జిల్లాలో పరిస్థితులు బాగాలేవని ప్రభుత్వానికి తెలుసు. ఇంకా ఎన్ని ఎక్కువ fair price shops అవసరమో అన్నీ open చేసి, మిగులు జిల్లాల నుండి బియ్యం తెప్పించి, యిబ్బంది లేకుండా చేయాలని కలెక్టర్లకు ఉత్తర్వులు యివ్వడం జరిగింది. కొద్ది రోజుల్లో ఏర్పాట్లు అన్ని పూర్తి అవుతాయి.

Mr. Speaker :- It is no satisfaction to anybody. There is going to be Collectors Conference at Hyderabad ?

Sri V. B. Raju :- This is one of the subjects that is going to be discussed.

Mr. Speaker :- May I know the dates ?

Sri V. B. Raju :- On the 12th and 13th April at Hyderabad.

శ్రీమతి పి. పద్మా భాస్కరరెడ్డి :— మా జిల్లాకు నెలకు ఆరు, ఏడు వేల టన్నులు మాత్రమే సప్లై చేస్తున్నారు. ఆ కోటా ఏ మాత్రం చాలడం లేదు. కాబట్టి

తొమ్మిది, పది వేల టన్నులైనా నెలకు సప్లై చేయాలని కోరుతున్నాను. అక్కడ ప్రజలలో అశాంతి ప్రబలకముందే అక్కడ తిండి, బట్టా కొరకు నివారణ కొరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, అనంతపురం జిల్లాకు 90 వేల టన్నులు కావలసి వుంటుందని చెప్పబడుతోంది. అంత పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడానికి ఏర్పాట్లు జరగాలి. ఈ మధ్య Government of India వారు మైదా కూడా ఆపేశారు. యిటువంటి యిబ్బందులన్నీ వున్నాయి. మహారాష్ట్ర ప్రభుత్వం నుండి జొన్నలు దొరుకుతాయేమో ప్రయత్నం చేస్తున్నాం. అవన్నీ కొద్ది కాలంలోనే ఏర్పాటు చేయబడతాయి.

ఒక గౌరవ సభ్యుడు:—ఈ Fair price shops విషయంలో గవర్నమెంటు కోటా తక్కువ అయితే villages లో వున్న shops close చేయమంటున్నారు. తగ్గించ దలచుకుంటే towns కూ, పెద్ద గ్రామాలకూ common గా తగ్గించాలి. ధాన్యం లేకపోతే కొద్ది కోటా తగ్గించాలిగాని, పూర్తిగా షాపులు మూసివేస్తే ఎట్లా? ఏ మాత్రం ధాన్యం తక్కువైనా ముందు villages లో వుంటే fair price shops close చేయమని కలెక్టరుగారు ఆర్డరు జారీ చేస్తారు. యిది ఈ సంవత్సరమే జరిగిన సంగతి కాదు; గత మూడు సంవత్సరాలు గానూ యిట్లాగే జరుగుతోంది. ఆ villages లో కూడా ప్రభుత్వోద్యోగులు వుంటారు వాళ్లు ఎక్కడి నుండి తెచ్చుకుంటారు?

మిస్టర్ స్పీకర్ :— ఏమైనా suggestion వుంటే మీరు పోయి వారికి చెప్పండి.

Sri T. Nagi Reddy :—Every time suggestions are being made either in zillaparishads or in other places. But nothing happens, and then only they are brought to the Minister's notice.

ఒక గౌరవ సభ్యుడు:—కలెక్టరు గారితో ఈ విషయం ప్రతిసారీ చెబుతూనే వున్నాం. But he does not take any action. ఉన్నట్లుండి close చేయడం తప్ప వేరే చర్యలు ఏమీ తీసుకోవడం లేదు.

re : SCARCITY OF DRINKING WATER IN VARIOUS VILLAGES OF ANANTAPUR DISTRICT

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, తిండి లేక పోయినా కొన్ని దినాలు గడుప వచ్చుగాని నీళ్లు లేకుండా ఒక్కదినమైనా గడపడం కష్టము. అనంతపురం జిల్లాలో కొన్ని గ్రామాలకు వర్షాలు వస్తే తప్ప నీళ్లు వుండవు. బావులు వున్నా ఉప్పు నీళ్లు పడతాయి. మూడు, నాలుగు మైళ్లు పోతేగాని మంచి నీళ్లు దొరకవు. కాయాపురం. అంచవాట, రాయాపురం ఉరవకొండ సబ్-తాలూకాలోనూ; చల్లాపురం, హనుమాపురం అనకవాడు రాయదుర్గం తాలూకా లోనూ; తగ్గుపర్తి, దుద్దుపంట, అంకంపల్లి గ్రామాలు కళ్యాణ దుర్గం తాలూకాలోనూ వున్నాయి. ఆ గ్రామాలలో పూర్తిగా నీరు లేదు.

మూడు మైళ్లు పోయినా నీళ్లు దొరకడం లేదు. ఎవరో బండ్లు వున్న వాళ్లు బండ్ల మీద తెచ్చుకుంటారు. కాని మామూలు ప్రజలు అనేక కష్టాలు పడవలసివస్తున్నది. ప్రతిసారీ యిక్కడ మేము call attention notice యివ్వడమూ, అప్పుడు కలెక్టరుకు ఉత్తర్వులు యివ్వడం. లారీలలో నీళ్లు సప్లై చేయడం జరుగుతోంది. అట్లా కాకుండా ఎక్కడైతే నీళ్లు లేవో అక్కడ నీళ్లు లారీల మీద సప్లై చేయవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులు యివ్వాలని కోరుతున్నాను. రెండవది- Protected Water Supply scheme క్రింద గుంతకల్లు ఛానల్ నుండి ఉరవకొండ సబ్-తాలూకాలోని గ్రామాలకు నీరు సప్లై చేయాలని కోరుతున్నాను. అటువంటి స్కీము take up చేయడానికి, Investigation ప్రారంభించడానికి ఉత్తర్వులు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు:—ఈనీటి కొరత చాలా కాలంగా వున్నదే. దానికి వెంటనే పరిష్కారం కనబడ్డంలేదు. కాని 26,800 రూపాయలు లారీల మీద నీరు సప్లై చేసే నిమిత్తం కలెక్టరుగారి దగ్గర వుంచబడ్డవి. ఆ డబ్బును ఎందుకు ఉపయోగించ లేదో ఎందుకు ఆలస్యం అయిందో ఆ విషయాలు కలెక్టరు గారిని అడుగుతాము. ప్రభుత్వం యొక్క లోపం ఏమీ లేదు. వెంకన్నగారు చేసిన సూచనలకు ప్రభుత్వం తప్పక పరిశీలిస్తుంది.

*re* : LEASING OF A LARGE SITE WITHIN THE PRECINCTS OF MUNICIPAL OFFICE KAKINADA, FOR CONSTUCTION OF CINEMA HALL;

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, కాకినాడ మునిసిపాలిటీ మన రాష్ట్రంలో ప్రముఖమైన మునిసిపాలిటీ. ఉమ్మడి రాష్ట్రంలో అది రెండవ మద్రాసుగా గుర్తింప బడ్డది. పూర్వం పట్టణానికి ఒక వైపున ఒక చెరువు వుండేది. ఆ చెరువు పూడ్చి వేయబడింది. అక్కడ మునిసిపల్ బిల్డింగు, కట్టి, మునిసిపల్ మీటింగులకు ఉన్నతాధికారులు వచ్చినప్పుడు reception కొరకూ ఉపయోగించాలని అనుకున్నారు. షుమారు రెండు సంవత్సరాల నుండి అక్కడ మునిసిపల్ కౌన్సిలు లేదు. Special Officer గారి ఆధీనంలో వుంది ఇప్పుడు జరిగిన విషయమేమిటంటే-మూడు రోడ్లకు నడుమ నున్నటువంటి, ప్రముఖమైనటువంటి, Minicipal Office Building కు దగ్గరగా వున్నట్టి స్థలమును political influence ను బట్టి Municipal Secretary గారు ఒక ఆసామీకి 45 సంవత్సరాలకు లీజుకు యిచ్చే నిమిత్తం ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లుతెలుస్తున్నది. అంతేకాకుండా, కలెక్టరులేనిసమయంలో (కలెక్టరుఅంగీకరించారని అనుకోవడంలేదు) P.A. to Collector ను influnce చేసి దానిని గవర్నమెంటుకు సిఫార్సుచేసినట్లు తెలుస్తున్నది. కనుక, దీనిగురించి ప్రజలలో విపరీతమైన ఆందోళన ఏర్పడుతున్నది. ముఖ్యంగా ఇది public property, Local Administration కు సంబంధించినటువంటిది, Municipal Council కు సంబంధించినటువంటిది. కనుక దీనిని అంగీకరించవద్దు అని నేను గవర్నమెంటును కోరుతున్నాను. అందులో particular గా అది కొంతవరకు నిజమని దీన్నిగురించి clarification ను నేను కోరుతున్నాను. ఇద్దరు మంత్రులు మాజిల్లానుంచి వచ్చారు. అందులో ప్రత్యేకంగా

ఒక senior మంత్రి దీనిని recommend చేశారనేటటువంటి వదంతి ఉన్నది. ఇది చాలా విచారకరమైనటువంటిది.

శ్రీ టి. రామస్వామి:—అది అబద్ధము.

శ్రీ సి. వి. కె. రావు:—సరే, అయితే మరీమంచిది. ఆయన జిల్లాలలో ప్రముఖమైనటువంటివారు. ఆ పట్టణానికి ముఖ్యమైనటువంటివారు. కనుక ప్రభుత్వము దీనిని ఆమోదించకుండా, దీనిని రద్దుచేసేటట్లు చూడాలని నాకోరిక, ఇది చెప్పదలచుకొన్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అసలు మునిసిపాలిటీలో స్థలముఇవ్వడము మొట్టమొదటి అభ్యంతరము. రెండవది, election లేకుండా supersede అయింది. Supersede అయినతరువాత executive officers చేత తీర్మానం వ్రాయించుకోవడం సరిఅయినదికాదు. ఇవ్వదలచుకొన్నట్లయితే, ఆమునిసిపాలిటీ elections అయిన తరువాత, అది public body కి ఇవ్వండిగాని ఈవిధంగా చేయడం అభ్యంతరకరము. పైగా అది మంచి building. దానిని కాస్తా పాడుచేయడానికి ప్రయత్నిస్తున్నారు, ఎందుకో తెలియడంలేదు. అది వారు recommend చేయలేదని మంత్రిగారు అన్నారు. దానిని వారికి అభినందనలు. అది వారికి పోకుండాచూస్తే, మరింత వారినిఅభినందిస్తాం.

Mr. Speaker :- Let us hear what the hon. Minister says.

The Minister for Muncipal Administration (Sri N. Chenchu Rama Naidu) :—Sir, one Sri D. Narasimha Rao of Kakinada, has, in his petition dated 13-12-1960, requested the Special Officer, Kakinada Muncipality, to lease out the muncipal site in T. S. No. 1496, Ward No.2, plot No. 30 Measuring 3,516 sq. metres abutting Vallabhai road in Ramakrishnaraopet for a period of 99 years, for the construction of a cinema theatre on the site on payment of lease amount to be fixed by the authority. He has also informed the Secretary that the theatre would be handed over to the Muncipality after the expiry of the lease period together with equipment etc if the Municipality pays the cost of the theatre, equipment etc. as per the rate fixed by the P. W. Department. The site under reference was originally a tank filled up by rubbish collected from the town. The Muncipal Council in its resolution No. 673 dated 7-1-1967 resolved to lease out the site to Sri Narasimharao for a period of 40 years for the construction of a cinema theatre and outhouses etc. subject to the approval of the competent authority on certain condiitons. The Collector also recommended the acceptance of the proposal. The Director of Muncipal Administration is examining the proposal in consultation with the Secretary and Special Officer of the Kakinada Muncipality. Subsequently on receipt of certain representations against the proposal, the Collector, East Godavari has recently sent a report stating that he is re-examining the proposal in view of the representations received and promised to send a further report in the matter. It will

thus be seen that the proposal is still under the consideration of the Government.

Sri C. V. K. Rao :—The Collector has not recommeded. I had discussion with him. In the absence of the Collector, the P. A. was made to recommend; and that is the position. When a repre- sention was made, the Collector was surprised.

Mr. Speaker :—How could the P. A. to the Collector recom- mend? I can understand if the Collector was on leave and if in the absence of the Collector the P. A. was in charge of the post of the Collector he might have sent a report.

Sri C. V. K. Rao :—I do not think that he was on le e, Sir.

Mr. Speaker :—How could the P. A. then send a repo t, with- out the knowledge of the Collector ?

Sri C. V. K. Rao: The P. A. could as well recommend–I do not know. Papers might have passed through him. Certain aspects must have been delegated to him,–I do not know. In order to avoid irksomeness in the matter, the Collector might have delegated that thing to the P. A.

Mr. Speaker :— The P. A. cannot directly deal with the Government without the knowledge of the Collector. Am I right? Can the P. A. or the R. D. O. or the Tahsildar directly deal with the Government without the knowledge of the head of the District?

Sri V. B. Raju : No, Sir.

Sri C. V. K. Rao :—In this matter. before coming here, I met the Collector; This is an urgent matter. The public are also agitated. The Colloctor called the P. A. before him and asked him 'Did you do that?' He called for papers immediately.

Mr. Speaker :—Has the hon. Minister got the first report of the Collector?

Sri N. Chenchu Rama Naidu :—No, Sir.

Mr. Speaker : The hon. Minister said that the Collector has recommended the proposal of the Municipal Council and that when there were objections received, he was re-examining the matter.

Sri N. Chenchu Rama Naidu :— Both were re-examining the matter. The Director, Municipal Administration and the Collector are both re-examining the whole matter.

Sri C. V. K. Rao - Let the Minister be pleased to state whe- ther and when the District Collector as such recommended the proposal?

Mr. Speaker :—He says he has not got that report with him now.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— అధ్యక్షా, ఏదైతే కాకినాడలో మునిసిపల్ ఆఫీసు బిల్డింగులోఎల స్థలము ఉన్నదో, అది సినిమాకు ఇవ్వాలనే విషయంలో, మాకు బాగా experience ఉన్నది, ఎందుకంటే ఒకప్పుడు నేను కూడా seven years Secunderabad Corporation లో ఉన్నాను. ముఖ్యంగా ఇప్పుడు మా Secunderabad లో Corporation ను ఏమీ అడగకుండగా, మహబూబ్ కాలేజి హైస్కూలు అనే దానికి ఎదురుగా, Cross Roads లో, Nataraj Theatre లో స్థలము ఇచ్చినట్లయితే........ఆ విషయమే చెప్పుతున్నాను ఈ విధంగా అక్కడ గనుక స్థలము ఇచ్చినట్లయితే lease గురించి ....... ...

Mr. Speaker:—The matter is still under the consideration of the Government.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఏమైన public place కాబట్టి అది lease కు ఈయకూడదని నా ఉద్దేశము.

Mr. Speaker :—The matter is still under the consideration of the Government: It is being re-examined. A number of objections have been received. So it has not yet been disposed of. They are still examining this matter; In view of the opinions expressed by Mr. Rao. a member from that constituency, and Sri Gopalakrishnayya and others, Government will certainly bear all these things in mindbefore finally disposing of this matter.

### *re*: DELAY IN THE SANCTION OF SCHOLARSHIPS TO THE SCHEDULED CASTES, SCHEDULED TRIBES AND OTHER ECONOMICALLY BACKWARD CLASS STUDENTS.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఈ scholarships విషయంలో జాప్యము జరుగుతూనే ఉన్నది. ఈ విషయం పదేపదే చెప్పుతున్నాము. Assurance ఇచ్చినప్పటికి కూడా అది జరగడంలేదు. ఈ జాప్యము జరగడంలో కొన్ని defects ఉంటాయి అనుకోండి, ఆ defects అన్నీ కూడా communicate చేసి, ఇక మీదట ఇటువంటివి జరగకూడదని చెప్పి చేయాలి. ఇంకొకటి ఏమిటంటే, Education Department కు, మన Social Welfare Department కు సరియైన co-ordination కన్పడడంలేదు. వాళ్లు పంపడం లేదు అక్కడ institution నుంచి, అదిఒక defect over all controll ఈ Social Welfare Department కు లేకపోవడం వల్లనో ఏమో ఆ defect కూడా ఉన్నదండి. తరువాత Professional Colleges, Engineering and Medical Collegesలో చదివేటటువంటి విద్యార్థులు వాళ్లు పరీక్షలకు కూడా పోకుండా నిలపడం, దానికి కారణం ఏమిటంటె, ఈ scholorships రాకపోయినందువలన, వాళ్లు Mess bills, కట్టవలసిన fees కట్టలేకపోతే వాళ్లను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం అనేదిజరుగుతున్నదని మాకుచాలా instances,

ఈ Medical College నుంచి, Agriculture College నుంచి, వచ్చినాయి. ఇంకా, ఈ రోజువరకు renewals జరగలేదు అనుకోండి. Renewals ప్రధానం అయినవి.

ప్రతిసంవత్సరము వస్తున్నాయి కాబట్టి automatic గా జరిగేటట్టు ఏదైనా riding clause పెట్టి, వాళ్లు ఏదైనా fail అయితె నిలుపవచ్చుఅని చెప్పి, అవి immediate గా ఇచ్చేదానికి బదులు, ఈ renewals కూడా ఆపడం సకాలంలో పంపకపోవడం కూడా జరుగుతున్నది. అటువంటిది జరగకుండా తక్షణం చర్యతీసుకో వలెనని నేను కోరుతున్నాను.

సోషల్ వెల్ఫేర్ శాఖమంత్రి (ఆర్. రామలింగరాజు):— అధ్యక్షా, రాష్ట్రీయ మరియు కేంద్రప్రభుత్వములు యిచ్చే స్కాలర్‌షిప్స్ అర్హత కలిగిన షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తెగలు మరియు ఆర్థికంగా వెనుకబడినజాతుల విద్యార్థులకు 1967 సం.కు మంజూరుచేయబడినవి. వివరములు యీ క్రింద పేర్కొనబడిన విధంగా మనవిచేస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వం యిచ్చిన స్కాలర్‌షిప్స్ షెడ్యూల్డు జాతులకు రు. 27,37,000 లు కేటాయింపబడిన మొత్తం. ఇందులో 30-3-67 తారీకు వరకు రు. 17,49,000 మాత్రం యివ్వబడింది. షెడ్యూల్డు తెగలకు రు. 2,78,000 లు మాత్రం. ఇందులో రు. 2,29,000 లు మార్చి 30వ తేదీ వరకు ఖర్చుపడింది. ఆర్థికంగా వెనుకబడిన జాతులకు రు. 43,37,000 లు. ఇందుకొరకు రు. 43,37,000 లు మార్చి 30, 67 వరకు ఖర్చుపడింది.

కేంద్రప్రభుత్వం యిచ్చిన స్కాలర్‌షిప్స్ షెడ్యూల్డు జాతులకు రు. 12,91,000 లు. 30 మార్చి 67 వరకు ఖర్చుపెట్టింది. రు. 24,17,000లు షెడ్యూల్డు తెగలకు రు. 1,02,000 మాత్రం. 30, మార్చి 1967 వరకు ఖర్చు రు. 1,52,000 లు. ఆర్థికంగా వెనుకబడిన జాతులకు రు. 13,30,000 లు మాత్రం. 28, 30 మార్చి 67 వరకు రు. 13,46,000 లు ఖర్చుపెట్టింది. అదనపు ఖర్చు కేంద్రప్రభుత్వం భరించును. మంజూరుచేయబడిన స్కాలర్‌షిప్స్ మొత్తం వారివారి విద్యాలయాధికారులు చెల్లించుదురు.

శ్రీ టి. నాగిరెడ్డి:— వారు చెప్పినదానిలో అసలు సంగతిలేదు.

మిస్టర్ స్పీకర్:— సెంట్రల్ గవర్నమెంటు నుంచి allotment వచ్చినవెంటనే జ్యాపంజరగకుండ disburse చేయడానికి ప్రయత్నంచేయాలి.

శ్రీ ఆర్. రామలింగరాజు:— చేస్తాము.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఎప్పుడైతే వారు సైముకుయివ్వరో, హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులను, స్కాలర్‌షిప్స్ రాలేదని వెళ్లిపొండని చెబుతున్నారు, కొంతమందిని వెళ్ళగొట్టారు.

మిస్టర్ స్పీకర్:—వారుమాత్రం డబ్బుఉంటేకదా. యిచ్చేది? జాప్యంలేకుండ చూడాలి.

శ్రీ ఆర్. రామలింగరాజు:—జాప్యంలేకుండ in time లో జరిగేట్లు ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు):—శాంక్షన్ అయిన మొత్తం కంటె స్కాలర్‌షిప్స్ చాలతక్కువగా ఇచ్చినట్లు ఉన్నది. ఎందువలన? గత నాలుగయిదేళ్ళలో యిచ్చినవి యీ సంవత్సరం చాల రెన్యూయల్స్ చేయలేదు. ఎందువల్ల చేయలేదు?

మిస్టర్ స్పీకర్:—అమౌంటుఅంతా ఖర్చుపెట్టినట్లు కనబడుతోంది.

శ్రీ ఆర్. రామలింగరాజు:—ఇప్పుడు నేను చెప్పిన అంకెలకంటే నిన్న last date 31 ని మరికొన్ని లక్షలు యివ్వడంజరిగింది. చాలవరకు ఖర్చుఅయినది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అక్కడ అకౌంటు్స క్లోజుచేసేలోపల యివ్వకపోతే మళ్ళీ మార్చివరకు వేచియుండాల్సి వస్తుంది. అట్లకాకుండా ముందు అకౌంట్సులో అడ్జస్టుచేసి సజీవంగా ఉంచేపద్ధతి చూస్తారా?

శ్రీ ఆర్. రామలింగరాజు: ..సక్రమంగా జరిగేట్లు చూస్తాము.

శ్రీమతి టి. ఎన్. అనసూయమ్మ (రంబళ్లపల్లి) :— ఆ మొత్తములో ఆడ పిల్లలకు ఎంతో చెబుతారా?

శ్రీ ఆర్. రామలింగరాజు:— తమరుకోరితే. ఆ information తరువాత తెప్పించి యిస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: .. స్కూలు పిల్లలకు ట్యూషన్ ఫీజ్ సంవత్సరం ఆఖరులో యిస్తున్నారు. దానివలన చాల ఇబ్బందిగా ఉన్నది. మొదట్లోనే యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:— వారు చెప్పారు—సెంట్రల్ గవర్నమెంటు అల్లాట్‌మెంట్‌ను బట్టి disburse చేయవలసియుంటుంది.

శ్రీ ఆర్. రామలింగరాజు: ..వారు యిచ్చినంతవరకు యిచ్చివేయడం జరిగింది. తిరిగి వారినుంచి కొంత సహాయం ఆశిస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :— హాస్టల్సులో ఉండే విద్యార్థులకు peace of mind లేకుండ ఉన్నది. స్కాలర్ షిప్స్ వస్తున్నవని ముందుగా intimate చేస్తే బాగుంటుంది కదా? ఫలాని వారికి యిస్తామనేది స్పష్టంగా తెలియాలి.

శ్రీ డి. గోవిందదాస్ (ఆలూరు) :— అధ్యక్షా, ఈ స్కాలర్‌షిప్స్ ఒక్క instalment యిచ్చి, రెండవ instalment యిచ్చి కూడ కొందరికి మూడవ instalment యివ్వకుండ వెనకయిచ్చిన scholarships కూడ recovery కావాలని జిల్లా పరిషత్తు ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆర్డర్సు యిచ్చినందువల్ల 3 వ instalment రాలేదు. Recovery చేయడం నిజమా? అనుభవించుతున్నది తిరిగి recovery కట్టాలంటే ఏవిధంగా సాధ్యం అవుతుంది?

*re*: NON-DISBURSEMENT OF OLD AGE PENSIONS.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా! సాంఘిక సంక్షేమ కార్యకలాపాలలో కొంత విజయవంతంగా జరిగే స్కీముయిదే. దీనికికూడ చాలవరకుదబ్బు అందకుండాపోతోంది. శాంక్షన్ అయికూడ ఏళ్ల తరబడి డబ్బురాక పోవడం జరుగుతోంది. శాంక్షన్ చేసి కొద్ది నెలలు యిచ్చి తరువాత యివ్వడం లేదు. ఇది గ్రామంలో ఇతరులమీద ఆధారపడేటటువంటివారు యిప్పుడు యీ డబ్బు నిలుపుదలవలన ఆ ఆధారం కూడ పోయింది. సానుభూతితో పరిశీలించి, శాంక్షన్ అయినవారికి వెంటనే డబ్బు చేరేట్లు చూడాలని కోరుతున్నాను—

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:—అధ్యక్షా, వృద్ధాప్య పెన్షన్స్ 1966 ఫిబ్రవరినుంచి ఎవరికీ విడుదల జరగడంలేదు. కారణాలు చెప్పటలో కొందరు అర్హత లేనివారు మోసంచేసి సంపాదించుకొన్నారన్నారు. అది కొన్నింటిలో నిజమే కావచ్చునుగాని అందులో గవర్నమెంటు తక్కువ తరగతి ఉద్యోగుల పాత్రకూడ ఉన్నది. అయితే అర్హత గలవారికి ఆపుచేయుట న్యాయంకాదు. దీనికి ప్రత్యేకంగా డిప్యూటీ తాసిల్దారును వేశారు; అర్హత ఉన్నవారు ఎవరు, లేనివారు ఎవరు, అనేది విచారించి ఆయన endorsement యిస్తున్నారు. ఒక అప్లికెంట్ పాత దీర్ఘ ముష్టి వాడు కనుక అర్హత లేదన్నారు. ముష్టివాడు కనుకనే పెన్షన్‌కు పెట్టుకున్నాడు. 65 ఏళ్లు దాటిన తరువాత శక్తిలేక ముష్టివారు పెట్టుకున్నారు-ఒకనికి మంజూరు అయినది, కొన్ని నెలలు యిచ్చారు. తరువాత, యిప్పుడు నీవు బెగ్గరువు కాబట్టి యివ్వము— అంటే వాడిగతి ఏమికావాలి? అది న్యాయంకాదు. తరువాత 1966 ఫిబ్రవరినుంచి కొత్త అర్జీలు తీసుకొనుట లేదు. బడ్జెటులో రు. 1,80,77,000 లు ప్రొవైడ్ చేశామన్నారు. కాని అక్కడ జిల్లా కలెక్టరు కొత్తది తీసుకోవద్దని నిరాకరిస్తున్నారు. ఈ మూడు రకాల యిబ్బందులు మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను-కొంతరు ఒక్క నెలకు కూడా పుచ్చుకోకుండానే చచ్చిపోతున్నారు—ఆలస్యం జరుగుతోంది-మంత్రిగారు సానుభూతితో పరిశీలించి వెనువెంటనే చిక్కులు తీర్చి పెన్షన్ యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్‌చల్):—అధ్యక్షా, ఓల్డ్ ఏజ్ పెన్షన్ విషయంలో ఎవరు అడిగితేవారు కలెక్టరుకు దరఖాస్తు పెట్టితే ఇన్స్‌పెక్షన్ లేకుండ యిస్తున్నారు. చాలమంది ఆస్తులు ఉన్నవారు కూడ తీసుకొంటున్నారు. దాని విషయంలో కమిటీలు వేసి పోలీసు అధికారులు, ప్రజానాయకులు, యమ్. యల్. ఏలు, యమ్. యల్. సిలు

తో కూడిన కమిటీలు వార్డుల్లో వేసి అప్లికేషన్సు పరిశీలించి సహాయం చేస్తే బాగుంటుంది.

శ్రీ అహమ్మదుస్సేన్ (సీతారాంబాగ్):—అధ్యక్షా, వారికి పెన్షన్ శాంక్షన్ చేసి యిస్తామని ఆశ పెట్టాము. ఇవ్వకపోతే ఘాతుకం చేసినట్లవుతుంది. ముందుగానే బడ్జెటులో యివ్వగలమా, లేదా, ఎంత యివ్వగలము అనేది చూసుకోవాలి. వారికి యివ్వలేనప్పుడు ఆశ పెట్టకూడదు. ఆశ పెట్టినందువల్ల సంవత్సరంనుంచి కలెక్టరు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. రోజూ లక్డీకాపుల్‌వద్ద ముసలివారు చెట్ల క్రింద కూర్చొని యుంటున్నారు. వారికి ఆశలుపెట్టి కష్టాలు కలిగించుట మంచిదికాదు. మంత్రిగారు వెంటనే చర్య తీసుకొనేది శాంక్షన్ యిస్తారని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రామలింగరాజు:—అధ్యక్షా, వృద్ధాప్యపు పింఛన్ పథకం విషయంలో దుర్వినియోగం అధికంగా జరుగుతున్నదని అనేకులు మారుపేర్లతో యీ సహాయం పొందటం కూడ జరుగుతున్నదని ప్రభుత్వానికి సమాచారం అందింది. ఈ సహాయం అర్హులైన వ్యక్తులకు అందటంలేదని, వృద్ధాప్యపు పింఛన్ గ్రాంట్స్ దుర్వినియోగం చేయబడుతున్నాయని ప్రభుత్వం విశ్వసించటానికి ఆధారం ఉన్నది. ఆ కారణంచేత సందేహాస్పదంగా ఉన్న సందర్భాలలో అవసరమైనచోట్ల తిరిగి దర్యాప్తు చేయబడుతున్నది. ఈ పథకం కోసం 80 లక్షల రూపాయలు కలెక్టర్స్‌కు విడుదల చేయబడింది. అయినప్పటికీ ఇంకా సుమారు 2 కోట్ల 26 లక్షల రూపాయలదాకా కావాలని వారు ప్రతిపాదించారు. ఇంతకు పూర్వము మంజూరుచేసిన కేసుల విషయంలో ఖచ్చితంగా పరిశీలనలు జరిపి బోగసు కేసులను నిష్కర్షగా త్రోసి పుచ్చినట్లయితే—పాతవారి విషయంలో చెల్లింపులను కొనసాగించటనికి ఇదివరకు విడుదల చేసిన మొత్తం సరిపోగలదని నిర్ణయించబడింది. రాష్ట్ర ప్రభుత్వ వనరుల దృష్ట్యాను, యీ పథకాన్ని అమలుపరచటంలో ఉన్న పెక్కు అవకతవకల దృష్ట్యాను పై నిర్ణయం తీసుకోబడింది. అయితే, ఫలానా సందర్భంలో పింఛన్ చెల్లింపు జరగలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వాటిని దర్యాప్తు చేసి అర్హతలను బట్టి నిర్ణయించటం జరుగుతుంది.

ఒక గౌరవసభ్యుడు :—బోగసు కేసులని మంత్రిగారు తెలుపుతున్నారు. అసలు ఆ బోగసు కేసులు నడుపుతున్న బాధ్యత ఎవరిపై ఉన్నది ? గవర్నమెంట్ వారిపైన ఉన్నదా ? డిపార్ట్‌మెంట్ వారిపైన ఉన్నదా ? బోగసు కేసులు ఎవరు చేశారు ? దానికి కారకులు ఎవరు ? అందులో ఎవరు ఇన్‌వాల్వ్ అయిఉన్నారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—దానికి బాధ్యులైన వారి విషయంలోనే ఎంక్వయిరీ జరుగుతున్నది. దానికి తగిన చర్యలు తీసుకోబోతున్నాము.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—అధ్యక్షా, నేను గోపాలపురం సమితికి వైస్‌ప్రెసిడెంట్‌ను. మా సమితిద్వారా ఓల్డేజ్ పెన్షన్స్‌కు కొన్ని అప్లికేషన్స్ పంపించటం జరిగింది. అతడు నిజంగా అర్హుడా, లేదా, అతనికి ఇవ్వవచ్చునా, లేదా, అని చాలా తర్జనభర్జనలు జరిపిన తర్వాత, గవర్నమెంట్ డాక్టర్ సర్టిఫికేట్ ఇచ్చిన

తర్వాత ఓల్డేజ్ పెన్షన్స్‌కు అప్లికేషన్స్ ఇవ్వటం జరిగింది. అవి గవర్నమెంట్ శ్రద్ధగా చూసి యీ ఓల్డేజివారికి తప్పకుండా యీ పింఛన్ సౌకర్యం ఇవ్వటం చాలా ధర్మమని మనవి చేస్తున్నాను. వారు బ్రతికిఉన్నప్పుడే ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అనుమానాలు ఉన్న కేసులు ఆపమనండి. అనుమానాలు లేని కేసుల వారికి ఆపటం ఎందుకు :

శ్రీ ఆర్. రామలింగరాజు :—అనుమానం ఉన్నవారి గురించి ఎంక్వయిరీ చేసి. అనుమానం లేనివారి విషయంలో తొందరలో పెన్షన్ అందజేసే ప్రయత్నం చేస్తాము.

*re*: REPAIR OF ARUNDAL DAM ON SARADA RIVER IN CHODAVARAM AND SOUTH KOTA TALUKS.

Smt. Ramakumari Devi (Madugula) :—Mr. Speaker Sir, I rise to move the motion calling attention to the urgent needs of the people of Chodavaram and S. Kota Taluqs. The fertile lands of Chodavaram and S. Kota Taluqs are lacking in irrigation facilities. There is the Sarada river flowing through these taluqs. But the Arundel Dam at Lovamukundapuram in need of repairs is not getting attention since 25 years. The Raiwada Reservoir scheme is not executed yet. The construction of a dam across "Bodderu" near Konam is not taken up. If these projects are taken up, at least 100,000 acres of fertile land will get dependable irrigation facilities.

In spte of persistent representatations the Government has not taken up those schemes. The people are suffering for want of food and work. The Hon'ble Minister may be pleased to state what steps the Government will take in regard to these projects and bring relief to the people.

Sri S. Sidda Reddy :—Arundal Dam is an old breached dam situated across Sarda river at a place at about 20 miles north west of Chodavaram and about 6 miles north of Devarapalli. It is not known when exactly the dam was originally constructed and whether it was completed at all and having been useful at and time. But from the available information from the local people, the dam was constructed by Vizianagaram Estate some 90 years back. From the shape of the anicut constructed it is inferred that the authorities who originally took up the project started with an idea of constructing a diversion weir with its crest at 342.21 and executed the same accordingly. But as the average ground level ranged between 380 to 399, the excavation of the supply channel seemed to have presented a real difficulty as the supply channel needed an excavation ranging from a depth of 75 ft to 33 ft. in the first two miles. In addition to this, the soil met with was sand-lome and pliable and it did not appear feasible to excavate such soil. Having realised the above difficulties they seemed to have abandoned the project.

Later, in view of the numerous representations received for restoring the Arundel Dam, detailed investigation was carried out and an estimate amounting to Rs. 40.5 lakhs for works and Rs. 52.56 lakhs including direct and indirect charges for irrigating an extent of 3250 acres in Devarapalli Taluk was prepared in the year 1952, but in view of the low return on the scheme, i.e., .25 and also due to the fact that the supply channel runs in very deep cutting such as 50 ft. to 70 ft. and that the springs would be met 25 to 30 feet below ground level, restoration proposals were dropped.

However, as an alternative the proposals for the forming of a reservoir at Rewada about 4 miles below the Arundel Dam site were taken up. Originally, this scheme for construction of a reservoir across river Sarada in Rewada village in Chodavaram Taluk of Visakhapatnam District was investigated to assure water supplies to the existing irrigated area of 18,286 acres and to irrigate an additional area of 7000 acres. This proposal was investigated in detail and F. R. L. of the reservoir was fixed at 350. The estimated cost of the scheme was Rs. 110 lakhs. Subsequently, it was decided to construct this reservoir and divert the additional yield available after meeting the existing irrigation demand to the proposed steel plant at Visakhapatnam. As the reservoir with the proposed FRL. 350 did not permit to use all the rainfall, the FRL. of the proposed reservoir was raised to 400. It was found that about 75 cusecs could be supplied to the proposed steel plant at Visakhapatnam in addition to irrigating the existing ayacut of 6112 acres of paddy and 3579 acres of sugarcane.

The scheme is estimated to cost about Rs. 476 lakhs with a financial return of 4.16 at the end of the 10th year after the construction of the project in addition to the indirect benefits. The scheme is not included in the draft 4th plan owing to paucity of funds. In connection with water supply to the proposed steel plant in Visakhapatnam preliminary investigation for Rewada and Konam reservoirs on Sarada and its tributary Budderu were made. There is an existing ayacut of 6112 acres of rice and 3579 acres of sugarcane which is to be supplied from Revada while the rest of the ayacut downstream which is about 8595 acres in extent and growing rice is being proposed to be supplied from the proposed Konam reservoir. Preliminary examinations show that it would be possible to supply about 75 cusecs of water to the proposed steel plant under these proposals besides sending supplies to the above ayacut. The plans and estimates of Konam reservoir have to be prepared yet.

శ్రీ వి. పాలవెల్లి :—గౌరవ మంత్రిగారు చోడవరముకు ఉత్తరాన 25 మైళ్లలో ఉన్న శారదా నదిపైన అరండేల్ డామ్ అని, రేవాడ అని దేవరాయపల్లి ఛానల్ అని మూడు భాగాలుగా వివరించారు. ఈ మూడు డిఫరెంట్ స్టేజస్‌లో కనిపిస్తున్నవి. ఈ మూడింటి తాలుకు వాటర్ తీసుకువెళ్లి విశాఖపట్నంలో పుట్టబోయే ఉక్కు ఫ్యాక్టరీకి ఇవ్వదలచుకున్నారా ? ఇపుడు ఎగ్జిస్టింగ్ ఆయకట్టుకు ఏ ఇబ్బంది లేకుండా ఇవ్వటానికి ఆలోచిస్తుందా ?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—ఇపుడుఎగ్జిస్టింగ్ ఆయకట్టుకు వాటర్ ఇచ్చిన తర్వాతనే మిగిలిన వాటర్ తీసుకపోయి స్టీల్ ఫ్యాక్టరీకి ఇస్తారు.

## BUSINESS OF THE HOUSE

శ్రీ టి. నాగిరెడ్డి :—పేపర్స్ లెయిడ్ అన్. ది. టేబుల్ – తీసుకోబోయే ముందు ఒక విషయం మనవి చేస్తాను. పోయినసారి జి. ఒ. ఒకటి ప్రెజెంట్ చేసినపుడు నేను దానిమీద కొన్ని క్లారిఫికేషన్స్ అడిగాను. ఆక్లారిఫికేషన్సు తర్వాత రోజున గాని, ఆ తర్వాతగాని ఇస్తామన్నారు. అడ్ హాక్ రెగ్యులేషన్స్ అన్న పేరుతో సెప్టెంబరు 1, 1959 నుండి యీ రెగ్యులేషన్స్ అమలులోకి వస్తాయి అని ఇక్కడ ఒక జి. ఒ. ప్రవేశపెట్టారు. దానికి కారణాలు ఏమిటి అని అపుడు నేను వారిని ప్రశ్నించాను దానికి కారణాలుగా Public Service Commission వారు Assistant Directors names ప్రకటించిన తరువాత ఆ names ను తొలగద్రోయడానికి గాను ఈ G. O. ప్రవేశపెట్టబడ్డదా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. అట్లాగే ఏ Assistant Directors పేరులు యివ్వలేదో వారిని Assistant Directors గా తీసుకోడానికి గాను యిప్పుడు...........

Mr. Speaker :—The Chief Minister is not in the House.

Sri T. Nagi Reddy :—But today is the last day and I would like to have a clarification.

Mr. Speaker : –I shall send for the Chief Minister.

Sri T. Nagi Reddy :—An administration which goes on like this and which says that we are bringing the notification from 1955..

Mr. Speaker :—I have sent for the Chief Minister; he is not here.

Sri V. B. Raju :—I am not aware of the matter. That may be raised when the Chief Minister is here.

Mr. Speaker :—Please send for him.

## PAPERS LAID ON THE TABLE

ORDER 3-A DATED 25-1-67 MADE BY THE ELECTION COMMISSION INDIA, ALONG WITH RELEVANT EXTRACTS FROM THE DELIMITATION OF PARLIAMENTARY AND ASSEMBLY CONSTITUENCIES ORDER NO. 3 OF 1965.

Sri V. B. Raju:— On behalf of the Chief Minister, I beg to lay on the Table under sub-section (2) of Section 11 of the Delimitation Commission Act, 1962, a copy of the order 3-A, dated 25-1-67 made by th Election Commission India along with relevant extracts from the Delimitation of Parliamentary and Assembly Constituencies Order No. 3 of 1965.

AMMENDMENT TO THE ANDHRA PRADESH PUBLIC SERVICE COMMISSION REGULATIONS, 1963

Sri V. B. Raju:— On behalf of the Chief Minister; I beg to relay on the Table a copy of notification issued with G. O. Ms. No.

1203, General Administration (Services-A) dated 27-9-1966 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations, 1966 in accordance with clause (5) of Article 320 of the Constitution.

### RULES MADE UNDER SECTION 5 (2) OF THE ANDHRA PRADESH SUGARCANE CROP LAND REVENUE ASSESSMENT ACT, 1965

Sri V. B. Raju:— I beg to lay on the Table under section 5 (2) of the Andhra Pradesh Sugarcane Crop Land Revenue Assessment Act, 1965, copies of the rules made there under and issued in G. O. Ms. No. 1494 Revenue, dated 21-12-1966 and published at pages 4-5 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette dated 12th January, 1967.

శ్రీ కె. గోవిందరావు :—ఇప్పుడు పెట్టిన rules కు సంబంధించిన ఆ Act మీద High Court stay యివ్వడం జరిగింది. అందుచేత ఈ సందర్భంలో rules యివ్వడం సరైనది అవుతుందా ?

శ్రీ వి. బి. రాజు :—ఒక obligation ఉన్నది. చేసిన rules యిక్కడ Table మీద పెట్టవలె. ఆ rules Supreme Court Judgment కు విరుద్ధంగా ఉన్నాయా లేదా అనే విషయం outside the House. Government మీద ఏ obligation అయితే ఉన్నదో దానిప్రకారము ఆ rules యిక్కడ పెట్టినాము. Their validity, invalidity and all these things are questions have to be decided outside the House.

### RULES RELATING TO THE POWERS AND FUNCTIONS OF THE DISTRICT PANCHAYAT OFFICERS ETC ISSUED UNDER THE ANDHRA PRADESH GRAM PANCHAYATI ACT, 1964

Sri Thota Ramaswamy :—I beg to lay on the Table under section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchayati Act, 1964 a copy of the Rules relting to the powers and functions of the District Panchayat Officers, Dvisional Panchayat Officers and Extention Officers (Panchayat) issued under the Andhra Pradesh Gram Panchayats Act, 1964 in G. O. Ms, No. 997, Panchayat Raj, dated 23-11-66 and published in Rules Supplement of the Andhra Pradesh Gazette Part VIIt dated 8th December, 1966.

### ANNUAL REPORT OF THE ANDHRA PRADESH MINING CORPORATION LTD., FOR THE YEAR ENDING 31ST MARCH 1966

The Minister for Industries (Sri B. V. Gurumurthy):— I beg to lay on the Table under Section 619-A (3) of the Companies Act, 1956 a copy of the Annual Report of the Andhra Pradesh Mining Corporation Limited for the year ending 31st March, 1966 together with the comments upon or supplement to the Audit Report of the Statutory Auditors on the accounts of the Andhra Pradesh Mining Corporation Limited by the Comptroller and Auditor General of India.

### AMENDMENT TO THE QAWAL WILD LIFE SANCTUARY RULER 1965

Sri N. Chenchurama Naidu :—I beg to lay on the Table a copy of amendment to the Qawal Wild Life Sanctuary Rules, 1965, made in

exercise of the powers conferred by clauses (c) and (d) of section 79 and clause (j) of section 32 read with clause (i) of Sub-section (1) of section 24 of the Andhra Pradesh (Telangana Area) Forest Act, 1355 F (Act II of 1335 F) and published at page 632 of the Rules Supplement to Part I of the Andhra Pradesh Gazzete dated the 9th February, 1967.

## REPORT OF THE COMMITTEE FOR SETTING UP AN INSTITUTE FOR THE DEVELOPMENT OF THE TELUGU LANGUAGE CONSTITUTED BY GOVERNMENT IN G. O. Ms. No.3051 DATED 28-12-1966

Sri V. B. Raju :— I beg to place on the Table a copy of the Report of the Committee for setting up an Institute for the Development of the Telugu Language constituted by Government in G. O. Ms. No. 3051, Education dated 28-12-66.

Mr. Speaker:- Papers laid on the Table.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ కమిటివారు ఆరునెలలు tim యిచ్చినప్పటికి మూడునెలలలో సమగ్రమైన report యిచ్చినందుకు వారికి మీద్వారా thanks చెపుతున్నాను. Implementation విషయంలో కమిటి వేస్తాము అని ప్రభుత్వం వారు చెప్పారు. ఆ report రాకపోయినట్లయితే implementation యిబ్బంది అవుతుంది. అని floor మీద promise చేసి ఉన్నారు అది ఎప్పుడు చేస్తారో చెపితే బాగా ఉంటుంది. అ మంత్రిగారి తరపున వీరు మాట్లాడుచున్నారు. కనుక అది కూడ వీరే చెప్పాల్సి వస్తుందేమో ! ఇవ్వాళ చివరిరోజు కనుక అది చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :— మొట్టమొదటి విషయం Thanks అందజేస్తాము. రెండవది అది ఎప్పుడో కనుక్కొని తెలియజేస్తాము.

## DISCUSSION ON THE REPORT OF THE ADMINISTRATIVE REFORMS COMMITTEE

శ్రీ టి. నాగిరెడ్డి :— ప్రారంభించేది ఏదో ఆ వైపునుంచే ప్రారంభిస్తే బాగా ఉంటుందని నేను నిన్ననే request చేశాను ఈ debate ప్రారంభం కాకముందే వారు మాట్లాడి ఉంటే చాల బాగా ఉండేది. అప్పుడు మాట్లాడడానికి ఎందుకు సంకోచించారో ! ఈనాడు debate close అయ్యేటప్పుడు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే మిగతా వాళ్ళు మాట్లాటడానికి .........

శ్రీ వి. బి. రాజు :— మీరు మాట్లాడ దలచుకుంటే మాట్లాడండి.

శ్రీ టి. నాగిరెడ్డి :— నేను ఎలాగు మాట్లాడదలచుకోలేదు. అది వేరే సంగతి. I thought, I need not take part in the debate.

Sri V. B. Raju:— I may not speak on behalf of the Government as such, but having been a member of the Committee it has been said that it might be useful if I could throw light on certain important things.

Mr. Speaker:— Probably the Chief Minister may desire to say something in the end.

Sri V. B. Raju:— It is not a question of taking part in the debate, but only throwing some light on certain points so that the debate may be more fruitful. I won't take more than 20 or 25 minutes.

Sri T. Nagi Reddy:— It would have been very good if the hon. Minister had initiated the discussion on the request of the opposition which he did not do, and most of the members have already spoken.

Sri V. B. Raju:— Government did not initiate the discussion because they did not take any decision. Government wanted to leave it to the members to express their views. But if Members desire that a member of the Government should speak at the end, there is no difficulty.

Sri T. Nagi Reddy:— What he is trying to say now if he had said in the begining itself either on behalf of the Government or on his own behalf, the opportunity would certainly have been given.

Sri V. B. Raju:— Yesterday it did not happen, but today I am ready..

An hon. Member:— Point of order..

Mr. Speaker:— Most of the time is taken away about points of order. And if every member wants to speak for 15 or 20 minutes, they are creating problems for me.

Sri T. Nagi Reddy:— We do not create any problems if the Government comes out with a proper order. Yesterday that question was raised and it would have been extremely good if the debate had gone on certain lines.

Mr. Speaker.— What I propose to do now is, I shall give preference to such of those members who have not participated in any discussion either on the Governor's Address or on the budget or on any other matter. Then I shall go on to the other members.

Sri T. Nagi Reddy :— No, Sir. I would not agree to it, because the whole of yesterday my party did not have the chance to speak on the subject. Of course, I had no intention to speak having seen the way in which the debate was going on. But, Sir, this is a technical subject. And do you mean to say that any member who has not spoken on the other matters can speak on it ?

Mr. Speaker :—If the House wants to sit tomorrow also I have no objection.

Sri T. Nagi Reddy :— Of course I can give the names of members immediately and whatever the members say I am not very much concerned because it would not be the opinion of the Communist Party. Those who represent the Communists Party only can give the opinion of the Party.

Mr. Speaker :—I am seeking your advice so far as my problem is concerned. There are still 35 members whereas we have got only 2 hours for the debate.

Sri T. Nagi Reddy :— Sometimes, responsibility has its own basic defects. At the same time we did not give certain names because we wanted to represent our opinion properly. I can as well give our member's names right away.

Mr. Speaker :— The hon. Member is concerned with his own party, but he is not concerned with my problems.

శ్రీ టి.నాగేశ్వరరావు(మంగళగిరి):-అధ్యక్షా పరిపాలనా సంస్కరణలకు సంబంధించియింతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిటీల రిపోర్టులు అనేకం వున్నాయి. గోపాలస్వామి అయ్యంగార్ నివేదిక, గోర్వాలా కమిటీ నివేదిక, అమెరికన్ ఎక్స్‌పర్ట్ ఆపిల్‌బీ నివేదిక (మొదటిది,రెండవది కూడా) వొచ్చాయి. 1960లో రాష్ట్ర పరిపాలనా సంస్కరణల నివేదిక యివన్నీ మనముందు వున్నప్పటికీ యివన్నీ, యిందులో ఏ ఒక్కటీ యింతవరకూ సరిగా అమలు జరపడంలేదు. ఇది చాలా విచారించవలసిన విషయం. అందువలన, అనువైన సంస్కరణలు అమలుజరిపి పరిపాలనను సమర్థవంతంగా చేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను. ఇంక, పర్సనల్ అడ్మినిస్ట్రేషన్, సిబ్బంది విషయంలో ఒకటి చెప్ప దలచుకున్నాను. ప్రతిభ, ఉత్సుకత అనేవి మిడిల్ కేడర్‌లో ఎక్కువగా వుంటుంది. ఈ విషయంపై మనంసీతకన్ను వేస్తున్నామని ఆపిల్‌బీ అబ్జర్వు చేశారు. యన్.జి.ఓలకు తగు ఉత్సాహవంతమైన వాతావరణం కలుగజేయాలి. అప్పుడే నైపుణ్యం పెరుగుతుంది. ఇంక, కరప్షన్ నిర్మూలనకు సంబంధించి ఒక విషయం చెప్పదలచుకున్నాను. అవినీతి నిర్మూలనకు సర్వశక్తివంతమైన న్యాయవిచారణ సంఘం అంటే—యాంబట్స్‌మన్ —స్విస్ మోడల్ అనుకుంటాను-యు.కె.లో కూడ యిప్పుడు అమలు జరపాలనుకుంటున్నట్లు పేపర్లో మనం చూశాము. ఏర్పాటు చేస్తే యిది రూట్‌ఔట్ అవుతుంది. ఇంక, రిగ్రూపింగ్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ ఆఫ్ సెక్రెటేరియెట్ వున్నది. దీనికి సంబంధించి ఒకటి, రెండు విషయాలు తమ దృష్టికి తీసుకువస్తాను. కోర్టుస్, అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ ప్రస్తుతం హోమ్ డిపార్టుమెంటులో చూదబడుతున్నాయి. జైల్స్ కూడా అలాగే. అయితే, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా వాటిని లా డిపార్టుమెంటుకు మారిస్తే బాగుంటుంది. ఇది యితర రాష్ట్రాలలోని సెక్రెటేరియెట్స్‌లో అమలు జరుగుతున్నది. ఎందుకంటే —లా ఆఫీసర్స్ వీటిని సమర్థవంతంగా చూడడానికి వీలుకలుగుతుంది. ఇంక, దేవాదాయ ధర్మాదాయ శాఖను రెవిన్యూ శాఖతో కలపాలని ఒక సిఫార్సు వుంది. మంచిదే, అయితే ఆల్టిమేట్‌గా ఇలా వుంటే బాగుంటుంది.

(Mr. Deputy Speaker in the Chair)

మతం వ్యక్తిగతమైన విషయంగా మనం గుర్తించినప్పుడు అది ప్రభుత్వేతరంగా నిర్వహింపబడాలి. కాబట్టి యీ శాఖను పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థకు అప్పగిస్తే బాగుంటుంది. మత విషయాలలో జోక్యం అప్పుడు తగ్గుతుంది. ఈ విషయాలను దృష్టిలోవుంచుకుని అమలు చేయవలసినదిగా మనవి జేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రత్న సభాపతి (రాజంపేట):—అధ్యక్షా, మనకు స్వతంత్రంవచ్చినది మొదలు యిప్పటి వరకు మనదేశంలో వచ్చిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని అడ్మినిస్ట్రేషన్‌లో రావలసిన మార్పులకు సంబంధించి ఎన్నో ప్రయత్నాలు చేశారు. కాని, ఆ ప్రయత్నాలు ఎంతవరకు అమలు జరిగాయో మాత్రం తెలియదు, ఈ రిఫార్మ్స కమిటీ కూడా చాలా సిఫార్సులు చేసినది. వీటిలో గ్రామస్థాయికి సంబంధించి చేసిన సిఫార్సులు కొన్ని వున్నవి. అయితే యీ సిఫార్సులలో గ్రామ పరిపాలనా యంత్రాంగాన్ని ఏ విధంగా మార్చాలనేది మాత్రం లేదు. సుప్రీం కోర్టు డెసిషన్ ప్రకారం విలేజ్ మునిసిపల్ నియామకానికి సంబంధించిన హెరిడిటరీ విధానాన్ని తీసివేశారు. ఆ తరువాత, ఆ స్థానానికి సంబంధించి ఒక నిర్దుష్టమైన విధానాన్ని అనుసరించడం జరగ లేదు. ఎన్నో తరాలుగా విలేజ్ మున్సిఫ్ ఉద్యోగం హెరిడిటరీగా వుంటూవచ్చింది. ఇక్కడ జీతం ప్రధానం కాదు. కార్యకలాపాలు కాదు, ఆ గ్రామంలో సాంఘికంగా అతని స్టేటస్‌ను దృష్టిలో పెట్టుకుని యీ ఉద్యోగం యిస్తూ వచ్చారు. ఆ విధంగానే వారు తమ బాధ్యతలు, రెవిన్యూ కలెక్షన్స్, పోలీసు, యితర కార్యకలాపాలు నిర్వర్తిస్తూ వచ్చారు. సుప్రీం కోర్టు డెసిషన్ వచ్చిన తరువాత వారిని తీసివేశారు. ఆ ఉద్యోగాలకు టెంపొరరీగాగాని, పర్మనెంట్‌గాగాని కొంత డిస్క్రిషన్ ఉపయోగించి. అక్కడ వారిని తాహతనుబట్టి వెయ్యమన్నది ప్రభుత్వం —అప్పాయింటింగ్ అథారిటీ డెప్యూటీ కలెక్టర్. వారి యిష్టమైన మనుషులను తీసుకువచ్చి ఉద్యోగాలు యివ్వడం వలన మిసప్రొప్రియేషన్ కేసులు ఎక్కువ అయినవి. రెవిన్యూ కలెక్షన్ ఎరియర్స్‌లో పడిపోయినది. కంప్లెయింట్స్ పెరిగిపోతున్నవి. అందువలన, హెరిడిటరీ సిస్టమ్‌ను పునరుద్ధరించడానికి వీలు లేకపోయి నట్లయితే, అడ్మినిస్ట్రేషన్‌కు వీలుగా వుండే పద్ధతిని ఆలోచించవలసిన అవసరం యీనాడు ఎంతయినా వున్నది. అందులో హెరిడిటరీ సిస్టమ్‌లోని అడ్వాన్‌టేజస్ అన్నీ రావాలి. ఆవిధంగా ఆలోచించవలసినదిగా మనవి జేస్తున్నాను.

ఇంక, గ్రామస్థాయి, తాలూస్థాయి బ్లాకుస్థాయి వున్నాయి. తాలూకా, బ్లాకు బౌండరీస్ కొటెర్మినైజ్ చేయాలని సలహానిచ్చారు. అది చక్కని సలహా అని నేను అనుకుంటున్నాను. ఇప్పుడు బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్సుగా, తహసిల్దారు గ్రేడు గాని, లేక టెక్నికల్, ప్రొఫెషనల్ ఉద్యోగులుగా వున్నవారినిగాని వేస్తున్నారు. ఈ తాలూకా, బ్లాకు బౌండరీస్ కొటుర్మినైజ్ గనుక చేస్తే అప్పుడు సబ్‌డివిజనల్ ఆఫీసెస్ డెప్యూటీ కలెక్టర్సు వీరిని తీసివేయడం మంచిదని నేను అనుకుంటున్నాను.

డెప్యూటీ కలెక్టరులనుగానీ—సబ్‌డివిజనల్ ఆఫీసులలో ఐ.ఏ.ఎస్. వారిని వేసినప్పుడు రెవెన్యూ భాగాన్ని—అంటే తహశీల్దారులను కూడ వారిక్రింద సబార్డినేట్స్‌గా చేసి పరిపాలనలో డెవలప్‌మెంట్ వర్క్స బి.డి.ఒ.కి యిచ్చి, రెవెన్యూ వ్యవహారాలు తహశీల్దారులకు యివ్వాలనేదే నా సలహా. కలెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఉండాలని సిఫార్సు చేశారు. ఈనాడు కలెక్టరు జిల్లాపరిషత్తుకు సంబంధించి స్టాండింగు కమిటీలకు చైర్మనుగా వుంటున్నారు. ఆ తతంగం జరుగుతూనే ఉంది. క్రొత్తగా చేయవలసినదేమీ లేదు. కాకపోతే, రెవిన్యూ అడ్మినిస్ట్రేషను ఎట్లా జరగాలనేది ఒకటి ఉంది. దానిని గురించి ఇదివరకు ఒక సలహాను గవర్నమెంటులో కూడ

ఆలోచన చేసినట్లు జ్ఞాపకం. డెప్యూటీ కలెక్టరు—కలెక్టరు హోదాగా వారితో సమానంగాఉన్న సీనియర్ మోస్టు ఆఫీసర్స్‌ను వేసి, వారికి రెవిన్యూ డిపార్టుమెంటు పరిపాలన అంతా యిచ్చి, కలెక్టర్సుగా ఉన్నవారికి డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌కు సంబంధించి బాధ్యత యివ్వాలనే ఒక సలహా ఇదివరకు ప్రభుత్వం ఆలోచన చేసినట్లు నాకు జ్ఞాపకం. ఆ సలహాను దృష్టిలో పెట్టుకొని జిల్లా పరిషత్తుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉద్యోగం కలెక్టరులకుగాని, సీనియర్ ఐ ఏ ఎస్ అఫిషియల్సుకుగాని ఇస్తే మంచిదని నా ఉద్దేశ్యం. సెక్రటేరియట్ లెవెల్‌లో రెవిన్యూబోర్డు నుంచి—క్రింది ఆఫీసులనుంచి జిల్లాలనుంచి పేపర్సు వస్తే రెవిన్యూబోర్డు స్క్రూటినైజ్ చేయాలి. వారి సిఫార్సులతో సెక్రటేరియటుకు పంపించాలి. ఈ విధంగా డిలే అవుతోంది. రెవిన్యూబోర్డుకు సంబంధించేకాకుండా, డైరెక్టొరేట్సు ఎక్కువగా ఉన్నాయి. ప్రతి శాఖకు సంబంధించి ఒక్కొక్క డైరెక్టరు ఉంటున్నారు. టెక్నికల్ వ్యవహారాలు, నాన్ టెక్నికల్ వ్యవహారాలు ఉంటాయి. సీనియర్ మోస్టు ఆఫీసర్సు అందరినీకూడ డైరెక్టొరేట్సులో ఉపయోగించుకొని, బోర్డు అబాలిష్ చేయాలని సూచన చేశారు కనుక బోర్డుమెంబర్సును డైరెక్టొరేట్సులో వేసుకొని వారు నిర్ణయంచేసిన సిఫార్సులు సరాసరి మంత్రులకు పోవడానికి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇప్పుడు టెక్నికల్ డైరెక్టొరేట్స్ చేసిన సిఫార్సులు సెక్రటేరియటులో యు.డి.సి.లు, ఎల్.డి.సి.లు స్క్రూటినైజ్ చేయడం జరిగి ఆ ప్రపోజలు తుదిరూపం పూర్తిగా మారిపోవడం జరుగుతోంది. కొన్ని టెక్నికల్ వ్యవహారాలుంటాయి. మెషినరీ కొనాలి. ప్రింటింగ్ ప్రెస్ కొనాలని డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్, టెక్స్టుబుక్స్ ప్రపోజలుపంపిస్తే ఆ వ్యవహారాలు నాన్‌టెక్నికల్ పీపుల్ స్క్రూటినైజ్ చేసినప్పుడు ఏది కావాలో, ఏది అక్కరలేదో విచక్షణ లేకుండా చేస్తే — అసలు మొదట వారు చేసిన ప్రపోజల్సుకు ఆఖరుకు రూపొందిన ప్రపోజలుకు సంబంధం లేకుండా పోతుందనే కంప్లయింటు ఉంది. అందువల్ల డైరెక్టొరేట్సునుంచి సరాసరి మంత్రులకు సంబంధం ఉండడం మంచిదని నేను సలహా యిస్తున్నాను. డిలేస్ విషయం ఉంది. తాలూకా ఆఫీసులనుంచి మినిస్ట్రీ వరకూ ప్రతి విషయంలోకూడ డిలే అవుతున్న విషయం అందరకూతెలుసు. ఏ విధంగా ఆలస్యం అవుతున్నదో, ప్రజలు ఏ విధంగా బాధలు పడుతున్నారో చెప్పారు కాని, వారు సూచించిన సొల్యూషన్ మాత్రం సంతృప్తికరంగా లేదు. ఏవిధంగా ఆలోచన చేసినప్పటికీ, సరయిన సలహాలు కనబడటం లేదు. దీర్ఘంగా ఆలోచించి, డిలేవల్ల లంచగొండితనం, అన్యాయాలు జరుగుతున్నట్లు ప్రస్తావన చేశారు. ఈ డిలేను తగ్గించకపోతే మాత్రం తప్పనిసరిగా లంచగొండితనం ఇంకా పెరగడానికి అవకాశాలు ఉన్నాయి. నిదర్శనానికి ఒక విషయం చెబుతాను. డైరెక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్సు నుంచి ఒక విషయం వస్తే దానికి క్వెరీ వేసి పంపించారు. 9 మాసాలు, అయింది. తాలూకాఫీసునుంచి రావడానికి 4 మాసాలు పట్టింది. డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో ఉంది. కడపజిల్లానుంచి వచ్చినదానిమీద క్లారిఫికేషనుకోసం వ్రాస్తే పది మాసాలు అయినప్పటికీ డెప్యూటీ కలెక్టరు ఆఫీసునుంచి యింతవరకు రాలేదు. ఈ డిలేస్ ఆపుచేయడానికి ఏమైనా మెషినరీని క్రియేట్ చేస్తారా?

శ్రీమతి బి సరోజనీ పుల్లారెడ్డి (మలకపేట) :— అధ్యక్షా, అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ ఎందుకు కావాలనే ప్రశ్న ఒకటి ఉంది. అభివృద్ధి అవుతూవున్న దేశంలో

డైనమిక్ పాలసీస్ వున్న దేశంలో, ప్రోగ్రెసివ్ పాలసీస్ వున్న దేశంలో మనుషుల యాస్పిరేషన్స్ పెరుగుతూ వుంటాయి. ఇంప్లిమెంటేషను కంపారిటివ్‌గా స్లోగా ఉంటుంది. అంతేగాక, ఇంప్లిమెంటేషనులో స్లోగా అడ్మినిస్ట్రేటివ్ హైరార్కీ పెరుగుతూ ఉంటుంది. బెంగాల్ కమిటీ, 1944-45, బాంబే కమిటీ, కేరళ వీ. గోర్వాలా కమిటీ ఇన్ హైదరాబాదు, 1950, మైసూర్ అడ్మినిస్ట్రేషన్ కమిటీ — యివన్నీకూడ సెక్రటేరియట్‌ను రిటెయిన్ చేయాలని రికమెండ్ చేశాయి. ఉన్నికన్ కమిటీమాత్రం సెక్రటేరియట్‌ను రిటెయిన్ చేయాలంటూ, గ్రాట్యుటస్‌గా డిపార్టుమెంటులను సెక్రటేరియట్‌లో అమాల్గమేట్ చేయాలని సూచించింది. ఉన్నికన్‌గారు రెవిన్యూబోర్డు మెంబరుగా ఉన్నారుకాబట్టి రెవిన్యూబోర్డుకూడ ఉండాలన్నట్లుగా సూచించారనుకుంటాను. అసలు సెక్రటేరియట్ ఎల్లా మొదట పుట్టిందనేది మనం అర్థం చేసుకోవాలి. 18 వ శతాబ్దములో ఇంగ్లండుదేశంలో మంత్రులు ఎక్కువగా చదువుకున్నవారుకారు కాబట్టి వారికి బ్రెయిన్ ట్రస్టుగా ఉండడానికి పాలసీలగురించి మంత్రులను ఎన్‌లైటెన్ చేయడానికి అసలు సెక్రటేరియట్ ఏర్పడింది. ఆ తరువాత యీస్టు ఇండియా ఇచ్చినగిఫ్టు — స్లావరీతో, ఇర్రిటబిలిటీతో రెవిన్యూబోర్డు ఇచ్చి వెళ్ళిపోయింది అనిపిస్తోంది. డీసెంట్రలైజేషను వచ్చిన తరువాత కలెక్టరు రెవిన్యూ పనులు సమర్థతతో చేసుకోడానికి వీలు కలగడంలేదు. వారు జిల్లాపరిషత్తు స్టాండింగు కమిటీలకు చైర్మనుగా వుంటూ, ఇతరతర పనులు చూచుకుంటూ, వారు ఎక్కువ సమయం రెవిన్యూ పనులకు ఉపయోగించలేకపోతున్నారనే అభిప్రాయం అందరిలోను కలుగుతోంది. ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరును ఒకరిని వేసి వారిని అపెలెట్ అథారిటీగా వుంచాలి, అంతేగాక లోకల్ జిల్లాపరిషత్ స్టాండింగు కమిటీకి చైర్మనుగా కూడ వుండాలి. అంటే, రెవిన్యూ పనులు కానివన్నీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు చూచుకోవాలి, రెవిన్యూ పనులు మాత్రం ప్రత్యేకంగా కలెక్టరులు చూడాలి. డిసెంట్రలైజేషను అన్నప్పుడు యీవిధంగా చేయకపోతే డిసెంట్రలైజేషను అనే మాటలు వుంటాయిగాని ఆచరణలో వుండదని మనవిచేస్తున్నాను. ప్రతి జిల్లాలో కూడ ఒక చిన్న లోకల్ ఇన్‌లాండ్ బోర్డు కంట్రీలో వున్నాయి. జిల్లా పరిషత్ చైర్మను, లోకల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు, కలెక్టరు — యీ ముగ్గురుకూడ ఒక చిన్న బోర్డుగా ఏర్పడి ఆ జిల్లాలోవున్న లాండ్ కేసెస్‌వంటివి అక్కడికక్కడే పరిష్కారం చేసేస్తే రెవిన్యూబోర్డు వరకు వచ్చే అవసరం వుండదు. ఈవిధంగా రెవిన్యూబోర్డు సూపర్‌ఫ్లుయస్ బాడీ అవుతుందని మనవిచేస్తున్నాను. రెవిన్యూబోర్డు తీసేయాలనడానికి ఒక కారణం వుంది. స్వీడన్‌లో రాయల్ బోర్డ్సు అని వుంటాయి. అటానమస్ పవర్సు వున్న బోర్డ్సు అవి. మనదగ్గర ఆర్.టి.సి., ఎలక్ట్రిసిటీ వంటివి అటానమస్ బోర్డులు అనుకుంటాను. ఆ రాయల్ బోర్డులవలెనే వీటిని ఆచరణలోకి తెచ్చారని అనిపిస్తుంది. స్వీడన్‌లోవున్న రాయల్ బోర్డులు మంత్రులతో కన్‌సల్టు చేయకుండానే వారి ఇష్టాను సారంగా — ఫుల్ అటానమీలో ఫంక్షను చేస్తుంటాయి. బహుశః వారు ఆ కాలంలో రెవిన్యూబోర్డును పెట్టుకొని యిక్కడకు తెచ్చారు అనిపిస్తోంది. ప్రజాస్వామ్యములో ప్రజలు — టాక్స్‌పేయర్స్ డబ్బుకు చాల సేక్రెడ్‌నెస్ — ఫయిస్‌నెస్ వుంది. ఫినాన్షియల్ అడ్వయిజర్సు అనేవారు బడ్జెటు ఫార్ములేటు చేయడంలో అసిస్టు చేయాలి గాని ప్రస్తుతాలమున్నట్లుగా ఫినాన్సు సెక్రటరీ రిప్రజెంటేటివ్సుగా మాత్రమే వుండి — వీటికి

అనుకూలంగా లేకుండా చేయకూడదని మనవిచేస్తున్నాను. ఫినాన్సు డిపార్టుమెంటుకు చాలా ఇంపార్టెన్స్ వున్నది. అది కేవలం సూపర్ అడ్వయిజరీబాడీగా పనిచేయకూడదు డిఫరెంట్ మినిస్ట్రిస్‌లోవున్న పాలసీలను కో ఆర్డినేటుచేసి, అడ్వయిజెస్ ఇవ్వడానికి ప్రయత్నం చేయాలి.

ఫైనాన్సు డిపార్టుమెంటు కాక వేరే బోర్డు suggest చేస్తున్నాను. వేరే ఆఫీసర్లను employ చేసి తీసుకురావలసినదేమీ కాదు ఎక్కువ జీతాలు ఇవ్వవలసిన అవసరం లేదు. అన్ని డిపార్టుమెంటల్ సెక్రటరీలతోను ఒక బోర్డును నియమించి దానికి చైర్మన్‌గా ఫైనాన్సు సెక్రటరీగారు ఉండాలి. అన్ని problems బడ్జెటు ప్రపోజల్సు discuss చేసిన తరువాత administrtation కు Legislatureకు పంపితే బాగుంటుంది. లెజిస్లేచర్ scrutinise చేసిన ప్రపోజల్‌ను మరల ఫైనాన్సు డిపార్టుమెంటు scrutinise చేయడం irrational అనుకుంటాను. ఇవన్ని దృష్టిలో పెట్టుకుంటే ఫైనాన్సు డిపార్టుమెంటు దేశంలో పెద్ద important rule play చేయవలసి ఉంది. కేవలం departmental head కు loss గా మాత్రమే వారు ప్రవర్తించకూడదని మనవి చేస్తూ రివెన్యూ బోర్డు superfluous body కాబట్టి దానిని రద్దు చేయాలని కోరుతూ ఈ అవకాశము ఇచ్చినందుకు కృతజ్ఞత అర్పిస్తున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి : — (తిరుపతి) :—అధ్యక్షా. గౌరవ సభ్యులు పరిపాలనా సంస్కరణల విషయమై క్షుణ్ణంగా పరిశీలించి ఏవో కొన్ని సలహాలు చెప్పారు, అన్నింటిని చర్చించడానికి time లేనందున కొన్ని మాత్రం నేను చెప్పదలచుకున్నాను Hierarchy of officials British pattern ను అనుసరించి ఏర్పడింది. Bureacracy t rives under the cloak of ministerial responsibility అని అంటూంటారు, ఆవిధంగా ఫ్రాంకెన్‌స్టైన్ గా ఒక monster గా తయారై official dom పరిపాలనా వ్యవస్థను దిగమ్రింగుతోందేమో అనే భయం ; ఆందోళన పొడచూపుతోంది సెక్రటేరియట్‌లో రెండు విభాగాలున్నాయి, Administrative wing, Executive wing అని లోగడ రామచంద్రారెడ్డిగారి నాయకత్వాన ఏర్పడిన కమిటీ తెలియజేసినది. ఆ డిపార్టుమెంటులు merge కూడా జరగవలసిందేనని వారు సూచించారు, అందులో delegation of powers ముఖ్యంగా సూచించారు. Devolution of powers ఉండేట్లు మేము మనవి చేస్తున్నాము. Intiation అంతా అసిస్టెంటు సెక్రటరీ లెవెలులో జరగాలని వారు కోరారు. చాలా సబబుగా ఉంది కాని దానినిబట్టి ఉద్యోగులను retrench చేయడం భావ్యంగా లేదని మనవి చేస్తున్నాను. ఒక వైపు మంత్రుల సంఖ్య పెరిగిపోతూంటే ఉద్యోగాలు తగ్గించాలని వారు ప్రయత్నం చేస్తే ఉద్యోగులు మంత్రులనే తగ్గించండి అని చెబుతున్నారు. కాబట్టి మంత్రులు కొద్దిగా సంఖ్య తగ్గించుకొని--వారు ఇప్పుడే 10% తమ జీతాలలో cut చేసినట్లుగా చెప్పుతున్నారు—అంతేకాకుండా ఇండ్ల furniture కు ఎక్కువ ఖర్చు కాకుండా చూడవచ్చు ; S. T. C. cars కాకుండా అంబాసిడర్ కారులనే వాడవచ్చు. ప్రతి డిపార్టుమెంటులోను, take for instance the Industries Department, డైరక్టర్, డిప్యూటీ డైరక్టర్, అసిస్టెంటు డైరక్టరు ఈ విధంగా

వేలాది ఆఫీసర్లు పెరిగిపోతున్నారు. అటువంటప్పుడు clerical staff ను retrench చేయాలని ప్రభుత్వం ఉద్దేశించడం ఏమీ బాగాలేదు. V. L. W. 'లను రద్దు చేయాలని అన్నారు. 3,300 మంది ఉన్నారు. వారిని మరొక విధంగా ఎట్లా ఉపయోగించుకుంటారో తెలియకుండా ఉన్నది. దానిని గురించి తగిన చర్యలు తీసుకోవాలి. స్వతంత్ర పార్టీ మానిఫెస్టో అనుసరించి అవినీతి, లంచగొండితనం అదుపులో పెట్టడానికి, పేదల హక్కులపై నిరంకుశంగా చొచ్చుకు రావడాన్ని అరికట్టడానికి, కేంద్రంలోను రాష్ట్రాలలోను స్కాన్‌డినేవియన్ దేశాలలో అనుసరించిన పద్ధతిలో లోక్‌పాలక్‌ను అంబుడ్స్ మహనీయుల పౌరుల కష్టాలను విచారించే నిమిత్తం, పరిపాలనకు సంబంధించిన అవకతవకలను విచారించే నిమిత్తం, అన్యాయం అక్రమాలు గురించి విచారించే నిమిత్తం నియమించాలని చేసుకున్న వత్తిడిని పార్టీ కొనసాగిస్తుంది. న్యాయస్థానాలతో నిమిత్తం లేకుండా, పరిపాలనా నిర్ణయాలలో జరిగే అన్యాయాలను విచారించి న్యాయం సమకూర్చేందుకు తగిన అదుపులో పెట్టుటకు లోక్‌పాల్ కృషి చేస్తుంది.'' ఈ సిద్ధాంతాన్ని యు. కె. గవర్నమెంటు అనుసరిస్తోంది. సెంటరులో పార్లమెంటరీ కమిషనర్ మోస్తరుగాను, రాష్ట్రాలలో అదేవిధంగా లెజిస్లేటివ్ కమిషనర్ల మాదిరి ఆంబడ్స్‌మన్‌ను పెట్టుకుని అవినీతిని అరికట్టాలని సూచిస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, Administrative reforms లో detailed గా చెప్పడానికి అవకాశం లేదు. ప్రత్యేకంగా నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే—Village level లోను తాలూకా లెవెలులోను జిల్లా లెవలులోను సెక్రటేరియట్ లెవలులోను ఏ changes రావాలనేది ఇందులో సూచించారు. నేను చెప్పదలచుకున్నది —స్వతంత్రం రాక పూర్వం మనకు ఒక అలవాటు ఉండేది ; మొదటినుంచి కోరికలు కోరడం. డిమాండ్లు కోరడంతోనే కాంగ్రెసు ప్రారంభమైనది, ఆవిధంగానే స్వాతంత్రం సంపాదించుకున్నాము. స్వతంత్రం వచ్చి 20 సంవత్సరాలైన మనం ఆ పద్ధతులతోనే నడుస్తున్నాము. Demands place చేసుకోడమే నేర్చుకున్నాము కాని responsibility నేర్చుకోలేదు. ఎన్ని changes తీసుకువచ్చినా లాభం లేదు. అసలులో మన thought లో change రావాలి. Character లో change రావాలి, భావలలో change రావాలి. బానిసత్వంలో మొదటినుంచి ఉండడంవల్ల demands కోరడానికే అలవాటుపడ్డాం. మన responsibility ఏమిటి, ఎంతవరకు నిర్వర్తిస్తున్నాం అనే changes రావాలి. ఆ changes మనలో రానందువల్ల ఇటువంటి reforms వల్ల ఎన్ని changes తెచ్చినా, మనలో changes రానందువల్ల, అది అంతా నిష్ప్రయోజనం అవుతోంది. చాలా కష్టం ఉన్నది, కరప్షన్ ఉన్నది. Delays అవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న set up లో అంటున్నాము. డబ్బు ఇవ్వండి. నిమిషాలలో పని అయిపోతుంది, set up అట్లాగే ఉంటుంది. పని జరిగిపోతూంటుంది. మనలో బాధ్యత లేకుండా పోయింది. ఇప్పుడు చూస్తున్నాము. ప్రతిపక్షాలవారు మాట్లాడుతున్నారు. 5 సంవత్సరాల అనుభవంలో చూపినది యేమిటంటే విమర్శ లేనిదే ప్రతిపక్షంలేదనే భావంతో ప్రతిపక్షం విమర్శించడం పనిగా పెట్టుకున్నది. విమర్శను లెక్కచేయకుండా యేదో ఒక

సమాధానం చెప్పడం ప్రభుత్వానికి అలవాటు. కాబట్టి నేను చెప్పేది యేమిటంటే ఆర్గనైజేషనులు ఉన్నాయి. లేబరు ఆర్గనైజేషనున్నాయి. యన్. జి. వో.ల ఆర్గనైజేషను ఉంది. ఆ ఆర్గనైజేషను ప్రెసిడెంటు ఉన్నాడు. అతని బాధ్యత యేమిటి? పెట్టి డిమాండ్సు కోరడమేనా? అతని డ్యూటీయేమిటి? నేను భారతదేశ పౌరుడుగా రాష్ట్రంయొక్క యన్.జి.వో.ల ప్రతినిధిగా చేయవలసిన బాధ్యత యేమిటని ప్రశ్నించుకోవాలి. ఒక ఉదాహరణకు మాత్రమే చెబుతున్నాను. ఆయన డిమాండ్సు కోరడము ఒక్కటేకాదు ఆయన బాధ్యత. ఇంకొక్కటి కూడా ఉంటుంది. యన్.జి.వో.లలో కరప్షనులేకుండా చూడడానికి కరప్టుగా ఉండినవారిపైన కేసులు పెట్టించడానికి ప్రయత్నంచేయాలి. రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేయాలి. ఎప్పుడైతే సంఘం స్థాపించుకుంటామో ఆ సంఘాల ద్వారా డిమాండ్సు కాకుండా బాధ్యత నిర్వర్తించే ప్రయత్నంచేయడం ఎప్పుడు మొదలు పెడతామో అప్పుడు దేశాన్ని ముందుకు తీసుకొనడానికి అవకాశం వస్తుంది. అంతవరకు ముందుకు రాదని నేను చెప్పదలచుకున్నాను. మనం ప్రస్తుతం ఆలోచించవలసినది అడ్మినిస్ట్రేషను రిఫార్ముసు ఉన్నవి. మన మనోభావాలలో మార్పురానంతసేపు, లెజిస్లేటర్సులోను సామాన్య ప్రజలలోనైతేనేం, మంత్రులైతేనేం, ప్రభుత్వోద్యోగులలోనైతేనేం మార్పు రానంతసేపు యెటువంటి అడ్మినిస్ట్రేషను రిఫార్ముసు తీసుకువచ్చినా నిష్ప్రయోజనం అవుతుంది. దానివల్ల లాభంలేకుండా పోతుంది. కరప్షను విషయం తీసుకుందాము. ప్రతిఒక్కరూ కరప్షను అంటున్నారు. బ్లాకుమార్కెట్టు అంటున్నారు. ప్రభుత్వమును విమర్శచేయడం కంటె మనకు యేమి బాధ్యతలేదా? మనకు తెలియకుండా యేమి జరుగుతుంది? అంతా తెలుసు. కరప్టు అయిపోయినాము. స్వతంత్రం వచ్చిన తరువాత స్వార్థం పెరిగింది. మనం స్వార్థం తగ్గించుకోవాలి.

(Interruptions from Opposition Benches.)

Sri G. C. Venkanna :—I am not speaking about anybody in particulars. I am speaking in general. We have become like that. స్వతంత్ర్యం రాకముందు మనలో ఉండిన త్యాగబుద్ధి యిప్పుడులేదు.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— కంచే చేనుమేస్తే యింక యేది దిక్కు?

శ్రీ జి. సి. వెంకన్న :— కోర్కెలు పెరిగాయి. కోర్కెలను అడగడంతో పాటు బాధ్యత యేమిటో తెలుసుకుని వాటిని నెరవేర్చడానికి తప్పక ప్రయత్నం చేయాలి.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, నేను పాయింట్సు మాత్రమే చదువుతాను. మనం క్లీన్ అండ్ గుడ్ అడ్మినిస్ట్రేషను కావాలంటున్నాము కనుక దానికిగాను తప్పని సరిగా మొట్టమొదటిలో మనకు ఉండే రూల్సు, రెగ్యులేషన్సు జి.వో.లు ప్రజలు మాట్లాడేభాషలో తెలుగులో ఉండాలనేది ప్రధాన విషయం. మనం ప్రభుత్వం పైన కంప్లయింటు చేస్తే యెవరిపైన కంప్లయింటు చేస్తున్నామో వారి దగ్గరికే దాని మీద దర్యాప్తు కోసం వెళ్తుతున్నది. అలా కాకుండా వేరే వారిచేత దర్యాప్తుచేయించి త్వరగా నెలరోజులలోపల పరిష్కారం అయ్యేటట్టుచేయాలని అడ్మినిస్ట్రేషను రిపోర్టులో ఒక భాగంగా చేర్చాలని సూచిస్తున్నాను. ఇప్పుడు అడ్మినిస్ట్రేటివు రిపోర్టులో

ఉన్నభాగం సరిపోదు. అదేవిధముగా హ్యూమను ప్రాబ్లెం యేదో యేది కాదో గమనించి పకడ్బందిగా అడ్మినిస్ట్రేషనును నడిపించాలి. ప్రతి ఉద్యోగికి ఉద్యోగం యివ్వమని చెప్పినప్పుడు క్యారెక్టరు, యాంటిసిడెంట్సును వెరిఫికేషను చేయడం పోలీసులద్వారా వెరిఫికేషను చేయించడము చాలా విచిత్రమైన పద్ధతి. అది అడ్మినిస్ట్రేషనులో లేకుండా చూడాలి. మెరిటు, యెబిలిటీ, యెఫిషియన్సీ అవి మాత్రమే చూడాలిగాని వెరిఫికేషనును మాత్రం నమ్మకూడదు. కాన్ఫిడెన్షియలు సేల్సు ఉండకూడదు. పై అధికారి క్రిందివాళ్ళను టీజు చేయడానికి పనికి వస్తుంది కాని అడ్మినిస్ట్రేషనుకు పనికిరాదు. అది తీసివేయాలి. టెంపరరీ అపాయింటుమెంట్సుకి సంబంధించినంత వరకు అడ్మినిస్ట్రేటివు రిఫార్మ్సు కమిటీ రిపోర్టు వచ్చినప్పుడు పార్లమెంటులోకూడా ఉంది. 3 సంవత్సరాలు టెంపరరీ ఉద్యోగంలో బ్రేకులేకుండా ఉంటే పర్మనెంటు చేయాలనేటటువంటిది చాలా ముఖ్యమైన విషయం. అడ్మినిస్ట్రేషను రీత్యా అది చాలా అవసరం యెప్పుడు తీసివేస్తారో రెండు నెలలకు తీసివేస్తారో ఆరు నెలలకు తీసివేస్తారో అనే మీమాంసలో ఉంటే పని చేయకుండా యెవరిని పట్టుకోవాలి, యే మినిస్టరుకి యే యం.యల్.యే ద్వారా చెప్పించాలని ధ్యాసలోనే బుద్ధి పని చేస్తుంటే అడ్మినిస్ట్రేషను మీదికి బుద్ధిపోదు. కాబట్టి మూడు సంవత్సరాలు బ్రేకు లేకుండా టెంపరరీ ఉద్యోగిని తప్పనిసరిగా పర్మనెంటు చేయాలని నేను చెబుతున్నాను. చిన్న ఉద్యోగులకు ప్రయాణంలో డెయిలీ అలవెన్సు రోజుకి 1-25 యిస్తున్నారు. అది చాలక వారు అనేక తిప్పలు పడుతున్నారు. చాలా విధాలుగా అవస్థపడుతున్నారు. దానిని రు. 2.50 లకు తక్కువలేకుండాచేస్తే పెద్ద ఖర్చు కాదు. లేకపోతే అది అడ్మినిస్ట్రేషనులో రిఫ్లెక్టు అవుతుంది. కాబట్టి ఆ విధముగా పెంచాలని కోరుతున్నాను. అన్నింటికంటె ముఖ్యమైన విషయం గ్రామలెవలులో రెడ్డి కరణాలు పటేలు పట్వారీలను తొలగించి అడ్మినిస్ట్రేషనులో చెప్పినట్లు ఉండాలి. ప్రమోషనుకూడా అవసరం. బ్లాకు లెవెలు, తాలూకా లెవెలు రెండు అవసరం. తాలూకా ఆఫీసు సిబ్బందిని బ్లాకుకు మార్చాలి. జిల్లా లెవెలుకి వచ్చినప్పుడు జిల్లాలో జిల్లా పరిషత్తు, కలెక్టరేటు, రెండు అనవసరం. ఒకటే ఉండాలి. కలెక్టరు I. A. S. Officer దానిని మ్యానేజి చేయాలి. లేకపోతే Dual role వస్తుంది. సోషలు వెల్ఫేరు చూస్తున్నప్పుడు కలెక్టరుకు డిస్ట్రిక్టు సోషలు వెల్ఫేరు ఆఫీసరుగా కోఆర్డినేషను లేకుండా పోతున్నది. కాబట్టి జిల్లా లెవలు వచ్చే సరికి తప్పని సరిగా జిల్లా పరిషత్తులు ఉంచండి, తప్పకుండా పంచాయితి సంస్థలలో నమ్మకం ఉంది కాబట్టి జిల్లా పరిషత్తును ఉంచి I. A. S. Officer ను వేసి dual role లేకుండాచేసి దొంతర్లుగా ఉన్న డిప్యూటీ కలెక్టర్లును తీసేయాలి రెవిన్యూబోర్డును తీసివేయాలి, పైకి వచ్చేసరికి డైరెక్టరేటులు తగ్గించి హెడ్సును Ex-Officio శక్రటేరీలనుగా ఉపయోగించి ఆ మేరకు అమలు జరిపితే చాలా బాగుంటుంది. అది లేకుండా లేనిపోని చిక్కులు తీసుకొని తెచ్చిపెడితే అది లాభం కాదు. On the spot decision తీసుకొనడానికి తహసిల్దారుకు అధికారం యెందుకు యివ్వకూడదు ? పట్టాలు అసైనుమెంటు విషయంలో తహసిల్దారుకు అధికారం యిస్తే అతడు యెన్క్వెయిరీచేసి అది బంజరు భూమిగా ఉందా లేదా పేదవారికి యివ్వవచ్చునా లేదా అనే డిసిషను అక్కడే తీసుకొనడానికి వీలుగా ఉంటుంది. P. W. D. Workshops లో జీపులను అక్కడే రిపేయిరు చేస్తూ ఉంటారు. ఒక జీపు రిపెయిరుకి 8 వేలు అవుతుందని

తెలిసింది. క్రొత్త జీపును కొంటే యెంత అవుతుందో అర్థం కావడం లేదు. రూల్సు అన్నీ on the spot decision తీసుకొనేటట్లు మార్చాలి. కాంపెన్సేషన్ ఉంది. మంత్రిగారు ఒక ఆఫీసరునువేసి తప్పని సరిగా యిమీడియటు డెసిషను యిచ్చేటట్లుగా రూల్సు మార్చాలి. ఆ విధముగా ఉంటే యెఫిషియంటు, కీ అండ్ క్లీన్ అడ్మినిస్ట్రేషను అనిపించుకుంటుంది. కరప్షన్ పైనుంచి నానఫీషియల్సు, ఆఫీషియల్సు ఆలోచనచేసుకుని చాలమంది కరప్షను పోగొట్టడానికి ప్రయత్నంచేయాలి. టాపున బాగా ఉంటే క్రింది లెవెలులో కూడా బాగా ఉంటుంది. ఈ సూచనలను ప్రభుత్వం అమలు పరచవలసినదిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్):—అధ్యక్షా, స్వాతంత్ర్యమువచ్చిన తరువాత మన ప్రభుత్వ పరిపాలనదృష్టిలో మార్పువచ్చినది. Welfare State అనుకొన్నారు. కాని administrative set up కాని, ప్రొసీజరుకాని, రూల్సుకాని బ్రిటిష్‌వారి హయాములో ఏమివున్నవో అవే చాలవరకు ఈ రోజున మన ప్రభుత్వములో నడుస్తున్నవి. ఆ ప్రభుత్వముయొక్క ముఖ్యమైనపని law and order maintain చేయడము Revenue collections; కాని ఇప్పటి ప్రభుత్వాల దృష్టిలో చాల మార్పు వచ్చినది. మనదేశములో decentralisation of power కావాలని జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులను, పంచాయతీ కమిటీలను స్థాపించుకొని వాటికి ఎక్కువ అధికారాలను ఇచ్చుకొన్నాము. Decentralisation అయిన తరువాతకూడ మన ఆఫీసర్సు చాలమంది యిచ్చిన అధికారాలను సరిగా వినియోగించకుండా delay చేస్తూ decision తీసుకొనడము లేదు. Decision తీసుకుంటే responsibility వుంటుందని decision అసలు తీసుకోకపోతే ఉద్యోగములో వున్నపుడుగాని, retire అయిన తర్వాతగాని ఎప్పుడు responsibility fix కాదు. పనిచేయకపోతే ఎవ్వరూ అడగరు. పనిచేస్తే అడుగుతారు అనేదృష్టితో పోతున్నది. తప్పుచేయడమేకాకుండా. పనిచేయకపోతేకూడ ఆ responsibility ని కూడ పెడితే బాగుంటుంది. తహశీల్దారు పనిచేసి అధికారమువుంటే, దానికి ఏదో పాయింటు పెట్టి కలెక్టరుకు పంపించడము, కలెక్టరుకు సర్వాధికారాలున్నాకూడ అయనకూడ ఏదోఒక పాయింటుతీసి, రెవెన్యూబోర్డుపైన responsibility త్రోసేయడానికి అనవసరముగా అక్కడకు పంపించడము జరుగుతూవుంటాయి. సర్వే డివిజన్ వారికి ఒక target ఇచ్చారు. సంవత్సరానికి 100 లేక 200 చెరువులు సర్వేచేయాలనే ఒక target ఇచ్చారు. ఏ 200 చెరువులో survey చేసి పైకిపంపిస్తారు. అందులో ఏ 20 లేక 25 చెరువులో పూర్తిగా సర్వేఅయివుంటాయి మిగతావన్నీ formal గా target achieve చేశామని చెప్పేదానికి పంపుతారు. దానిలో 90% return అయివస్తాయి. వాటిని తరువాత సంవత్సరములో target లోకి తీసుకుని పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తారు. జహీరాబాదులో ఒక చెరువు వుంది. సూపరింటెండింగ్ ఇంజనీరుకు sanction చేయడానికి పవరు వుంటే దానిలో ఇంకొక రు. 200 లు ఎక్కువచేసి చీఫ్ ఇంజనీరుకు పంపిస్తే responsibility తనకువుండదని అక్కడకు పంపించేశారు. చీఫ్ ఇంజనీరు వారంరోజులు వుంచుకొని దీనిలో రు. 200 తక్కువచేయాలి: తక్కువచేసి సూపరింటెండింగు ఇంజనీరునే sanction చేయాలని ఇక్కడకు పంపించారు. మళ్ళీ S.E.,C.E. కి పంపిస్తే sanction చేయడానికి పవరు ఇవ్వబడినది.

నీవే చేయవచ్చును, అని వాపసుచేయబడింది. ఈ విధంగా responsibility ని avoid చేయడానికి ఒకరినుంచి మరొకరికి పంపించే ప్రయత్నముచేస్తారు. అందువల్ల ఇటువంటి పద్ధతిని అరికట్టాలని మనవిచేస్తున్నాను. Decentralisation of power క్రింద వున్న డిపార్టుమెంట్సులో చేయబడింది. సెక్రటేరియటు లెవెల్ చేయబడలేదు. సెక్రటేరియటుకు ఇంకా ఎక్కువ పవర్సు తీసుకోవాలనే ధోరణి కన్పిస్తున్నది. విలేజిలెవెల్‌లో మాలీపటేలు పోస్టు తీసివేయవచ్చు. తాలూకాలెవెల్‌లో తహశీల్దారుకు బాధ్యత తగ్గిపోయినది. కలెక్టరు డిప్యూటీ కలెక్టరు, తహశీల్దారు ఆపేరుమార్చి బ్లాకులను తాలూకాలుగాచేసి, కొత్తపేర్లు, కొత్తపోస్టులు వస్తే ఒకవిధమైన మార్పు వచ్చినట్లు ప్రజలకు కన్పిస్తుంది. డెప్యూటీ కలెక్టరు పోస్టు అనవసరము. రెవెన్యూ బోర్డును abolish చేయాలనే suggestion వుంది. దానిబదులు ఇంకొక Head of Department ను ఆపద్ధతిలో పెట్టాలనే suggestion ఏదయితేవుందో అది అనవసరం. ఎన్ని stages తక్కువవుంటే అంతబాగుంటుంది. రెవెన్యూబోర్డును తీసివేసి ఆస్థానములో ఇంకొక డిపార్టుమెంటును constitute చేస్తే ఇంకొక stage ఎక్కువ అవుతుంది.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి):—అధ్యక్షా, నాకు టైము ఎంతఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—5 నిమిషాలు.

శ్రీ బి. నరసింహారెడ్డి:—అధ్యక్షా, మాపార్టీ అభిప్రాయాలు వెల్లడికాలేదు. నాగిరెడ్డిగారు మాట్లాడుతామన్నారు.

Sri T. Nagi Reddy: —Let him be given 15 minutes. Otherwise, you may give, Sir, 10 minutes each to the two Members and you may strike out one from the three. Let me also tell you Sir, the whole of yesterday in both times the party got only 5 minutes. The Party which is disciplined in giving names should not be axed like this. Discipline should not mean an axe on us. The suffering is ours for being disciplined.

శ్రీ బి. నరసింహారెడ్డి:—అధ్యక్షా, ఈ కమిటీలు, ఈ రిపోర్టులవల్ల administration బాగుపడదు. Welfare State అనే ఆశయమును నెరవేర్చే క్రమంలో ఈ administration తనపాత్రను నిర్వహించగలదని చెప్పడములేదు ఇలాంటి కమిటీలవల్ల. ఇలాంటి రిపోర్టులవల్ల ఆశయము సాధించడం, administration బాగుపడదని, ఆశయమును సాధించడానికి వేరుగాపోవాలని స్పష్టముగా చెబుతున్నారు. ఇంతకుముందు కమిటీలు వేస్తే ఆకమిటీ సూచనలు అమలుజరిపినా ఉపయోగములేదని ఈ రిపోర్టులోనే స్పష్టముగాచెప్పారు. అందులో ప్రధానమైనది public relations. Public relations విషయములో పూర్తిగా administration విఫలమయినది. Public Relations Officer, public relations ను పెంచుకోడానికి కాకుండా పబ్లిసిటీ ఆఫీసరుగా పనిచేస్తున్నారు అనేది దీనిలో స్పష్టముగా చెప్పడం జరిగింది. corruption రోజురోజుకు పెరుగుతున్నది. Administration బాగుపడ్డముకాని, అందులో ఆ మూలాగ్రమైన మార్పు రావడముగాని, శ్రేయోరాజ్యము, ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పడ్డము అనేది ఈ కమిటీలవల్ల కాదు. ఈనాడు వున్న పాలకవర్గ పార్టీ

ఏవర్గానికి ప్రాతినిధ్యము వహిస్తుంది. ఏవిధానాలు చేపడుతుంది అనేదానిపైన ఈ administration బాగుపడ్డము ఆధారపడివుంది. 20 సంవత్సరాల పరిపాలన తరువాత administration ఏ స్థితికి తీసుకునిరాబడినది అనేది చూసినప్పుడు మైనారిటీగా వున్న గుత్తపెట్టుబడిదారి వర్గం మొత్తము దేశవ్యవస్థలో one percent పెట్టుబడి control చేసేది ఇప్పుడు 62% పైన control చేస్తున్నది. 75 కుటుంబాలు 65% capital లో హెచ్చుగా control చేస్తున్నది. ఈనాడు భూములున్న వారిలో 10% భూస్వాములు 56% భూమిపైన పెత్తనము చేస్తున్నారు. నిరుద్యోగాన్ని, కరువుకాటకాన్ని మనం అనుభవిస్తున్నాము. ఇది సామాజిక స్థితి. మైనారిటి వర్గంపై భూస్వాములు. గుత్తాధిపత్యం వహించటానికి ఈ ఎడ్మినిస్ట్రేషన్ పాత్ర వహించింది. దానికి కారణం ఏమిటంటే ఈనాడు పరిపాలనచేస్తున్న కాంగ్రెస్ పార్టి పెట్టుబడిదారీ వర్గానికి, భూసామ్య వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ తాము మెజారిటీతో పాస్‌చేసిన చట్టాలను అమలుచేసే పనిముట్లుగా ఎడ్మినిస్ట్రేషన్ ఉపయోగపడది. ఇటువంటి సంస్కరణలు, ఇటువంటి రిపోర్టులు కళ్ళనీళ్లు తుడవటానికి తప్ప, ప్రజలను వంచించటానికి తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. అసలు ఎడ్మినిస్ట్రేషన్ అనేది బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వారసత్వంగా వచ్చింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు రెండు లక్షణాలుఉండేవి. నిరంకుశాధికారం, అవినీతి. ఈ రెంటిని కూడా కాంగ్రెసువారు వారసత్వంగా పొంది, పరాన్నభుక్కులకు ప్రాతినిధ్యంవహిస్తూ అవినీతిని ప్రకాసింపచేస్తూ బజారున పడుతూవుంటే తమ పార్టీలోని అవినీ, కుళ్లు కంపుకు పాలకపార్టిలోనయింది. ఆ కుళ్లు ఎంత అసహ్యంగా కంపు కొడుతున్నదంటే ఆఅవినీతికుళ్లుడబ్బాను తలుపువేసి సీలువేసినా తన్నుకొని కుళ్లుకంపుబైటకు వస్తున్నది. సంజీవరెడ్డిగారు, కామరాజనాడార్‌గారు తాము పదవులనుండి దిగిపోతే పోతుందన్నా మరోప్రక్క నిర్బంధ శిబిరాలు స్థాపించండం ఆ పాలకపార్టి వారే నేర్పుతున్నారు. మండల కాంగ్రెసు అధ్యక్షుడు తుపాకులతో 15 రోజులు దాడిచేస్తే అతన్ని పోలీసు సబ్ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేయగలడా? మరి అరెస్టు చేయాలని చట్టంలోవున్నా ఆ చట్టానికి విలువ ఏమి వుంటుంది? పాలకవర్గానికి నాయకులుగావుండి కంట్రాక్టర్లయి సిమెంటు బొక్కటం, తారు త్రాగటం, పంకర నములటం వారు యథేచ్ఛగా చేస్తుంటే కట్టిన ప్రాజెక్టులు సంవత్సరంలోనే కొటుకుపోతున్నాయి. దీనివల్ల అవినీతి అనేది పాలకవర్గంలో ఎంత విశృంఖలంగా విజృంభించిందో మనకు అర్థమవుతుంది. పాలక వర్గమే అలా వున్నప్పుడు ఇటి ఈ కమిటీలు, ఈ రిపోర్ట్లు ఎందుకూ కొరకాకుండా ప్రజలను వంచించటానికి మాత్రమే ఉపయోగపడతాయని వేరే చెప్పవలసిన పనిలేదు. ఈనాడు ఏ పార్టి పాలకవర్గ బాధ్యత వహిస్తున్నదో దానికి సేవచేసే ఎడ్మినిస్ట్రేషన్ మాత్రమే వుంది. జిల్లా పరిషత్తులు, సమితులు చూసినా లక్షజనాభాగల్గిన ఒక గ్రామ ఒక పట్టణ భవిష్యత్తు 35 మంది చేతుల్లో వుండెట్లు వారిసంగరిని బందిపోటు శిబిరాల్లో బంధించి తారుమారుచేసే పరిస్థితులు కల్గించేవిధంగా మన చట్టాలు వున్నాయి. ఆ పనులు చేసేది కూడా పాలకవర్గానికి చెందిన భూస్వాములు, పెట్టుబడిదార్లు, గుత్తాధి కారులు, కరప్షన్‌ను పెంచి, పోషించి, ప్రకాసింపచేసే విధంగా చటాలుచేసి, మెజారిటీలో పాస్ చేయించుకొని చివరకు ఈ అవినీతి కుళ్లుకంపు బజారున పడుతుంటే

కాదనలేక తమకు సంబంధంలేనట్లుగా సానుభూతి చూపించటానికి ప్రయత్నిస్తున్నట్లు అప్పుడప్పుడు ఇలాటి కమిటీలు వేస్తారు. భూస్వామ్య వర్గాలు, పెట్టుబడిదారీ వర్గాలు ఆధిపత్యం వహించి మొత్తం ఎడ్మినిస్ట్రేషన్ అంతా తమ చేతుల్లో పెట్టుకొని, తమ ప్రయోజనాలు సాధించుకొన్న తరువాత ఎన్నికమిటీలు వేసినా, ఎన్ని రిపోర్టులు వచ్చినా ఏమీ ప్రయోజనం వుండదు. ఈ రిపోర్టు కనీసం రాడికల్ ఛేంజెస్ చూపిస్తుందా అంటే అదీ కన్పించలేదు. లంచగొండితనం గురించి వారే చెప్పారు. Inspite of all this, there prevails a feeling that the present administrative machinery is not adequate for the realisation of the ideals of a welfare state........

(The bell was rung)

మరొకటి, పబ్లిక్ రిలేషన్ ప్రాణప్రదమైనదని చెప్పారు. పబ్లిక్ రిలేషన్ అంటే దానికో అర్థంవుంది. ప్రజలు పాల్గొననిది ప్రజాస్వామ్యం కాదు. పబ్లిక్ రిలేషన్స్‌ను స్ట్రెంగ్థెన్ చేయటానికి మీ సూచనలు ఏమున్నాయంటే.... .......

శ్రీ కె. లక్ష్మీనరశింహారావు (జగిత్యాల్) :—అధ్యక్షా, 15 రోజులనుండి జరుగుతున్న ఈ సమావేశంలో ప్రసంగించటానికి నాలుగైదుసార్లు ప్రయత్నించినా ఇప్పటికి సమయం దొరికినా తమరు 5 నిమిషాలే సమయం అంటే మా భావాలు ఎలా తెలియపర్చాలో అర్థంకావటంలేదు. దీనికేదైనా ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఇంకా చీఫ్‌విప్ ఏర్పాటుకాలేదు కనుక ఈ విధంగా జరుగుతున్నది. వారు ఏర్పాటయ్యాక పేర్లు ఇస్తారు.

శ్రీ కె. లక్ష్మీనరశింహారావు :—ఈనాడు దేశంలో కొట్టవచ్చేట్లు కన్పించేది కరప్షన్, నెపొటిజం, డిలేస్, ఇరెగ్యులారిటీస్, ఇనెఫిషియన్సీ, ఏ కమిటీచేసినా ఏ రిపోర్టు వచ్చినా వీటిని ఎలా దూరంచేయాలో ఆలోచిస్తే తప్ప లేకపోతే ఏమీ ప్రయోజనం వుండదని మనవిచేస్తున్నాను. ఈ ఎడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ రిపోర్టులో అందుకు అవకాశాలు వున్నాయా అంటే అంత ఆశాజనకంగా కన్పించటం లేదు. విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావటానికి అటు ప్రభుత్వం నేటి సమాజం సిద్ధంగా వున్నట్లు కన్పించలేదు ఇంటిగ్రిటీ ఇన్ మినిస్టర్స్ అండ్ లెజిస్లేటర్స్ ఈజ్ మోర్ ఎసెన్షియల్ అన్నది లోపించటం ముఖ్యకారణంగా కన్పిస్తోంది. కరప్షన్ పొగొట్టే విధానం ఈ రిపోర్టులో సమగ్రంగా సూచించబడలేదు లంచగొండితనాన్ని దర్యాప్తు చేసేవారే కరప్షన్ చేస్తున్నప్పుడు దీన్ని అరికడతామని చెప్పటం అంత ఆశాజనకంగా కన్పించడంలేదు. ఎక్సైజ్, ప్రొహిబిషన్, రిజిస్ట్రేషన్, పర్మిట్స్ ఇచ్చే డిపార్టుమెంటులలో ఇది చాలా పెచ్చు పెరిగిపోతున్నది. కొన్నికొన్ని డిపార్టుమెంటులలో పైసలు ఇస్తే కాని ఫర్మానాలు జారీచేయరు. కరప్షన్ చేసినవారు పట్టుబడినప్పుడు ఎవరూ వారికి సహాయపడకుండా వారిని కఠినంగా శిక్షించినప్పుడే ఈ కరప్షన్ దూరం కావటానికి అవకాశం వుందని మనవిచేస్తున్నాను. కాని ఈనాడు మన సమాజంలో అది ఏమీ కన్పించడంలేదు. అదీగాక మన ఉద్యోగులకు సరిగా జీతాలు యివ్వనికారణంచేత, వారు corrupt గా ఉండి వారు సరిగా పనిచేయలేదు అనేదికూడా బాధాకరమైన విషయం. కనీసం 5 వందల

రూపాయిల లోపు జీతం ఉన్నవాళ్ళందరికీకూడా, ఎప్పటికప్పుడు ఆలోచించి, D. A. ఏది అయితే raise చేస్తూ ఉంటారు, 2 వేల రూపాయిలు ఉన్నవారికికూడా ఏర్పాటు చేయకుండా, 500 రూపాయిలు ఉన్నవారికే ఎక్కువచేస్తే బాగాఉంటుంది. దానివల్ల కొంత ఉపయోగం కలుగుతుంది. కాని మీరు D. A. ఇస్తున్నప్పుడు 500 రూపాయిలతోపాటు 1000, 2000 రూపాయిలవారికూడా ఇస్తూంటే, వారికి సంతృప్తి దూరం అయ్యే అవకాశం ఉంది. అట్లాగే delays and irregularities మనం ఈనాడు ప్రతి office లో చూస్తున్నాం. ఇప్పుడు 50 B. కారవాయిలు ఏమిటి? 47 ఏమిటి? ఈ Tenancy Acts అన్నీ ఏవి అయితే ఉన్నాయో। ఇవి సంవత్సరాల పర్యంతం గడుస్తున్నాయి. అట్లాగే fag end of the year లో ఖర్చు చేసేందుకు రద్దు చేస్తూ ఉంటారు. నిన్న R, J. R office కు పోయినాను. వారంతాకూడా తలుపులువేసుకొని కూర్చుని ఉన్నారు జనం అంతా మూగివున్నారు. Housing Loans distribution చేసేందుకు 31st నాడు 12 గంటలకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అంటే మరి ఏదిఅయినా రాజ్యం ఉన్నదా లేదా అన్నది ఆలోచించుకోవాలి. ఈ Expenditure అంతా జాగ్రత్తగా Book అవుతుందా, దానిలో ఎంత దుబారా అవుతోంది, ఎంత corruption కు వీలుంది అనేదికూడా ఆలోచించవలసిన అవసరం వుంది. అందుకొరకు ఈ fag end of the year లో డబ్బు ఖర్చుచేసే Offiicer మీద చర్య తీసుకోకుండా ఉంటే, ఇది ఇట్లాగే సాగిపోతూ ఉంటుందని మనని చేస్తున్నాను. ఇక R. D. O. office ఒకటి ఉంది. ఇది ఒక un-necessary office. వాళ్ళకి Election work, land acqusition మాత్రమే అప్పగిస్తే అది Tahsil office నుంచి Collector office కు పోయేందుకు ఎంతో delay అయ్యేందుకు వీలు ఉందని మనవి చేస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती: अध्यक्ष महोदय। यह कमेटी १९६४ में निर्माण हुओ थी। उस समय यह कहा गया था कि ६ महीने मे यह अपनी रिपोर्ट पेश करेगी। लेकिन अैसा नही हुआ। इस रिपोर्ट पर ३१ अकटोबर १९६५ को दस्तखत हुअे हैं। और अब १९६७ में यह रिपोर्ट पेश की जा रही है। सरकार की कथनी और करनी में कितना जबरदस्त अंतर है उसका यह छोटा सा परिमाण है। हमारा देश जो इतने बरसों तक गुलाम रहा साम्राज्य वादी सामंत वादी प्रणाली प्रशासन मे हम लोगों को मिली है एक जनतांत्रिक देश में प्रशासन की जो, प्रणाली होनी चाहिये वह हम २० वर्ष में भी नही बना सके। इसके कारण हमारे प्रशासन में एक ढीलापन आ गया है एक दुर्व्यवस्था चल रही है। आप योजनाओं की पूर्ति को लीजिये। हमारे पास पंचवर्षीय योजना को देखें तो आपको मालूम होगा कि उसमें वही सडे गले आंकडे हैं। सरकार ने [illegible] था उसकी वह पूर्ति नहीं कर सकी। अधिक अन्न उपजाने की बात की जाती है। [illegible] प्रचार के लिये जो सामग्री प्रकाशित की जाती है वह अंग्रेजी में होती है। "और हम जानते हैं कि हमारा काश्तकार अंग्रजी नही समझ सकता। नतीजा यह होता है कि खेतों में तो अधिक अन्न नहीं पैदा होता बल्कि सडकों पर, हैदराबाद नगर मे, और रेल्वे स्टेशनों पर जो पोस्टर्स लगते है उनमें जरूर अधिक अन्न पैदा होता है। जो कानून बनाअे जाते है उनका पालन बरावर नहीं होता। इसका सब से बडा कारण मैं यह समझता हूं कि हमारा प्रशासन अंग्रेजी माध्यम से चल रहा है। जन संपर्क विभाग भी इसी कारण अच्छी तरह से काम नहीं कर सकता। जन संपर्क तब तब ठीक ढंग से काम नहीं कर सकता तब तक कि आप के प्रशासन का माध्यम एक अैसी भाषा रहे जिसको जनता जानती न हो आप अंग्रेजी मे "आंध्र प्रदेश" जनरल निकालते है। और साथ ही एकानमी और कम

खर्च की बात भी करते हैं। मै समझता हूं कि यह भी एक फुजूल चीज है जिस का कोअी प्रयोजन नहीं है। इसमें इने गिने लोगों के काम की बातें होती हैं। जनता के काम की बातें कुछ भी नहीं होतीं। इसको फौरन बन्द करदेना चाहिये। इसमे खर्च में भी बचत होगी। जब आप जन संपर्क की बात करते हैं तो वास्तव मे जन संपर्क होना चाहिये।

अध्यक्ष महोदय। इस रिपोर्ट में पृष्ठ १८ पर एक बडी आपत्तिजनक बात कही गई है। वह यह है कि

to selcet almost top most officials for the posts of Secretaries by making each Secretary responible not only with policy making but also with the implementaion and overall performances of the Departments in his portfolio.

मै समझता हूं कि सचीव पर नीति निर्माण की बाध्यता डालना चाहते हैं वह गलत चीज है। श्री वी. बी. राजू जो यहां मंत्री भी हैं और इस कमेटी के सदस्य भी थे मैं चाहूं कि वह इसपर विचार करें। शायद गलत फहमी में यह बात आगई हो। क्योंकि राजनीतिक दलों का काम नीति निर्माण का है। इस से हट कर यह काम सेक्रेटरीज को सोंप देना, यह नौकर शाही पर निर्भर रहना है। इस से इस बात का भी पता चलता है कि आप नौकर शाही पर कितना निर्भर रहते हैं।...........

श्री वी. बी. राजू: जिम्मेदारी आखिर किसी न किसी पर डालना ही चाहिये। Accountablity किसी न किसी पर होना ही चाहिये। एडमिनिस्ट्रेशन में for commission and omission की जिम्मेदारी आखिर कहां हो सकती है। वह head of the department पर होना या सेक्रटरी पर होना या मिनिस्टर पर होना। कोन हो।

श्री बदरीविशाल पित्ती: मै नीति निर्माण की बात कर रहा हूं।

श्री वी. बी. राजू: उसका जिकर ही नहीं है। नीति निर्माण तो पोलिटिकल पारटी की जिम्मेदारी है। केबीनेट और मिनिस्टरी की जिम्मेदारी है।

श्री बदरीविशाल पित्ती: पृष्ठ १८ पर जो है अध्यक्ष महोदय उसे मैं ने आपके सामने पढकर सुनाया। बजेट के बारे मे नौकर शाही पर निर्भर रहने के कारण मैं समझता हूं कि कई मंत्रियों को यह भी नहीं मालूम होता कि बजेट में उनके विभाग के लिये कितना रुपया रखा गया है और उनको क्या करना है। यह गैर जानकारी की बात है। प्रशासन रिपोर्ट में इस बात का भी जिकर होना चाहिये था।

पोलिस को प्रशासन का एक महत्वपूर्ण अंग है उसके संबन्धमें एस रिपोर्ट में एक शब्द भी मेरी नजर से नहीं गुजरा। पोलिस और जनता में जो रिशता होता है वह इतना बिगड गया है कि साधारण आदमी पोलिस को जो समझता है वह तो है ही लेकिन पोलिस वाले को बच्चा बच्चा खटमल कहकर पुकारता है। इस से पोलिस के प्रति जनता जो घृणा और नफरत की भावना है उसका अंदाजा होता है। पोलिस जनता की रक्षा करने का एक विभाग है लेकिन जनता पोलिस को रक्षक की बजाये भक्षक समझती है। इसी रिशते के बारे में एक छोटी सी बात कहूंगा। इसी पोलिस की दुर्व्यवस्था के कारण हाफिज

महम्मद इबराहीम साहब जो केन्द्र के मंत्री थे उनकी टांग टूट गई। वह हैदराबाद ही की घटना है। प्रधान मंत्री की मोटर पीछे से आरही थी ओर हमारी पोलिस को अंग्रजों के जमाने में यह ट्रेनिंग शिक्षा दी गई है कि कोअी बडा अफसर की मोटर आरही हो तो छोटे अफसर की मोटर को रास्ते से हटा देना चाहिय। इस प्रकार पोलिस में एक सीढी बद इंतेजामी है। इस रिपोर्ट में इस संबन्ध में भी विस्तार से लिखा जाना चाहिये था। इसी तरह से पोलिस का आचार बना हुआ है वह भी गुलामी के दिनों का है। इसके कारण हम रोज पढते हैं कि देश में यहां लाठी चली वहां गोली चली। हमारे देश में जितनी आसानी से लाठी गोली चलती है किसी भी सभ्य देश मे नहीं चलती होगी। यह सब गुलामी के जमाने की बाते हैं। यदि रिपोर्ट मे इसका भी जिकर होता तो अच्छा होता। कमसे कम भविष्य में इसको घ्यान में रखना चाहिये। हमारे देश की गरीब भूकी और नेहत्ती जनता पर कभी भी गोली लाठी नही चलनी चाहिये।

यह शासन सभा एक तरह से जनता का मंदिर है। जिस में हर आदमी को आने की और अपनी बात कहने को खुली छट होनी चाहिये। लेकिन हम देखते है कि विधान सभा का अधिवेशन शुरू होते ही पोलिस यहां जमाव का कानून लागू करदेती है। इसकी वजह से जनता को अैसा मालूम होता है कि यहां उनके प्रतिनिधि नहीं बैठे हैं बल्कि उनपर हुकूमत करने वाले लोग यहां आकर बैठे है और नहीं मालूम वह अंदर बैठकर क्या क्या कर ले रहे हैं। श्री नागी रेड्डी जो इस सभा के एक सदस्य हैं वे मुझसे कह रहे थे कि करनूल शासन सभा में यह व्यवस्था थी कि वहां सभा के बाहेर लाउड स्पीकर खुले तौर पर दिया जाता था जिससे जनता बिधान सभा में क्या हो रहा है सुन सकती थी। यह अध्यक्ष महोदय, इस लिये जरूरी है कि जनता में पारटी सेंस पैदा करने और हमारे प्रशासन को बहतर बनाने में यह उपयोगी हो सकता है।

जैल प्रशासन के विषय में इस रिपोर्ट में कुछ नहीं कहा गया है। यह एक दूसरी बात है कि आजादी के बाद भी हमको वहां जाना पडता है या हम वहां लेजाये जाते हैं। जैल मे हर जगह लिखा होता है "सत्य मेव जयते"। लेकिन इस बात का जितना उल्लंघन जैलों में होता है शायद वह किसी और विभाग में न होती हो।

न्याय व्यवस्था में एक्जिक्युट्यु मेजिसट्रेट्स को अजीब तरह का अधिकार मिला है। दफे ११०, १५४, १०७ के तहत वह केवल पोलिस के हुकूम पर या पोलिस के इशारे पर किसी भी आदमी को अंदर भेज देते हैं। एक्जिक्युट्यु मेजिसट्रेट्स प्रशासन का एक अंग है वह न्याय का अंग नहीं है। उनको यह अधिकार नहीं होना चाहिये। मैं यह मांग करता हूं।

आडिट के संबंध में अध्यक्ष महोदय रिपोर्ट में यह कहा गया है कि ३० करोड रुपये का संकोषजनक हिसाब नहीं मिला है। मैं यह चाहूंगा कि आडिट रिपोर्ट जल्द से जल्द और समय पर मिला करे।

तैकनीकी लोगों के संबन्ध में यह कहना है कि हासपिटल में जो सब से बडा या सब से सीनियर डाकटर होता है उसको सूपरिनटेनडेंट बना दिया जाता है। वह दवाखाने में दवाये ठीक तौर पर दी जारही है या नही, डाक्टर ठीक तौर पर काम कर रहे है या नहीं इन बातो को वह नहीं देखते। इनगे उनकी कोअी दिलचस्पी नहीं रहती। उन्हें

दिलचस्पी रहती है बैडशीट्स के टेनडर से, तरकारी के टेनडर से। एडमिनिस्ट्रशन रिपोर्ट में इस बात को छुवा तक नही गया है। इस बारे मे निश्चित और ठोस कदम उठाना चाहिये।

శ్రీ వి. పాలవిల్లి.— అధ్యక్షా, 20సంవత్సరాల అవిచ్ఛిన్న అసంతృప్తి పరిపాలన అనంతరం ప్రభుత్వంవారు ఈ పరిపాలనా సంస్కరణలు చెయ్యాలనే ఒక ఆలోచన గలగడం ఎంతో ప్రశంశనీయం అని చెప్పక తప్పదు. ఇప్పటికైనాసరే ఈ దేశంలో జరుగుతున్నటువంటి పరిపాలనా విధానంలో లోపంవుందని అంగీకరించినట్లుగా దీన్ని బట్టి భావించవలసివుంటుంది. పరిపాలనా సంస్కరణలు—వున్న దోషాలను తొలగించడానికి బదులు మరికొన్ని కొత్త దోషాలను తీసుకువచ్చేవిగాను, జాప్యాన్ని మరింత బలపరిచేవిగాను నైపుణ్యాన్ని తగ్గించేవిగాను యింకా ఎక్కువగా పొదుపు చేసుకొనుటకుబదులు మరింత ఎక్కువ డబ్బు ఖర్చుచెయ్యడానికి దోహదం చేస్తాయని అభిప్రాయపడుతున్నాను. Secret riat ను తీసుకుంటే పరిపాలనా సంస్కరణలలో 'The lower level posts should be reduced according to the Reforms Commitee and the Officers posts should be increased proporti nately' అని చెప్పారు. ఇది ఏరకంగా కనిపిస్తోంది అంటే— పరిపాలనా సంస్కరణల పేరు పెట్టి కొంతమందికి కేశసంస్కారం చెయ్యడానికి తలపెట్టినట్లుగా కనబడుతోంది. కొన్ని ఉన్నతమైనటువంటి postsను పెంచడానికి ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లుగా మనకు తెలుస్తోంది. దీనివల్ల efficiency దెబ్బతింటుందనిమాత్రం ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఇప్పుడున్నటువంటి Status quo maintain చేస్తే అధనంగా వున్నటువంటి ఉన్నతోద్యోగులు ఉన్నారు. ఒక్కొక్క Department లో యిద్దరు ముగ్గురు Joint-Secretaries, Additional Secreiaries వున్నారు. 1/3 తగ్గించినట్లయితే అది చాలా బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. పరిపాలనా నివేదిక ఎట్లా వుంది అంటే The report is bad because it shelters the gazetted officers as against the N.G, Os.ఈ విషయం పరిపాలనా నివేదిక చూస్తే బోధ పడుతుంది. ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసి వుంది. ముఖ్యంగా Executive authourty అయిన Tahasildar, R. D. O. కు Collector కు Judiciary powers తీసివేయాలని నేను సూచిస్తున్నాను. Separte గా Judicial courts వున్నాయి. వాటి అధికారం Tenancy మీదగాని యిచ్చినట్లయితే తొందరగా న్యాయం జరగడానికి పరిష్కారం అవడానికి అవకాశం ఉండదు. చాలా ముఖ్యంగా ప్రజలకు యిబ్బంది కలుగుతుంది. తహసీల్దారుకు Tenancy petition file చేసినట్లయితే దానికి No. యివ్వడానికి చాలాకాలం పడుతుంది. ఏమయ్యా అంటే Election అంటున్నాడు. ఈ రకంగా వారికి ఉన్నటువంటి సాధక బాధకాలమబట్టి చూసినట్లయితే Judiciary powers ను తప్పించి వేరే separate court కోర్టుకు యివ్వాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. పెద్దమొత్తాల ఖర్చులను తినివేస్తున్నటువంటి Boards అంటే Revenue Board కాకుండా Road Transport Board, Irrigation Board Electricity Board ఈరకంగా అనవసరంగా కొత్త Boards సృష్టించి కొంతమందిని feed చెయ్యడానికి ప్రభుత్వం తలపెట్టినట్లుగా కనిపిస్తోంది కాబట్టి వాటిని అనవసరపు ఖర్చులని భావించి రద్దు చెయ్యాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. పరిపాలనా సంస్కరణలదృష్ట్యా వికేంద్రీకరణ తంతుప్రకారం జిల్లాపరిషత్తులు, పంచాయితీ

సమితులు ఏర్పాటు చేసుకున్నాం. జాప్యాలు తొలగించుటకు చెయ్యబడినవి మరిజాప్యాలు జరుగుతున్నాయి. అంతేగాక తరచుగా transfer జరుగుతున్నాయి. ఉదాహరణకు ఒక Loans Inspector transfer చెయ్యడం జిల్లాపరిషత్తువారు In the middle of the year ఆదేశించినట్లయితే అది ఏరకంగా ప్రమాదకరంగా ఉంటుందో ఆలోచించాలి. వాళ్ళ పిల్లవాళ్ళ విద్య ఏమి కావాలి? మధ్యకాలంలో ఒకటిన్నర సంవత్సరాలలో మూడు నాలుగు transfers కు గురిచేసినట్లయితే(అది విశాఖపట్నం జిల్లాపరిషత్తువారు) వారి efficiency దెబ్బతింటుందని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. Anti-corruption Department ఒకటి వుంది. ఆ Department నేర పరిశోధనచేసి శిక్షించడానికి ఉద్దేశించబడింది. దానికి ఒక పవిత్రతను ఆపాదించి వేరుగా వుండాలని దాన్ని police Department తో కలపకూడదని Police Department కు దీనికి ఏ రకంగాను సంబంధం లేకుండా inter change ఉద్యోగస్తులు జరుగకుండా అక్కడి సూపరింటెండెంటును ఇక్కడికి అక్కడికి transfer జరుగకుండా Anti-corruption Department special గా ఏ రకంగా I. A. S, I. P. S. వుంటున్నారో అదేస్థాయిలో అది పవిత్రంగా ఉదాత్తమైనటువంటి పరిస్థితులలో వుంటే యింకా ఎక్కువ న్యాయం జరగడానికి వీలు వుంటుందని నా అభిప్రాయం. ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు): - అధ్యక్షా! బ్రిటీష్ ప్రభుత్వం మన దేశంలో వున్నప్పుడు కేవలం రెవిన్యూ కలెక్షన్‌కొరకై ప్రభుత్వానికి గౌరవం యివ్వాలనే ధ్యేయంతో ప్రభుత్వాన్ని స్థాపించారు. కానీ భారత దేశానికి స్వతంత్రం వచ్చిన మన శ్రేయస్సుకు ప్రభుత్వాన్ని నిర్మించుకున్నాం. Socialism దృక్పంతో planning వేస్తున్నాం, Democratic pattern పై decentralisation పద్ధతిని తెచ్చుకున్నాం. కనుక ఈ రెంటికీ అనుగుణంగా మన దేశంలో ఎలాంటి ప్రభుత్వం వుండాలని పరిశీలించుట కొరకై ఎన్నో కమిటీలు వేశారు. గోపాలస్వామిఅయ్యంగారి కమిటీ అని, ప్రొ॥ అప్లీభె రిపోర్టు, గొర్వాలా రిపోర్టుఅని ఉన్నాయి. అలాగే హనుమంతయ్య రిపోర్టురాబోతుంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోకూడా Administrative Reforms Committee ని వేశారు. కనుక ప్రప్రథమంగా చూసుకోవలసిన విషయం వుంది. Defects మనం ముందు చూచుకో ... తిచోటవాలి. Corruption వుందని, delay లు వున్నాయని, ఏదైనా application పెట్టుకుంటే సమాధానం [illegible] మొదలైనటువంటి Complaints మన ప్రభుత్వంపైవున్నాయి. కనుక [illegible] దృష్టిలోపెట్టుకొని చూచినప్పుడు జాప్యాలు,యివిపోవాలంటే ఇలాంటి administration కావాలనేది దృష్టిలోపెట్టుకోవలసిన విషయం. కనుక ఈ రోజున ప్రత్యేకంగా decentralisation పద్ధతివుండాలి. ప్రప్రథమంగా ఎవరైతే ప్రజా ప్రతినిధులుగా వున్నారో వారికికూడా ప్రభుత్వంలో స్థానంవుందని చూపించుకుంటే జాప్యంపోవడానికి అవకాశంవుంటుంది. మూడవది Co-ordination అనేదివుండాలి. అట్లాగే తప్పకుండా Complaint Box ప్రతిచోట వుండవలసి వుంటుంది. ఎవరు అయినా పిటీషను యిచ్చే పక్షంలో తక్షణమే సమాధానంరావాలి. దానికి రసీదు పద్ధతివుండాలి. వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకుని రిపోర్టులో ఏమిచేశారంటే delays లేకుండా Board

of Revenue తీసివేశారు. అట్లాగే Heads of departments కు యింకా ఎక్కువ powers యిచ్చి delays లేకుండా decisions తీసుకోవడం కోసం యివ్వబడింది. Regrouping of Admisistration చేశారు. Secretariat లో కూడా Sections తీసివేశారు. Assistant Secretaries కు కూడా ఎక్కువ powers యిచ్చినారు. అదిగాకుండా Administration procedure లో ఎవరైనా petitions యిచ్చేపక్షంలో రసీదు యివ్వాలనే పద్ధతిపెట్టారు. యివి అన్నీ బాగానేవున్నాయి గాని జిల్లా level లో చూపకుండా ద్వంద్వ ప్రభుత్వంలాగ వున్నది ఒక వైపున development పద్ధతి అనుకుంటే దానికి ఒక development Commssion కూడా వ్రాశారు. జిల్లా level లో ఒక వైపున collector వుంటున్నాడు రెండోవైపున Z: P. Office వుంది. ద్వంద్వపరిపాలన ఒక వైపున మిత వ్యయం కావాలంటున్నారు. మరో ప్రక్క decisions త్వరగా రావాలంటున్నారు. అందుచేత ఆ కేంద్రీకరణ పద్ధతిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాన్ని స్థాపించుకుంటే చాలాబాగుంటుంది. తాలూకా స్థాయిలో తహశీలుదారు వుంటున్నాడు. అట్లాగే గ్రామస్థాయిలో పటేల్ పట్వారీలు వుంటున్నారు. అట్లాగే పంచాయితీలు, సమితులు వీటి అన్నింటిని దృష్టిలోపెట్టుకుని సమన్వయ పరచవలసి వుంటుంది ఈ ద్వంద్వపరిపాలన పోయినప్పుడు మిత వ్యయమునకు ఆస్కారంవుంటుంది. ప్రజలయొక్క అవసరాలను తీర్చడానికి అవకాశం వుంటుంది. కనుక ఈ రెంటిని సమన్వయ పరచవలసిన విషయాన్ని మనం ఆలోచించాలి. జిల్లా పరిషత్తులో I. A. S. Officer ను పెట్టాలంటున్నారు. ఎప్పుడు అయితే I.A.S.Officer ను వేస్తున్నారో అప్పుడు Collector అనవసరం తరువాత ప్రత్యేకంగా పార్టీని దృష్టిలోపెట్టుకున్నప్పుడు partiality చూపిస్తున్నాడని అంటున్నారు. Partiality promotions విషయంలోను transfers విషయంలోను వస్తుంది. అలాంటి విషయాల్లో ప్రత్యేకంగా I. A. S. Officers కు మీరు powers యివ్వవచ్చు. తరువాత కొన్నిచోట్ల చాలా Cumbersome procedure వుంది. ఇదిపోవలసిన అవసరం వుంటుంది. అట్లాగే land acquisition విషయంలో చూసుకుంటే ఒకనెలకో జిల్లా clear cut decision తీసుకోవలసిన అవసరం వుంది. కాని కొన్ని సంవత్సరాలవరకు పొడిగిస్తున్నారు. ఎవరు అయితే land owners ఉన్నారో వారికి ప్రతిఫలము రాకుండా పోతోంది. ఈవేళ courts గురించి ప్రజలు ఏమని అనుకుంటున్నారంటే వారికి న్యాయం జరుగదని అనుకుంటున్నారు. ఎప్పటివరకు అయితే మన దేశంలో courtsలో quick decision తీసుకోకుండా వుంటారో అప్పటివరకు ప్రజలకు ప్రజాస్వామికము మీద నమ్మకమే పోతోంది. ఈ courts కూడా గ్రామ level లో రావాలంటున్నారు. కాని అవి యింతవరకు రాలేదు. వాటిని త్వరగా తీసుకువస్తే చాలా బాగుంటుంది. అట్లాగే తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలలో కొన్ని విషయాలు సమన్వయ పరచకుండా వున్నాయి. ఆంధ్రలో సీలింగు యాక్టు వుంది. అట్లాగే తెలంగాణాలో tenancy Act వుంది. యీరెండింటిని ఎప్పటివరకు అయితే సమన్వయ పరచకుండా వుంటారో అప్పటివరకు ప్రజల అవసరాలు తీరకుండా పోతాయి. Promotions విషయంలో merit ను దృష్టిలో పెట్టుకుని ఈ రిపోర్టు వ్రాయబడింది. అది బాగానే వుంది. కొన్ని విషయాల్లో మంచిగానూ కొన్ని విషయాల్లో decentralisation పద్ధతిగానూ వుంది. దాన్ని సమన్వయ పరచి District Administration లో

మార్పు తీసుకు రావలసి వుంటుంది. ప్రభుత్వ స్థాయిలో ప్రతి చోట వీలైనంతవరకు శాసన సభ్యులు కూడా పాత్ర వహించేటట్లు చూడవలసిన అవుసరం వుంది. ఈ రోజున administration లో వారు లేకుండా వుండడం చేత ప్రజల complaints decide కాకుండా వున్నాయని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. సత్యనారాయణ (చేవెళ్ల) :— అధ్యక్షా ! నాకు ఇంగ్లీషు రాదు. కాని ఈ Administration Report ను పెద్ద పెద్ద పుస్తకాలలో ఇంగ్లీషులో ప్రింటు చేసి యిచ్చారు. అది ఇంగ్లీషులో యిచ్చినందువల్ల ఏమి చదవాలో, ఏలా మాట్లాడాలో బోధ పడడం లేదు. అందువల్ల యికముందు అన్ని కూడా తెలుగులో అందజేయాలని మనవిచేస్తున్నాను. ప్రతిపక్షం నుంచి వచ్చే ప్రతి విమర్శ, విమర్శ అనే దృష్టితో ప్రభుత్వంవారు చమత్కారంతో నమిలివేయడం జరుగుతున్నది. కాని ప్రభుత్వం ఆ విమర్శను నెమ్మదిగా ఆలోచించి మంచివి పాటిస్తేనే ప్రజాస్వామ్యం ఆరోగ్యదాయకంగా వుంటుందని మనవి చేస్తున్నాను. జిల్లా, తాలూకా స్థాయిలలో వున్న పరిపాలనను సమన్వయ పరచాలని కొంతమంది మిత్రులు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. తరువాత మంత్రులకు గాని, ఈ సభ్యులకు గాని లేనంత క్లిష్టతరమైన బాధ్యత ఈ సర్పంచిలపైన వున్నది. కాబట్టి సమన్వయ పరచేటప్పుడు ఆ క్లిష్టతరమైన బాధ్యతను సర్పంచినుంచి తొలగించి గ్రామ కరణమునకు కానివ్వండి లేక యింక ఎవరికైన కానివ్వండి ఆ బాధ్యతను అప్పగిస్తారని ఆశిస్తూ ప్రప్రథమంగా నాకు మాట్లాడే అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :— అధ్యక్షా ! చాలా మంది సభ్యులు పంచాయతీలు, పంచాయతీసమితులు సరిగ్గా పని చేయడం లేదని చెప్పారు. ఉద్యోగస్తులే అచ్చంగా పని చేస్తుంటే ప్రజలకు కూడా అవకాశం వుండాలనే ఉద్దేశంతో మనం ప్రజాసంస్థలు పెట్టుకున్నాము. కాని సమితులు, జిల్లా పరిషత్తులు పని చేయడం లేదని అంటున్నారు. ప్రజలు, ఉద్యోగస్తులు అంతా కలిస్తేనే ఏదైనా పని జరుగుతుంది. ప్రజలకు ఉపయోగకరంగా వుంటుంది. నేను కూడా పంచాయితీ బోర్డు ప్రసిడెంటుగా పని చేశాను. ఒక ప్రజాసంస్థకు ఆదాయం రావాలనే ఉద్దేశంతో ప్రజల దగ్గర నుంచి 1000 ఎకరాల భూమి సంపాదించి 2100 మామిడి చెట్లు వేయించి 3 సంవత్సరాలు అయింది. అట్లాగే కోయిపల్లెలో వున్నాయి. ఒక కోయపల్లెలో 40, 50 యిళ్లు వున్నాయి. వారితో స్వంతంగా కృషిచేసి కుంటలు పోసుకోవాలని చెపితే వారుఅంతా ఐక్యతతో కృషిచేసి 500, 600 కుంటలు పోసుకున్నారు. వారిలో ఐకమత్యం వుంది. అట్లాగే ఉద్యోగస్తులు, ప్రజలు కలిసి పనిచేయాలేగాని అట్లా పని చేయకుండా సంస్థలు పెట్టాలని, తీసివేయాలనడం, ప్రభుత్వాన్ని తిట్టడం, ఉద్యోగస్థులను తిట్టడం మంచిదికాదు. ఎవరైనా తప్పుచేస్తే వారికి నచ్చచెప్పి పని చేయించుకునే పద్ధతి వుండాలిగాని వూరికే నిందించడం, తిట్టడం చేతగానితనంగా వుంటుంది. తరువాత కాంగ్రెసు కార్యకర్తలు అనుకోండి లేకపోతే ఇతర కార్యకర్తలు అనుకోండి ఒకరినొకరు నిందించుకోనడంలోనే మన సభయొక్క కాలం అయిపోతున్నదిగాని దేశానికి ఏమిచేయాలి, ఎవరు ఎట్లాచేయాలనే బాధ్యతలేని మాటలు మాట్లాడుతున్నారు. నాకు సమయంలేదు కాబట్టి అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, ఈ Reforms Committee Report ఇంగ్లీషులో యిచ్చినందువల్ల దాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేకుండా వుంటోంది కాబట్టి యిక ముందు రిపోర్టుసును తెలుగులో యిస్తే బాగుంటుందని ఆశిస్తున్నాను. మన పరిపాలనా వ్యవస్థకు సంబంధించిన విషయాలు నైజాము కాలంలో కూడా వున్నాయి. వాటిని కొద్దిగా మార్పు చేసి బ్రిటిష్ పరిపాలనా విధానాన్నే మనవాళ్ళు అమలు పరుస్తున్నారు. దానిలో పెద్ద మార్పులు ఏమి రాలేదు. దానివల్ల జాప్యాలు. Corruption ఎక్కువ అయినాయి. తరువాత మనం గ్రామ స్థాయిలో చూసినట్లయితే మాలీ పటేలు, పోలీసు పటేలు, పట్వారి అని ముగ్గురు వుంటారు. ఈ ముగ్గురు అనవసరం. ఒక పట్వారి వుంటేనే సరిపోతుంది. గ్రామస్థాయిలో వున్నటువంటి ఈ ముగ్గురు అధికారులకు పడకపోయినట్లయితే గ్రామరాజకీయాలలో పాల్గొని నానాభీభిత్సం చేస్తున్నారు కాబట్టి ఈ మాలీ పటేలు, పోలీసు పటేలును తీసివేసి కేవలం police S. I. తోనే direct contact వుండాలి ఎందుకంటే అక్కడ వున్నటువంటి పోలీసు పటేలు ఏదైనా రాజకీయాలకు సంబంధించి వుంటే తనకు అనుకూలమైన వారు వున్నట్లయితే రిపోర్టు యిస్తాడు తనకు అనుకూలంగా లేక పోయినట్లయితే రిపోర్టు యివ్వడం లేదు. కాబట్టి పోలీసు పటేలు అనవసరం. గ్రామ కరణం మాత్రమే వుండాలి. పోలీసుకు సంబంధించి వుంటే police station కు direct గా పోయే పద్ధతి వుండాలి గాని పోలీసు పటేలు మధ్య వర్తిత్వం వుండ కూడదు. పోలీసు పటేలు రిపోర్టు ఒకటి applicant రిపోర్టు ఒకటిగా వుంటోంది. దానివల్ల పోలీసుకేసులు చెడిపోతున్నాయి. కాబట్టి గ్రామ కరణం ఒకరు మాత్రమే వుండాలని కోరుతున్నాను. పోతే పంచాయితీ సమితులు తహశీలు కచేరి మనకు ద్వంద్వ పరిపాలన తయారయినాయి. ఏదైనా loan కావాలంటే తహశీలు లోను, సమితు ల్లోను పెద్ద తతంగం జరుగవలసివుంది. కాబట్టి రివెన్యూను సమితులకు వప్పగించిన, పంచాయితీ సమితులకు రెవిన్యూకు వప్పగించిన ఒక officer వుంటే బాగుంటుంది. పంచాయితీ సమితు అధ్యక్షులు, కేవలం మీటింగు పెట్టి తీర్మానం చేసేటట్టుగా వుండాలే గాని ఎగ్జిక్యూటివ్ powers, transfers, appointments వారి నుంచి తీసివేయాలి. అక్కడ బంధు పక్షపాతం, రాజకీయ పక్షపాతం మొదలైన యిబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి వెంటనే అధ్యక్షులకు వుండే అధికారాలను తీసివేయాలని కోరుతున్నాను. అదే విధంగా జిల్లాపరిషత్తుల్లో select committee పెట్టి అక్షరాలు రానటువంటి వారిని, దొంగ సర్టిఫికేట్లు తీసుకు వచ్చే వారిని select చేస్తున్నారు. కాబట్టి local boards లో కూడా Service Commission ద్వారా గాని లేక అక్కడ వున్నటువంటి Secretary ద్వారాగాని appointments జరగాలే గాని లేకపోయినట్ల యితే అక్కడ రాజకీయ వర్గాన్ని పెంచుకోడానికి అవకాశం వుంది. ఈ ఎన్నికల్లో ఎంతో మంది గవర్నమెంటు ఉద్యోగులు జీపులలో తిరిగిన సంఘటనలు చాలా వున్నాయి. కాబట్టి అధ్యక్షులకు అధికారాలు వుండకూడదని కోరుతున్నాను. తరువాత R.T.C నైజాము కాలంలో బాగానడిచిందని చెప్పవచ్చు, హైద్రాబాదులో వున్నప్పుడు R.T.C కి Chairman అనే వాడు లేడు అది కేవలం ఓడిపోయిన వారికి పదవి కలుగజేయడానికి పెట్టింది గాని వేరే గాదు. అదే విధంగా Electricity Board, ఖాదీ బోర్డులు కూడా, కాబట్టి ఈ R.T.C, Electricity Board, ఖాదీ బోర్డు ఈ

మూడింటిని రద్దు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా termination విషయంలో కూడా 3 నెలలకు ఒకసారి services ను break చేసి N. G. O's కు చాలా యిబ్బందులు కలుగజేస్తున్నారు. అదే విధంగా 3, 5 సంవత్సరాలు service వున్నవాళ్ళను వెంటనే permanent చేయాలి. వారికి public service వర్తించకుండా చేయాలని కోరుతున్నాను. పోతే complaints యివ్వడానికి ఒక Box వుంటుంది. Box లో వేసినదానికి రసీదు దొరకడంలేదు. వాటిని పర్యవేక్షణ చేసేది వుండదు. ఉదాహరణకు మా దగ్గర అమీనుసాబుమీద ఒకరిపోర్టు పంపితే అది మోతీసాబుకు వెడితే, ఆయన సర్కిలుకు పంపినాడు. సర్కిలు S. I. కు పంపినాడు. అప్పుడు అదే S. I. తనకు అనుకూలంగా రిపోర్టు వ్రాసుకున్నాడు. కాబట్టి ఆ పరిస్థితి మాత్రం బాగాలేదు. అందువల్ల యీ corruption కు, complaints కు ఒక separate Department ను పెట్టండి. లేకపోతే ఆ డిపార్టుమెంటులో వున్నటువంటి superior authority కి direct గా deal చేసే అధికారం ఇవ్వండి. అదేవిధంగా delay కాకుండా ఎప్పైనా complaints వచ్చినట్లయితే ఒక వారం, 15 రోజులలో, లేకపోతే ఒక నెల రోజుల్లో జవాబు వచ్చితీరాలని కోరుతున్నాను.

శ్రీ జి. బి. అప్పారావు (జామి): — అధ్యక్షా! ప్రభుత్వపక్షం ఎప్పుడు ఏమి చెప్పిన ప్రతిపక్షం విమర్శనాత్మక దృష్టితో మాట్లాడుతుంది అంటున్నారు ఇది చాలా విచారకరం. ఒకప్పుడు మహాత్మాగాంధీగారికి బి. ఏ. చదువుతున్న ఒక అమ్మాయి ఉత్తరం వ్రాసిందట. ఏమని నేను college కి పోతున్నప్పుడు ప్రతి ఒక్కరు నావంక చూస్తున్నారు. ఎవరూ నావంక చూడకుండా వుండాలంటే ఏమి చేయాలని అడిగింది ఆ అమ్మాయి. అప్పుడు గాంధీగారు సమాధానం యిచ్చారు. నీవంక చూడాలనే ఉద్దేశంతో వెళ్ళకు. నీవంక ఎవ్వరూకూడా చూడరని అన్నారు. మన ప్రభుత్వంవారు విమర్శనాత్మకమైన చర్య తీసుకోకుండా వుంటే వారికే ఎవరూ విమర్శించరు. వారు విమర్శకు అవకాశం కలుగజేస్తున్నారు. తరువాత administration efficiency గురించి ఒకటి రెండు విషయాలు చెప్తాను, ఋణవిమోచన చట్టం పెట్టారు. రైతుకు యిప్పుడు ఋణం దొరకడం లేదు ముందుగా వడ్డీ చెల్లిస్తే తప్ప. తరువాత prohibition పెట్టారు, ఇంటికి ఒక పోయ్యిచొప్పున ఉత్పన్నం అయ్యింది. వరకట్నని షేధచట్టం పెట్టారు. దానివల్ల advance payment జరిగి పోతున్నది. అట్లాగే పంచాయతీరాజ్ పెట్టారు. In the name of decentralisation of power they have centralized the power. యిక్కడ కనుక switch నొక్కినట్లయితే ఎక్కడో మారుమూల వున్నటువంటి Elementary మాష్టరుకు transfer కు ఆస్కారం వుంది. ఇది అంతా వికేంద్రీకరణ సిద్ధాంతాల్లో [illegible] efficiency యేనా అని అడుగుతున్నాను. యిది అంతా తమరు administrative efficiency అంటే నేను కాదనను గాని administrative విషయంలో గవర్నమెంటు చేస్తున్నటువంటి ప్రముఖమైన విషయాలు చాలా వున్నాయి. మా వూరిలో ఒకప్పుడు ఒకనాడు తెల్లవారుజామున ఒక యింటిలో పులి దూరింది. ఆ యింటి యజమాని బయటకు వచ్చి గొళ్ళెం పెట్టాడు, యింటిలో పులివున్నది. దాన్నిగురించి police station కు పోయి రిపోర్టు యిస్తే Hyderabad నుంచి order రావాలంటున్నారు పోలీసు ఇన్‌స్పెక్టరుగారు. ఇది మరి administrative efficiency అంటారా,

లేకపోతే decentralisation of power అని అంటారో ఆలోచించండి. యిక వేయించి 3 సంవత్సరాలు అయ్యింది. అట్లాగే కోయి పల్లెలు వున్నాయి. ఒక కోయపల్లెలో 40, 50 యిళ్ళు వున్నాయి. వారితో స్వంతంగా కృషి చేసి కుంటలు పోసుకోవాలని చెపితే వారు అంతా ఐక్యతతో కృషి చేసి 500, 600 కుంటలు పోసుకున్నారు. వారిలో ఐకమత్యం వుంది. అట్లాగే ఉద్యోగస్తులు ప్రజలు కలిసి పని చేయాలేగాని అట్లా పని చేయకుండా సంస్థలు పెట్టాలని తీసివేయాలనడం, ప్రభుత్వాన్ని తిట్టడం, ఉద్యోగస్తులను తిట్టడం మంచిది కాదు. ఎవరైనా తప్పు చేస్తే వారికి నచ్చచెప్పి పని చేయించుకునే పద్ధతి వుండాలి. గాని వూరికే నిందించడం, తిట్టడం చేతకానితనంగా వుంటుంది. తరువాత కాంగ్రెసు కార్యకర్తలు అనుకోండి లేకపోతే యితర కార్యకర్తలు అనుకోండి ఒకరినొకరు నిందించుకోవడంలోనే మన సభ యొక్క కాలం అయిపోతున్నది గాని దేశానికి ఏమి చేయాలి ఎవరు ఎట్లా చేయాలనే బాధ్యత లేని మాటలు మాట్లాడుతున్నారు. నాకు సమయం లేదు కాబట్టి అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

గవర్నమెంటుకు ఒకప్పుడు administrative efficiency ఉన్నదంటె, ఉద్యోగాలు ఎవరికైనా ఇవ్వదలచుకొంటె, వారికొరకు posts create చేసేదానికి efficiency ఉంటుంది. లేక ఎవరికైనా contracts యివ్వదలచినా. ఆ విధంగా యివ్వడానికి efficiency వుంటుంది. ఈ రకమైన efficiency తగ్గించుకొనవలసి యున్నది. ముఖ్యంగా efficiency ఎక్కడ ఉన్నది administration. లో? ప్రతివారికి అనుభవమే ఉంటుంది. దిగువనుంచి వచ్చిన note మార్చాలంటె. మీద ఉన్నటువంటి administrative officers కు ఎంతో కష్టం. అవి మళ్ళీ తిరిగి వ్రాయాలంటే చాలా కష్టము. అందుకని ఆ సెక్రటరీ ఆ సూపరింటెండెంట్‌నో, U·D.C. నో మరల పిలిచి, ఇది ఇట్లా కాదు, ఇట్లా వ్రాయమని చెప్పుతారు. అందువల్ల, నిజానికి efficiency ఉన్నదంటె, దిగువ levels లోనె, L.D.C, U.D,C. వాళ్ళలోనే ఉన్నది గాని కేవలం పెద్ద ఆఫీసర్లలో efficiency ఉన్నదని అనుకోవడం పొరపాటు, కనుక అటువంటి చిన్నవారిని తొలగించి, ఇప్పుడు efficiency ఎక్కువగా చూపిస్తామని అనుకోవడం పొరపాటు. వారిని యింకా ప్రోత్సహించి, వారిలో ఉన్న శక్తి సామర్థ్యాలు వినియోగించుకోవడం మంచిదని నా ఉద్దేశం. యీ విషయంలో ఒక విషయం మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. 1947 లో అనుకొంటాను. political sufferers కు land assignments ఇస్తామని అన్నప్పుడు, సరే మంత్రులు మాకు స్నేహితులుగా ఉన్నారనుకొని, అప్పుడు మద్రాసులో దానికి దరఖాస్తు మంత్రిగారికి అందజేస్తే, మంత్రిగారు అన్నారు. ఇక నీవు వెళ్లవచ్చు. తక్షణం నీకు ఇది వచ్చేటట్లు చేస్తాను, ఇది జరిగేటట్లు చూస్తాను అని అన్నారు. కాని అది దిగువకు వచ్చేసరికి, ఏ particular land అయితే అడిగామో. అది ఇవ్వడానికి వీలులేదని అక్కడనుంచి రిపోర్టు వచ్చింది. సరే ఈ విధంగా కాదు, క్రిందనుంచి ప్రయత్నించేసి చూస్తాము అనుకొని కరణంద్వారా, రివిన్యూ ఇన్స్‌పెక్టరు ద్వారా, డిప్యూటీ తశీల్దారు ద్వారా, తాసిల్దారు ద్వారా, డిప్యూటీ కలెక్టరు ద్వారా, వీరందరి దగ్గరకు వెళ్ళి, ఆ విధంగా క్రిందనుంచి ప్రయత్నించేస్తే వెంటనే ఆ assignment వచ్చింది. మరి ఈ efficiency పైనఉన్నదో

క్రిందlevel లో ఉన్నదో ఆలోచించాలని కోరుతున్నాను. ఈవిషయంలో ప్రభుత్వంవారు తొందరపడి, ఈ U.D.Cs. లో, L. D. Cs. లో efficiency లేదు అనేటటువంటి దృక్పథంలో గాని, వారు ఎక్కువ surplus గా ఉన్నారు అనే దృక్పథంలో గాని, వారిని తగ్గించి, పెద్ద ఉద్యోగస్తులను హెచ్చించాలి అనేటటువంటి విషయాన్ని పునరాలోచించాలని కోరుతున్నాను కాని, ఈ రిపోర్టులో కొన్ని సముచితమైన విషయాలు ఉన్నాయి. మీ వెంకటరావుగారు చాలా సమగ్రంగా విషయాలు తమ దృష్టికి తెచ్చారు. వారి తాలూకు ప్రతి విషయంతో కూడా నేను ఏకీభవిస్తున్నాను. కాని నేనుగా ఈ ఒక్క విషయాన్ని ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. నిజానికి బుద్దిని, శరీరాన్ని వినియోగించి పనిచేసేటటువంటి clerks ను తొలగించి కేవలం పెద్దఉద్యోగస్తులను ప్రోత్సహించేటటువంటి పద్ధతి చాలాపొరపాటు, తప్పు, అది administrative inefficiency నే రుజువుచేస్తుందనే, ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆంకినీడు ప్రసాదరావు (పొన్నూరు) :—అధ్యక్షా, సుమారు ఇప్పటికి 20 సంవత్సరములనాడు, East India Company వారి పరిపాలన ఉన్నప్పుడు ఏర్పడిన పరిపాలనా యంత్రాంగ విధానముతోనే మన పరిపాలన ఇప్పటికి కూడా నడుపుకొంటున్నాము. ఏదో 1, 2 సారులు దీనిలో కొద్ది మార్పులు తేవడంమాత్రం జరిగింది. ఆ విధ్యావిధానమే ఇప్పటికి కూడా అమలుజరుపబడుతున్నది. అందువల్ల ఈ రోజులలో ప్రజలకు ఈ విధానంమీద చాలా తీవ్రమైన అసంతృప్తి, అశాంతి ఎక్కువగా ప్రబలి ఉన్నాయి. ఈ రోజు మంత్రిమండలి మీదగాని, జిల్లాపరిషత్తుల మీదగాని, పంచాయితీ సమితుల మీదగాని ఏన్నో విమర్శలు వస్తున్నాయి అంటె, దానికి ప్రజలయొక్క అసంతృప్తే కారణం. ఈ పరిపాలనా విధానంతోనే ఈ పరిపాలనా యంత్రాంగం నడుపబడుతున్నందువల్ల వచ్చేటటువంటి లోపాలే, దీనికి కారణం అని నేను అనుకొంటున్నాను. ముఖ్యంగా పెరిగిపోయిన ఆఫీసులతో, [illegible] కొంతమంది అధికారులలో ఉన్న అవినీతి, వారు తమతమ కార్యాలను నిర్వహించే టప్పుడు జరిగేటటువంటి జాప్యము, వారు తీసుకొనవలసినటువంటి బాధ్యలను తీసుకొనకుండా అది పై అధికారులమీదనో, క్రింది అధికారులమీదనో రుద్దడానికి ప్రయత్నం చేయడం ఇవన్నీకూడా ప్రజలు ఆలోచించి, ఏ level లో ఎక్కడ ఈ ఆలస్యము జరగడంవల్ల, ఎక్కడ ఏ లోపాలు ఉండడంవల్ల ఈ కార్యక్రమం జరగడంలేదని ఆలోచించుకోవడం, దానిఫలితంగా మంత్రిమండలిమీద, జిల్లాపరిషత్తులమీద,పంచాయితీ సమితులమీద తీవ్రమైనవిమర్శలు చేయడంజరుగుతున్నది. మరి ఈ విషయం ప్రభుత్వం ఆలోచించిన తరువాత ఒక పరిపాలనా సంస్కరణ నివేదిక తయారుచేయడం కోసం ఒక కమిటీని వేయడం, వారు రాష్ట్రములో సమగ్రంగా తిరిగి ఒక రిపోర్టు తయారు చేయడం, మరి ఆ రిపోర్టు మన పరిశీలన ముందు రావడం జరిగింది. ఈ నివేదిక తయారుచేయడంలో ప్రభుత్వపక్షము నాయకులు, ప్రతిపక్షనాయకులు, అధికారులు అందరు కలిసి గ్రామాదులకు, అన్ని ప్రాంతాలకు తిరిగి సాక్ష్యాలను తీసుకొని, అన్ని రాజకీయపార్టీల అభిప్రాయాలను సేకరించి, సమగ్రమైన నివేదికను మన రాష్ట్ర ప్రభుత్వమునకు సమర్పించి ఉన్నారు. ఈ నివేదికలో రూపొందించని వేరే సంస్కరణలు కావాలంటె వాటిని గురించి ఆలోచించవచ్చు. ఇప్పటికీ ఏమి మార్పులు

లేకుండా ఉంటున్న ఈ పరిపాలన విధానాన్ని ఇప్పుడు ఈ report ప్రకారము వెంటనే సంస్కరించి, దాని ప్రకారం అమలు జరిపితే ప్రజలకు తృప్తికలుగుతుందని నేను చెప్పుతున్నాను. ఇకపోతే ముఖ్యంగా యీ రిపోర్టులో కొన్ని విషయాలపైన నేను చెప్పదలచుకొన్నాను Secretariat, Heads of Departments గురించి మన రాజధానిలో ఉన్న ఒక ఆఫీసునుంచి ఇంకొక ఆఫీసుకు files పోయే విషయం లోను, నిర్ణయాలు తీసుకొనే విషయంలోను, రాష్ట్రస్థాయిలో ఉన్న అధికారులు నిర్ణయాలు తీసుకొనే విషయంలోను జరుగుచున్న జాప్యాలను నివారించడానికి ఈ కమిటీవారు సమగ్రంగా ఆలోచించి ఈ regrouping of the Departments చేయాలని, Heads of the Departments ను తగ్గించాలని, తరువాత Secretaries, Assistant Secretaries Heads of Departments వీళ్ల మధ్య ఉన్న సంబంధాలను కూర్చి ఒక క్రమబద్ధమైన వేరే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు, ఆ పద్ధతిని ప్రవేశపెట్టినందువలన తప్పనిసరిగా పరిపాలనా యంత్రాంగము బాగుపడగలదని నేను అనుకొంటాను. దీనివలన కొద్దిగా నిరుద్యోగము వస్తుందని ప్రతిపక్ష సభ్యులు వాదించారు. ఏదో దీనివలన 5, 6 మంది U.D.Cs. ను 5, 6 మంది L.D.Cs. ను retrench చేసినప్పటికినీ, అటువంటి వారికి మరల ఎక్కడో provision చూపించే అవకాశము ప్రభుత్వానికి ఉండకపోదు. ఇప్పుడు వచ్చే vacancies లో వారిని provide చేయవచ్చు. అంతేగాని, కేవలం retrenchment వస్తుందని ఈనివేదికలోని అంశాలు అమలుజరపకపోతే పరిపాలనా యంత్రాంగములో మార్పులు రావు, కనుక ఈ రిపోర్టులో సూచించిన మార్పులు తప్పక అమలుజరుపవలెనని నేను కోరుతున్నాను. తరువాత Head of the department నుంచి delegation of powers to lower levels సూచించారు. ఎక్కువగా పవర్సు delegate చేసి Heads of the Departments power concentration ఉంచకుండ ఎక్కడికక్కడ నిర్ణయాలు తీసుకునే అవకాశం క్రింది అధికారులకు కలగజేస్తే తప్పనిసరిగా పరిపాలనా యంత్రాంగం బాగుపడటానికి వీలుఏర్పడుతుందని, జాప్యం తగ్గించడానికి అవకాశం ఉంటుందని, ప్రజలలో అసంతృప్తిలేకుండా ఉండటానికి తోడ్పడుతుందని మనవి చేస్తున్నాను. ఈ డిపార్టుమెంట్సు- స్టేట్ లెవెల్, డిస్ట్రిక్టు లెవెల్, ఎక్కువగా రీజినల్ లెవెల్ ఆఫీసెస్ ఉన్నవి. ఈ ఆఫీసెస్ నాలుగు లెవెల్సులో స్టేటు ఆఫీసెస్, డిస్ట్రిక్టు ఆఫీసెస్, బ్లాకు ఆఫీసెస్, విల్లేజిలెవెల్ ఆఫీసెస్—నాలుగు లెవెల్సులో తెచ్చి సమన్వయం ఏర్పాటుచేస్తే కాలవిలంబనం లేకుండ, ఎక్కువ జాప్యం జరగకుండ, తగ్గుతుందని అనుకొంటున్నాను. ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని అధికారులు పరిశీలించి నిర్ణయాలు చేయడంగురించి, జాప్యాలు జరగడం గురించి నివేదికలో పేర్కొన్నారు. ఒక నిర్ణీతకాలంలో ఫిర్యాదులు విచారించబడాలని లేకపోతే ఆ concerned అధికారి విచారించకపోతే పై అధికారివద్దకు వెళ్ళి నివేదించుకునే అవకాశం ఉండాలని, పై అధికారి వెంటనే విచారించి తగునిర్ణయాలు చేసే అవకాశం ఉండాలని కోరుతున్నాను. చాల ఆఫీసెస్‌లో కావలసిన reference books, Acts, G.O.s లేనందువల్ల అధికారులు నిర్ణయాలు తీసుకొనడంలో ఆలస్యం జరగడమో తప్పుడునిర్ణయాలు తీసుకొనడమో జరుగుతోంది. అన్ని ఆఫీసెస్‌లో ఆయా ఆఫీసులకు

కావలసిన లిటరేచర్ అంతా సక్రమంగా ఉండేట్లు గవర్నమెంటు ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

సెంట్రల్ స్టోర్సు పర్చేజ్‌వారు చేసే కొనుగోళ్ల అలస్యంగా చేయడంవల్ల తదితర డిపార్టుమెంట్సులో రేటు కంట్రాక్టు పద్ధతిమీద వస్తువులుకొని సరఫరా చేయడంలో చాల ఆలస్యం జరిగేదానిలో వస్తున్న యిబ్బందులు తగ్గించడానికి ప్రభుత్వం వారు శ్రద్ధతీసుకొని తగిన సంస్కరణలు ప్రవేశపెట్టాలని ఆశిస్తున్నాను.

అధికారులమీద అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు తప్పనిసరిగా వెంటనే విచారించి నిర్ణయాలుతీసుకొని వెంటనే వాటిని అమలుజరపాలి. అవసరమైతే తగిన చర్య తీసుకోవడం, లేకపోతే వారు నిర్దోషిఅని నిరూపించడం, వెంటనే జరగకపోతే ఆ అధికారులకు మనోబాధ. లేకపోతే ఇటు ప్రజలు వారి ఫిర్యాదులకు విలువ లేకపోయిందనే అభిప్రాయం కలుగుతోంది. కనుక యిందుకు తగు సంస్కరణలు ప్రవేశపెట్టుతారని ఆశిస్తున్నాను.

Village level administration యిప్పుడున్న పద్ధతిగాక reorganise చేయకపోతే లాభంలేదు. Village level లో రెవెన్యూఅధికారులు, ఇటుపంచాయతీలు చాల చిన్నచిన్న సంస్థలు వారు సక్రమంగా పనులు చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఈ రెండు కలిపి విల్లేజి లేవల్ లో adminitrative offices—ఒకే యూనిట్ చేసి నడపాలి. దీని next level గా Block level, దాని తరువాత District level, Secretariat level ఉండాలిగాని Regional level offices ఉండటంవల్ల waste of time and money తప్ప ఏమీ లేదని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, ఈదయం మీ దృష్టికి తెచ్చిన విషయం ముఖ్యమంత్రిగారితో చెప్పి టేబిల్ మీద పెట్టిస్తామన్నారు. ఆ వివరాలు యింతవరకు రాలేదు. ఏవో irregularities ఉన్నవని అవి regularise చేయడానికి ఆ G.O. వచ్చిందన్నారు. ఆ irregulaties ఏమిటో ఇక్కడ వివరించాలి. To day will be the last day of this session and I would like to have that information. Sir.

Mr. Speaker :— What is the nature of information that is wanted ?

Sri T. Nagi Reddy :— In this G. O., it is said that it will be deemd to have come into effect from 1st February 1959. To cover what irregularities, has this G. O. been issued with retrospective effect—I want that information, Sir.

Mr. Speaker :— He may please send it on to me. I will send it to the Chief Minister.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం): —అధ్యక్షా, ఈ కమిటీవారు ఆమూలాగ్రంగా రిపోర్టు నివేదించినందుకు అభినందించక తప్పదు. ముఖ్యంగా నేను ఒక పాయింటు ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను- కమిటీవారు చెప్పింది: "There is general complaint from the public that they are not receiving replies promptly and they are finding it very difficult to get their papers traced

out in various Offices.'' నేనుకూడ ఈవిషయంలో చాల అనుభవించాను. పంచాయితీ అధ్యక్షునిగా ఉండి. కలెక్టర్ఆఫీసుకు దరఖాస్తుపెట్టుకొనగా ఆపేపరు 15 రోజులయినా trace out కాలేదు. మరల యింకొకపేపరు వ్రాసియిచ్చాను. మరల యింకొకతూరి పోయినప్పుడు అక్లర్కు మారినందువలన అది కనబడలేదంటే మళ్లీ వ్రాసియిచ్చాను. ఈ మాదిరి రెండునెలలు ఆ పేపరుకు జవాబుపంపని సందర్భం ఉన్నది. ఇది కలెక్టరు ఆఫీసులో జరిగినవిషయం. ఒకకాగితం కలెక్టరు రికమెండ్ చేసి డిపార్టుమెంటల్ హెడ్‌కు పంపడం, తరువాత అక్కడనుంచి సెక్రెటేరియట్‌కు పంపడంవల్ల జాప్యం జరుగుతోంది. శీఘ్రంగా జవాబులు వచ్చుటకు కలెక్టరుఆఫీస్‌లో 30 రోజులని, లేక డిపార్టుమెంటులో 30 రోజులని జవాబులువచ్చుటకు కాలనిర్ణయం చేయుట మంచిదని నాఅభిప్రాయం.

కరప్షన్‌గురించి ఉన్నది. ప్రొహిబిషన్ డిపార్టుమెంటులో బట్టబయలుగా కరప్షన్ జరుగుచున్న విషయం అందరికీతెలుసు. అలాగే సబ్‌రిజిస్ట్రార్ల ఆఫీసులో కరప్షన్ ఉన్నది. ఫీజులో అర్థం ముఖ్యంగా డాక్యుమెంటు రైటరుకు యిస్తేనే అక్కడ పత్రం రిజిస్టర్ అవుతుంది. దీనికిగాను ప్రభుత్వం ఏమిచర్య తీసుకున్నది? Anti corruption Bureau ఉన్నది. కాని ఇటువంటి అన్యాయాలను అరికట్టుటలో చాల తక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. ఈ Anti-corruption Bureau ను పెంపొందించి independent body గా autonomous body గా judicial investigation body మాదిరిపెట్టి corruption ను తగ్గించడానికి ప్రయత్నంచేయాలని నా అభిప్రాయం.

Age limit 55 సంవత్సరములనుంచి 58 సంవత్సరములకు retirement age పెంచాలని కమిటీవారు వ్రాశారు. అదేమాదిరి 58 సంవత్సరములకు రిటైర్ అగుటకు చేయాలని యీ కమిటీ అభిప్రాయం మేరకు ప్రభుత్వం ఆలోచించవలసినదని నా అభిప్రాయం.

Village level workers సమితులలో ఏమాత్రం పనులుచేయడానికి పనులులేవు. కాబట్టి Village level workers ను తీసివేయవలసిన ఆవశ్యకత ఉన్నదనే అభిప్రాయం ప్రభుత్వం అంగీకరించాలని కోరుతూ విరమిస్తున్నాను.

Smt. J. Eshwari Bai :—Mr. Speaker, Sir : The Administrative Reforms Commitsee Report has not covered any fresh ground on the subject. It is a collection of various reports from several experts on administrative reforms by various State Governments, particularly the Santhanam Committeee Report.

It is a fact that the administrative machinery prior to Independence was primarily meant for collection of revenue and maintenance of Law and Order. Now after independence, administrative functions have multiplied and increased, whereas the bureaucracy has not changed its outlook or torned up to meet the new challenges of the time. They were imbued with the old bureaucratic outlook of running the machinery of the Government. Even now the officials rule the people from mountain tops. They have no sympathy for the people and the petitions sent by the public are not diaried or replied to not even acknowledged,

The system of unending noting on the files should be dispensed with. A time limit should be specified for disposing off a case. A petition or a file is liquidated under the debris of unending noting. In these days of planning and tremendous increase of work in various departments of Government, very very short procedures should be evolved for disposing of cases. One way is, the concerned subordinate should take files directly to the Officers concerned for disposing of instead of routing them through various subordinate channels. Inordinate delay in disposing of files is the main cause for corruption, one cannot afford undue delaying in disposal of cases. For ending delay, one resorts to grift in disposal of cases. Corruption is rampant particularly in hunge public sector undertakings like construction of dams, bridges, roads, electrical and engineering projects. Generally, it is the small man who is the target of attack either by the Anti-Corruption Department or by the Vigilance Commissioner. The big and influential officials in almost all cases of grants running into lakhs and millions go scot-free. Usually the assets of high officials are not enquired into, though they are an open scandal. Huge buildings and assets are built by them but the very Anti-Corruption Department never enquires into these allegations. Usually the cases filed by them in the Courts of Law are on very small people who are trapped for taking a bribe of Rs. 5,10 or 50. I want a non-official ombudsman to be appointed with powers to enquire into corrupt activities of officials and non-officials in every sector of life. Corruption is the greatest evil of the Indian administration, after independence. It is eating into the very vitals of the nation.

One redeeming feature of the report is that they have recommended for the abolition of Revenue Board. Revenue Board has become white elephant of the administrative machinery of the Government. With the abolition of Revenue Board, not only heavy expenditure on it will be saved but all unnecessary and redundant procedures in issuing Government orders pertaining to the various departments of the Goernment will be curtailed. The Revenue Board members are like small regional emperors within a big empire, arrogating to themselves very great powers in disposing of files, particularly pertaining to the Revenue Department, Commercial Tax Department, Agricultural and Food Department. The Report has not dealt with the Administrative safeguards of the scheduled caste officials guaranteed by the Constitution. Many a scheduled caste Officer is being crucified on the basis of his so-called confidential report. There is no one to question the veracity of the confidential report. As far as my knowledge goes the confidential reports are mostly based upon the prejudice of the higher Officers than on the so-called inefficiency or unworthiness of the Officer. In most of the cases the concerned is not aware of the adverse report against him. If the system of confidential report is to be continued, the official concerned should be immediately communicated of the adverse remark for his reply and rebuttal; otherwise, the system of confidential report spells great danger to the services of the officials concerned. Therefore, this system should be replaced by any other system.

Another redeeming feature of report is the recommendation for the establishment of promotion committees for selecting persons for promotion. I want for every departmental promotion committee a

scheduled caste official should be invariably attached; otherwise, promotion committees will not be useful to the great majority of the backward communities. Another important recommendation of the the Committee is with regard to the age of retirement i. e., to rise it from 55 to 58. This age limit should be made compulsory in the case of all non-gazetted employees and not with regard to the gezetted employees only. If this is made compulsory in the gazetted employees, the advancement of all non-gazetted officers will be locked. Only the old bandicoot will rule the root.

I agree with the suggestions made by my colleagues on this side of House that any reform in the administration should be in the interest of the common man. Governmnet should take steps to usher in reforms both in the civic administration and Panchayat Raj Administration, so that these institutions may be of some use to the people at large and not places from where politics are played and peoples' interest are butchered.

In conclusion, I would like to emphasize the need for the publication of annual Administration reports of all the departments as contained in the recommendations of the recommendations of the Administrative Reforms Committee. Public relations should be strengthened in every department, and this should be the main aim of the Government.

Sri G. Sivayya:—Mr. Speaker, Sir, the present Government machinery is an admixture of feudal Nizam's regime and the imperialist regime of the British administered by the bureaucratic centrally-administered service; within this frame-work we are asked to give suggestions to improve it, not to replace it by a new one, suitable for the present circumstances and in the present society. I would like to suggest only two things.

In the Secretariat, each Secretary should be given full responsibility to implement the policies of the Government with full powers of administration as well as of execution. There must be fixing up of full responsibility and he must be taken to task if the policies of the Government are not implemented. It is only then the officials will feel the responsibility and implement the policies of the Government. We must have a place or a stage where we must take them to task. But there is one inherent difficulty. Officers of the Central Services working in the States-like the I. A. S. people-are governed and controlled by the Central Government, but not by the local Ministers. If any disciplinary action has to be taken against them, a report has to be sent to the Central Government and they can only take action. That is the difficulty. We must give them full powers and also responsibilities to them and they must be taken to task for failures.

The next thing is, there should not be any intermediate services between the Secretariat and the districts. There are regional offices. What for ? They are only post-offices. They turn out nothing; they only provide scope for political appointments. Therefore, let there not be any intermediate stations in between the district and the Secretariat. Coming to the district level, there must be an executive officer as suggested in this Report who can have an overall control and supervision of the development

sehemes and above him the District Collector should be a coordinating officer among all the other departmental offiicers. That should be the main principle. Let there not be the R.D.O. between taluk and the district. Formerly all the taluk officers were only non-gazetted; now, every Tahsildar is a gazetted officer. Let there not be an intermediate station to delay the papars. Let there not de any Divisional Officers in between. At the same time let us have through changes at the level; there is no question of waiting and allowing till the Supreme Court gives a decision. Regarding village munsiffs, Let there be a full-time for ihe village munsiff or other village officers who are subject to transfers and promotions. On these broad principles, I am certain that we can improve the existing system though not bring a new system in the place of the present one.

## ANNOUNCEMENT

*re* :—INCLUSION OF NEW MINISTERS IN THE CABINET.

Sri K. Brahamananda Reddy :—I want to make an important announcement, Sir. Sri A. C. Subbareddy, Sri K. V. Narayana Reddy Sri Mohd. Ibrahim Ali, Sri Arige Ramaswamy, Sri V. Satyanarayana rao will be sworn in as Ministers on 4th at 9-15 a.m. at Raj Bhavan. The first four are members of this House and the last one is a member of the Legislative Council and hereafter in the State there will be no distinction as Cabinet Ministers and Ministers of State. All will be Cabinet Ministers.

Sri Vavilala Gopalakrishnayya :—What are the portfolios given to the new Ministers, Sir ?

Sri K. Brahamananda Reddy :—Portfolios will be announced latter. After they are sworn in, the portfolios are allotted.

Sri Vavilala Gopalakrishnayya :—Why could not this decision to add new ministers be made earlier ?

Mr. Speaker ;—Final decision was taken just now:

Sri C.V.K. Rao :—Will there be another instalment of Ministers when the Chief Minister comes back from Delhi.

Mr. Speaker :—There may be instalments, there may be subtractions.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- మినిస్ట్రీమీద ఏదైన ప్రశ్నలు వేస్తారేమో నని శాసనసభ వెళ్ళిపోయేటప్పుడు ఆఖరినిముషంలో తెచ్చిపెడతారు. Why can't it be earliar? ఇదివరకు cabinet ఎంతఉన్నది. ఇకముందు వేయబోతున్నారా? ఏవ departments యిస్తారు? అందువల్ల మనకు ఎంతఉపయోగం ఉంటుంది. అవన్నీ అడగడానికి వీలుఉండేది.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి :—Ladies కు కూడ minister ship యిస్తున్నారా? ఇంతపెద్ద cabinet లో ladies కు కూడ representation యివ్వాలిగదా ? ఎవరికి యిస్తున్నారు? ఇస్తున్నారా లేదా అనేది తెలియాలి.

శ్రీమతి డి. ఇందిర (తెనాలి) :—Ladies కు representation యివ్వ మన్నందుకు నా కృతజ్ఞత. కాని ladies కాబట్టే యివ్వాలంటే మాత్రం నేను ఏకీభవించలేను. మమ్మల్నికూడ మీతోపాటు equal గా చూడబట్టి మేము ఈ రోజు యిక్కడికి రాగలిగినాము. మాలోకూడ efficiency ఉన్నది అంటే యివ్వండి గాని not as a lady candidate అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—వారికి సందేహం వచ్చినది. ఇక్కడ ఉండే వారందరు efficient people. ఎవరిని తీసుకోవలెనో ఆలోచిస్తున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ వైపునుంచి select చేసి యివ్వమంటే చేసి యివ్వ గలిగిన, సమర్థులము ఉన్నాము.

## DISCUSSION IN THE REPORT OF THE ADMINISTRATIVE REFORMS COMMITTEE.

శ్రీ పి. శేషావతారం (పాలకొల్లు):—అధ్యక్షా, ఈ పరిపాలనా సంస్కరణలు ప్రజలకు అనుకూలంగా ఉన్నవని భావించడం లేదు. ఈ నాడు ఉన్న పరిపాలనా విధానంలో అవినీతి, లంచగొండితనం బంధుప్రీతి ఆశ్రిత పక్షపాతం ఎక్కువగా ఉన్నట్లు కన్పిస్తున్నది. దుబారకూడ చాల ఎక్కువగా అవుతున్నదని మనవిచేస్తు న్నాను. పంచాయితి సమితులలోముఖ్య సేవికులు, గ్రామ సేవికలు E.O. industries వీరందరు అనవసరంగా ఎక్కువగా ఉండడం జరుగుతున్నది. ముఖ్య సేవికులు మొదలైనవారు తాళాలు హార్మనీలు supply చేస్తారు. వాటివల్ల వచ్చే ఫలితం ఏమి లేదు. ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప చిరతలు, తాళాలవల్ల పొందే లాభం ఏమిలేదు. ఈ విధానాన్ని మార్చి ఈ సిబ్బందినికూడ తక్కువచేసి పరిపాలన పటిష్టంగా చేయాలని మనవిచేస్తున్నాను. ఎక్కువ జాప్యం జరగకుండా జాగ్రత్తగా చూడమని మనవి చేస్తున్నాను. కాలవిలంబనం లేకుండా ఏ file అయినా సరే త్వరగా వచ్చేటట్లు చూడమని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో మామూలు ప్రజలకు ఎక్కువ సౌలభ్యం, సౌఖ్యం చేకూర్చమని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, ప్రభుత్వరంగం యొక్క సంస్కరణల గురించి గౌరవ సభ్యులు చాలమంది విపులంగా మాట్లాడినారు. ప్రభుత్వరంగాన్ని సంస్కరించాలనే సమస్యవచ్చినది అంటే ప్రభుత్వరంగంలో సంస్కరణ తప్పి ఉన్నదని అర్థం అవుతుంది. పనులు జాప్యం కావడం, అక్రమం అన్యాయం వల్లనే ప్రజలకు ప్రభుత్వం మీద అసంతృప్తి ఏర్పడినదని స్పష్టంగా తెలుస్తున్నది. దీనికి కారణాలు మూడు Influence, Corruption, Fraud. Influence వల్ల చాలమంది సామాన్య ప్రజలకు అన్యాయానికి గురి అవుతున్నారు. ఉద్యోగ సంపాదన విషయంలో యిది అమాయిక ప్రజానీకాన్ని చాల బలిగొంటున్నది. ఏ డిపార్టుమెంటులోనైనా vacancies ఏర్పడి నప్పుడు ఆ vacancies మంత్రులద్వారా అయితే ఏమి రాజకీయ నాయకుల influence తో నేమి మొదటనే fill up అయిపోయి nominal గా advertisement చేయడమువల్ల అమాయక ప్రజలు వాటికి ఎగబ్రాకి అనేక రకాలైన యిబ్బందులు పడడం సామాన్యంగా జరుగుతున్నది. రాజకీయ ఒత్తిడి, రాజకీయ ప్రభావం ప్రభుత్వం మీద పడనీయకుండా చేయగలిగినట్లయితే ఏ మాత్రం మార్పులు

లేకుండా పరిపాలన సౌలభ్యంగా జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. ఈనాడు జరుగుతున్న పరిపాలన సంస్కరణ బాగా పరిశీలించినట్లయితే తక్కువ rank లో ఉన్న N.G.O. లలోనే U.D.C. level తక్కువైనటువంటి వారిని retrench చేసే అవకాశాలు కలుగుతున్నాయి. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆలస్యం తప్పిపోయి చురుకుదనం రావాలంటే U.D.C. level క్రింద ఉన్నటువంటి వాళ్ళ ద్వారానే జరుగుతుంది. ఎందుకంటే—సెక్రెటరీస్, తరువాత గెజిటెడ్ ఆఫీసర్సు ఎంతసేపూ తమ హూందాతనాన్ని కాపాడుకొనడానికి ప్రయత్నిస్తూ వుంటారు. అందుకుగాను పనినంతా క్రిందవున్న వారిపైకి త్రోసివేస్తూ వుంటారు. అందుచేత, అడ్మినిస్ట్రేషన్ సులభంగా రన్ కావాలంటే క్రిందవున్న ఎన్. జి. ఒలకు సరియైన జీత భత్యాలు ఏర్పాటుచేయడం చాలా అవసరం. వారి డ్యూటీస్‌పై ఎటువంటి రాజకీయాల వత్తిడిలేకుండా చూడడం కూడా చాలా అవసరం. అప్పుడే ప్రభుత్వ యంత్రాంగం చక్కగా, సాఫీగా నడవడానికి వీలుకలుగుతుందని మనవిజేస్తున్నాను. ఇంక కొన్ని డిపార్టుమెంట్సులో యితరులకు ఎక్కువగా అవకాశం కలగజేయడానికని పెంచుకుంటూ పోతున్నారు. ఉదాహరణకు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటును తీసుకోండి. అక్కడ ఇద్దరు డైరెక్టర్సు వుండవలసిన అవసరం లేదనుకుంటున్నాను. ఎందుకంటే అక్కడ డైరెక్టర్ చేయవలసిన పని ఏమీలేదు. డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వున్నారు. ఇనస్పెక్టర్సు వున్నారు. మరొక డైరెక్టరు పోస్టు క్రియేట్‌చేయడంవలన ఆయనకు అప్పగించే పని ఏమీ లేకపోవడం వలన ఆయన జూనియర్ ఇనస్పెక్టరు చేసే పని చేస్తున్నారు. మారుమూల పల్లెలలో వున్న చిన్న చిన్న స్కూల్సును తనిఖీ చేయడం, రిపోర్టు వ్రాయడం. ఈ పని ఆయన చేస్తూవుండడంవలన ఇనస్పెక్టింగ్ ఆఫీసర్సుకు పని యివ్వడానికి అడ్డంగా వున్నది, ఇది సక్రమంగా ఎవరి డ్యూటీ వారు చేయడం క్రిందకురాదు. ఇటువంటి డబుల్ పోస్ట్సు వున్నచోట వాటిని తగ్గించవలసిన అవసరం ఎంతయినా వున్నది. తత్ఫలితంగా మనం కొంత పొదుపును సాధించడానికికూడా అవకాశం కలుగుతుంది. ఇంక, యం. యల్. ఎలుగాని, మంత్రులుగాని, ఎవరి ఇన్‌ఫ్లుయెన్స్ యీ ఎప్పాయింట్స్‌మెంట్సులోగాని, యితరత్రాగాని పడకుండా చూడాలి; రెకమెండేషన్స్‌లేకుండా చూడాలి. అప్పుడు జాప్యం తగ్గడానికి, పని సమర్థవంతంగా జరగడానికి వీలుకలుగుతుందని మనవిచేస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలుతెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. బి. రాజు:—అధ్యక్షా, శాసనసభా సభ్యులు అనేకమైన ఉపయోగకరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం కాబినెట్ లెవెల్‌లో—యీ రిపోర్టులో చేయబడిన 125 రికమెండేషన్స్ విషయంలో నిర్ణయం తీసుకోలేదు. శాసనసభలో చర్చ జరిగిన తరువాత యిక్కడ వెలిబుచ్చే అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటే అందరికీ ఆమోదయోగ్యంగా వుంటుందని యీ చర్చ ఏర్పాటు చేయబడింది. దీనివలన ప్రభుత్వానికి తగినంత లాభం కూడా కలిగింది. ముఖ్యంగా, యిప్పుడు నేను చెప్పే ఏ విషయం కూడా ప్రభుత్వ అభిప్రాయంగా నేను చెప్పడం లేదు. ఈ కమిటీలో నేను ఒక సభ్యునిగా వున్నాను కాబట్టి, ముఖ్యమైన పార్టీల ప్రతినిధులు కూడా యిందులో యీ కమిటీలో వున్నారు కాబట్టి, యీ రిపోర్టు ఏకగ్రీవంగా అందజేయబడింది కాబట్టి, ఆ కమిటీలో జరిగిన ఆలోచనలకు, యీ

రికమెండేషన్స్‌కు వెనుకవున్న విషయాలను దృష్టిలో పెట్టుకొనడానికిగాను కొంత లాభకరంగా వుంటుందని నేను మాట్లాడుతున్నాను. ప్రభుత్వం యొక్క కార్యక్రమాన్ని మనం స్థూలంగా ఆలోచించినట్లయితే మూడు భాగాలుగా మనం అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం యొక్క ఫంక్షన్స్ మూడు. ఒకటి_రెగ్యులేటరీ ఫంక్షన్; శాసనాన్ని అమలు జరపడం, శాంతి భద్రతలను కాపాడడం. రెండు_ప్రభుత్వ ఖర్చులకొరకుగాని, లేక యితర వ్యవహారాల కొరకుగాని టాక్సు కలెక్టు చేయడం మరొక ఫంక్షన్. మూడు_యీ నవీన యుగంలో ఒక పెద్ద కార్యక్రమంగా తయారైన డెవలప్‌మెంటల్ ఫంక్షన్. ఇప్పుడు యీ కమిటీ యిచ్చిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్ ప్రకారం—మొదటి రిఫరెన్స్‌లో_ప్రజాస్వామ్యం ఏర్పడిన తరువాత యీ దేశంలో, యీ వెల్‌ఫేర్ స్టేట్ నిర్మాణంలో, కొత్తగా వచ్చిన బాధ్యతలను యీ ప్రభుత్వ యంత్రాంగం మోయగలదా? లేకపోతే అందుకు అనుగుణంగా దీనిని ఏ విధంగా మార్చవలయును? అనేది వున్నది. కాని. యీ రెగ్యులేటరీ ఫంక్షన్స్ విషయంలో ఏమీ లేదు. ప్రజలు పన్నులు వసూలు చేసే విషయంలోగాని, లేక లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడంలోను, జైల్స్ లేక కోర్టుస్ వీటిని మెయిన్‌టెయిన్ చేసే విషయంలోగాని దేశాభివృద్ధి, సోషల్ అండ్ ఎకనామికల్ డెవలప్‌మెంట్—యేదయితే ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని నిర్వహిస్తున్నదో ఆ కార్యక్రమాలు, వాటికి సంబంధించి చేస్తున్న చట్టాలు, పాలసీలు వీటిని గూర్చి ఎక్కడకు వెళ్లినా ప్రజలు విమర్శించడం లేదు. ప్రభుత్వం యొక్క విధానాలను వారు యీనాడు విమర్శించడం లేదు. రూలింగ్ పార్టీ యొక్క, కాంగ్రెసు విధానాలను వారు విమర్శించడం లేదు. పార్టీలలో అభిప్రాయభేదాలు వుండవచ్చు.—కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయాలు ఒక విధంగా వుండవచ్చు. స్వతంత్రపార్టీవి ఒక విధంగా వుండవచ్చు. ఏది ఏమయినా మనం నిశితంగా చూసినట్లయితే కాంగ్రెసు ప్రభుత్వాలుగాని, కాంగ్రెసుపార్టీ అనుసరిస్తున్న విధానాలనుగాని ప్రజలు అంత నిరాకరించడం లేదు. మన ప్రజలు విమర్శిస్తున్నదెక్కడంటే—యీ కార్యక్రమాలు అమలులో జరుగుతున్న జాప్యాన్ని గూర్చి. ముక్తసరిగా, సట్‌పెన్‌లో చెప్పాలంటే డిలె గూర్చి. ప్రభుత్వం యొక్క వ్యవహారాలలో ఆలస్యం ఎక్కువగా వుంది అనే విమర్శ వుంది. ఈ జాప్యం వల్లనే అనేకమైన అవాంఛనీయమైన........

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మనకువున్న సమస్యలను వారు మినిమైజ్ చేస్తున్నారు. పారెలెల్‌లైన్‌లో పోతున్నామన్నట్లుగా మాట్లాడుతున్నారు. 'ఒక్క జాప్యం మాత్రమే మిగిలింది' అంటే_మేము మాట్లాడినదంతా పొరబాటా, లేకపోయినట్లయితే వారు మాట్లాడుతున్నది పొరబాటు అవుతుంది.

శ్రీ వి. బి. రాజు:—అందువలన, యీ జాప్యంవలన_అవాంఛనీయమైన విషయాలు కొన్ని పైకి వస్తున్నవి. ఇందులో ముఖ్యంగా కరప్షన్ అయినా, మరొకటైనా దానికి ముఖ్యమైన కారణం డిలే అని భావించబడింది. కరప్షన్‌కు అనేక కారణాలు యింకా వుండవచ్చు. సమాజములోని పరిస్థితి, దేశంలోని పేదరికం, అజ్ఞానం కారణం కావచ్చు. మన దేశంలోని సామాజిక వాతావరణం ముఖ్యమైన కారణం కావచ్చు. మన ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించినంతవరకూ యీ జాప్యాన్ని, యీ ఆలస్యాన్ని, యీ డిలేను, కర్టెయిల్ చేస్తూ, కరప్షన్ కూడా

తక్కువ చేయడానికి—'Corruption is a result of so many other factors. అనే ఉద్దేశంతో యిప్పుడు యీ చర్చ ప్రారంభమయింది. అందువలన. యీ రిపోర్టు చదివితే తెలిసేది - దీనిపైననే ఎక్కువ కేంద్రీకరించడం జరిగింది. ప్రతి చోటా డిలె అనేమాట ఉపయోగించక పోయినప్పటికీ, అందుచేత మార్పు ఎక్కడ తీసుకురావాలి ? అనే సమస్య కూడా మనముందు వున్నది. ఈ మార్పు ఎక్కడ తీసుకురావాలి ? ఒకటి—స్ట్రక్చర్‌లో, నిర్మాణంలో. ప్రభుత్వ యంత్రాంగపు నిర్మాణంలో మార్పు. రెండవది—రూల్సు అండ్ రెగ్యులేషన్స్—ప్రభుత్వ యంత్రాంగపు విధులు, దానికి ఏర్పాటు చేసిన శాసనములు, నిబంధనలలో మార్పు తీసుకురావాలి. మూడవది — యీ రెండింటికంటే ముఖ్యమైనది, హ్యూమన్ ఫాక్టర్—పర్సనల్, రిక్రూట్‌మెంట్‌లో వారి స్కేల్స్ ఆఫ్ పె. వ్యక్తిత్వం యీ హ్యూమన్ ఫాక్టర్‌లో మార్పు తీసుకురావాలి. ముఖ్యంగా స్ట్రక్చర్, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, పర్సనల్ యీ మూడు విషయాలపై యీ రికమెండేషన్స్ ఎక్కువగా వున్నవి. చర్చకూడా వీటిపై ఎక్కువగా జరిగింది కాబట్టి నేను వీటి గూర్చి మనవిజేస్తాను. మొదట—స్ట్రక్చర్. తొమ్మిది స్టేజెస్‌తో యీ ప్రభుత్వ యంత్రాంగం వున్నది. It is a structure of nine storeys and without a lift ఉదాహరణకు—పంచాయతీ బోర్డు, సమితి, తాలూకా, సబ్-డివిజన్, డిస్ట్రిక్టు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంటు, సెక్రెటేరియెట్, చివరకు కాబినెట్ యీ మొదలైనవి యీ తొమ్మిదింటిలో వున్నాయి. మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత యిన్ని అడ్మినిస్ట్రేషన్‌లో యిన్ని టియర్స్ అవసరమా ? యిన్ని స్టేజెస్, యింత వడపోత అవసరమా ? బ్రిటిష్‌వారి కాలంలో వారి ప్రతినిధులు వుండేవారు కాబట్టి, వారి క్రింద పరిపాలనలో వుండే వారిపై నమ్మకం లేక చెక్స్ కొరకు, సూపర్‌విజన్ కొరకు, వారు నష్టపోకుండా వుండడం కొరకు అనుమానంతో యీ విధంగా ఏర్పాటు చేశారు.

పైనా కార్యక్రమం ఎక్కువ అయితే హారిజాంటల్ గ్రోత్ కావాలి కాని వర్టికల్ గ్రోత్ ఇంత అవసరం లేదు. స్వరాజ్యం వచ్చిన తరువాత ప్రజలదే అధికారం అయినతరువాత ఇన్ని చెక్స్ అనవసరం. అపనమ్మకం అనవసరం అనే భావంతో యీ సూచనలు వచ్చాయి. ఫస్టు ఫండమెంటల్— అన్ని టైయర్, ఇంత అడ్మినిస్ట్రేషన్ మనకు అనవసరం. కాగితాలు క్రిందినుంచి పైకి, పైనుంచి మరల క్రిందికి రావడం ఇదంతా అనవసరం. కాబట్టి యీ యంత్రాంగంలో కొన్ని అంతస్తులు రిలేచేయాలని చెప్పింది. రీజినల్ సెటప్ అనవసరం, సబ్ డివిజనల్ సెటప్—ఒక గ్రామం నుంచి జిల్లావరకు వచ్చి, ఆ జిల్లానుంచి గవర్నమెంటుకు వస్తే చాలు అనుకున్నాము. ఈ మధ్యలో అంతస్తులు ఏర్పాటు చేసుకుంటే—ఉన్న అధికారాలను డెలిగేట్ చేసి పనులు తీసుకోవాలి కాని— ఒక డైరక్టరు వున్నాడంటే వారు రెండు మూడు మంది డెప్యూటీ డైరక్టరు కావాలని కోరుకున్నారంటే— ఆ పనికి వారికి అధికారాలు యివ్వాలని కాదు. పనులు—చాకిరీ వారు చేయాలి. ఆ కాగితాలు ఆర్డర్సు కోసం మరల వీరిదగ్గరకు రావాలి. దానివల్ల ఉపయోగం ఏమి వుంటుంది ? రీజినల్ డైరక్టరును వేసినట్లయితే అతనికి సంపూర్ణాధికారాలిచ్చి ఆపని అక్కడే చేసేయి, ఆ అధికారాలు నీవే నిర్వహించు అంటే బాగుంటుంది. కాని

ఇప్పుడు అట్లాకాదు. అతను సూపర్‌వైజ్ చేసి ఇతనికి మళ్లా రిపోర్టు పంపించాలి. ఈ టైర్స్‌వల్ల ఎక్కువ ఆలస్యం అవుతోంది. నిన్న మొన్న చర్చలలో ప్రభుత్వం ఇంత మందిని తగ్గిస్తామని అది ఎఫిషియన్సీ కోసం చేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెబుతుంటే ఎవరూ నమ్మలేదు కాని అది ఒక ముఖ్యమైన కారణం. అది కేవలం వాదనకోసం చెప్పింది కాదు ఎక్కువమందిని ఎందుకు పెడుతున్నారంటే తమ నిర్ణయాలు ఇతరులు తీసుకోడానికి కాదు. తాము పని చేయకుండా ఇతరులచేత పని చేయించి, ఆ పనులమీద నిర్ణయం తాను తీసుకోడానికి మాత్రమే ఇంత ఎక్కువ మంది కావాలని అడుగుతున్నారు కాని నిజంగా ఇంతమంది అనవసరం. ఆలోచిస్తాడు సూపర్‌వైజ్ చేస్తాడు, పరిశీలిస్తాడు — కాని వెంటనే అక్కడే నిర్ణయం కూడ యిస్తే ఎంతో పని అవుతుంది. ఇంతమంది వుండవలసిన అవసరం లేదు. ఈ టైయర్స్‌లో కొన్ని తీసేయాలనే విషయం వుంది. పైనుంచి మార్పు రావాలి. బద్రివిశాల్ పిట్టీగారు మాట్లడేటప్పుడు నేను చెప్పాను. సెక్రటరీ మీద బాధ్యత పెట్టకూడదు. అతనికి అధికారం యివ్వకూడదు అంటే వారు పొరపాటు ఊహించారు అది అడ్మినిస్ట్రేషన్ రిస్పాన్సిబిలిటీగాని పొలిటికల్ రిస్పాన్సిబిలిటీకాదని చెప్పాను. ప్రభుత్వం యంత్రాంగంలో మంత్రులు 6 నెలలుండవచ్చు. మూడు రోజులు వుండవచ్చు. 5 ఏండ్లు వుండవచ్చు. దె ఆర్ నాట్ పర్మనెంట్ సర్వెంట్స్. పర్మనెంటు యంత్రాంగంలో ఒకరిమీద బాధ్యత పెట్టాలి. గవర్నమెంటు వుండవచ్చు పోవచ్చు లేక గవర్నర్ రూల్ రావచ్చు. ఎవరు వచ్చినా. ఎవరు పోయినా ప్రభుత్వ యంత్రాంగంలో సక్రమంగా నడుస్తున్నదానికి ఆటంకం రాకూడదు. ప్రజలకు యిబ్బంది కలుగకూడదు. కాంగ్రెసు పార్టీయే కాదు. ఇతర పార్టీలు కూడ ప్రభుత్వంలోకి వస్తున్నాయి కనుక యీ ప్రభుత్వ యంత్రంలో ఒకరి మీద బాధ్యత అకౌంటబిలిటీ పెట్టాలి. ఈ వేళ ఎవరిమీద బాధ్యత లేదు. హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటును అడిగితే నేను ఏమి చేయాలి, గవర్నమెంటుకు ప్రపోజల్స్ పంపించాను సెక్రటేరియట్‌లో వుంది అంటారు. సెక్రటేరియట్‌లో సెక్రటరీగారు హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు కంప్లీటు ప్రపోజల్స్ పంపించలేదు, డిటెయిల్స్ లేవు. మళ్లా క్వైరీవేసి పంపించాము, దానికి జవాబు రాలేదు అంటారు. ఈ రెండూ అయిన తరువాత, ఫినాన్స్ డిపార్టుమెంటు దగ్గర ఆగిపోయింది అంటారు. ఫినాన్స్ వారు వీరంతా దొంగ లెక్కలు పంపించారు. ఇవి నమ్మదగినవి కావు. ఇది అనవసరం డబ్బు లేదు, ఒప్పుకోము అంటారు. ఈవిధంగా అంతఃకలహాలవల్ల — ఒకరితో ఒకరు సహకరించకపోవడంవల్ల — There is a search for Universal scape-goat. గ్రామాధికారిమీదనో, లేక ఆఫీసు ప్యూనుమీదనో పడుతుంది. ఎవరూ బాధ్యత తీసుకోకుండా యింకొకరిమీద నెట్టేయడానికి ప్రయత్నం. ఇంకొకటి ఏమంటే — మనం ప్రతిదానికి విమర్శించడంవల్ల ఏ డెసిషను తీసుకుంటే ఏమి ప్రమాదమోనని ప్రతివారు ఎవేడ్ చేస్తున్నారు. నా అనుభవం ప్రకారం యీ దేశంలో యీనాడు ఒక వ్యక్తి కూడ నిర్ణయం తీసుకోడానికి తయారుగాలేడు. అందుకనే, ప్రతిదానికి కమిటీ ఏర్పాటు చేయవలసి వుంటోంది. ఒకరిని నమ్మలేము, ఇద్దరు మనుషులు అయితేకాని నమ్మడానికి అవకాశం లేదు. ఇద్దరు ముగ్గురు వుంటనేగాని లేకపోతే ఆ నిర్ణయం న్యాయమైనది కాదనే భావం వచ్చింది. ఈ ఇద్దరు ముగ్గురు కలవడం, ఏకగ్రీవంగా

నిర్ణయం తీసుకోవడం, అది సరియైన నిర్ణయం కావడం – యీ విషయాలుకూడ ఆలోచించదగినవే. ఇవన్నీ ఆలోచించి కమిటీ ఏమి అంది అంటే ఇప్పుడు సెక్రటరీటు గవర్నమెంటు అని వున్నవారిమీద భారం పెట్టాయన్నారు. ఆ సెటప్ ఆలోచిస్తే మినిష్టరు, సెక్రటరీ టు గవర్నమెంటు, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు. మినిస్ట్రీ అంటే — మినిష్టరు, సెక్రటరీ వేరు వేరు కాదు. దె ఆర్ టు పార్ట్సు ఆఫ్ ది సేమ్ హోల్. వీరిద్దరిని మినిస్ట్రీ అని వ్యవహరిస్తారు. ఇప్పుడున్న పరిస్థితులలో సెక్రటరీలు ఇండిపెండెంటుగా వ్యవహరించడానికి అవకాశం లేదు. ప్రతిదానికి మంత్రిదగ్గర సంతకాలు తీసుకోవాలి. అసలు సెక్రటరీ పవర్సు ఏమిటి? మినిష్టరు పవర్సు ఏమిటి? వీరిద్దరి మధ్య సంబంధాలు ఏమిటి — యీ డెఫినిషను ఏమీ లేదు. కాని, సెక్రటరీలు మినిష్టరులు కలుస్తున్నారు అనుకుంటున్నాము. సెక్రటరీ మంత్రికి సలహా యిస్తాడు అనుకుంటున్నాము, కాని అట్లా జరగడం లేదు. వెనుక నేను వున్న ప్రభుత్వాలలో కూడ ప్రజాస్వామ్యం వచ్చి, ప్రజల కోరికలు ఎక్కువ అయినతరువాత మినిష్టరు, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు వీరిద్దరే ఒకరితో ఒకరు కలిసి కార్యక్రమం నడుపుతున్నారు. సెక్రటరీ అసలు పిక్చరులో లేడు కమిటీముందుకూడ యీ విషయం వచ్చింది. నిజంగా ధర్మంగా చెప్పు, యీ రాజ్యంలో నీ కంట్రిబ్యూషను ఏమిటి అని అడిగాము సీనియర్ ఆఫీసర్సును. మంత్రిగారు అడిగితే ఏమైనా చెబుతాడు. హి హాజ్ బికం ఎ లూజ్ లింక్ యిన్ ది చైన్. (He has become a loose link in the chain.) అందుచేత ఎక్జిక్యూటివ్ రెస్పాన్సిబిలిటీ సెక్రటరీ మీద వుండాలి. పాలసీమీద మంత్రిగారికి సలహా యివ్వడమే కాకుండా మంత్రిగారికి వున్న కోరికను ఇంటర్‌ప్రెట్ చేయడమే కాకుండా, దానికి ఒక స్వరూపమిచ్చి సహాయపడడమే కాకుండా, లీగల్ షేప్ యివ్వడమేకాక అమలు చేయడానికి బాధ్యత కూడ వారిమీద వుంచాలి. అందువల్ల మొట్టమొదటి నిర్ణయం ఏమంటే — సెక్రటేరియట్, హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు అనేవి [illegible] వుండవక్కర లేదు. రెండింటిని కలుపుదాము. సెక్రటేరియటును రద్దు చేయడం [illegible] ఆఫ్ డిపార్టుమెంటును బలహీనపర్చడం కాదు – యీ రెండింటికీ అంతదూరం అనవసరం కాబట్టి ఒకే ఎండిటీగా చేద్దాము అనుకున్నాము. ఇప్పుడు మనదగ్గర 12 సెక్రటేరియట్ డిపార్టుమెంట్సు వున్నాయి 86 హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సు వున్నాయి. ఇది ఊరికే పెరిగిపోతున్నది — హారిజంటల్ డెవలప్‌మెంటు. Automisation of the administration. Under the pretext of specialisation, every day a department is growing. కో ఆర్డినేషను లేకుండా పోతోంది. ఇంటర్ డిపార్టుమెంటల్ క్రాస్ రిఫరెన్స్ చాలా అవసరమవుతున్నాయి. 86 హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్సును 60 కి తగ్గిద్దాము అనుకున్నాము. ఈ 60 ని రేషనల్‌గా 12 డిపార్టుమెంటుల — సెక్రటేరియటు — పంచుదాము — లైక్ డిపార్టుమెంట్స్ టు బి బ్రాట్ అండర్ వన్ గ్రూప్ అరిథ్‌మెటికల్‌గా 12 సెక్రటేరియట్ డిపార్టుమెంట్సును డివైడ్ చేస్తే ఒక్కొక్క గ్రూపుకు 5 వస్తాయి. ఈ 5 డిపార్టుమెంట్సుకు హెడ్ ఆఫ్ డిపార్టుమెంట్స్ వుంటారు. పైన సెక్రటరీలు వుంటారు. అంటే 5 ప్లస్ 1 మొత్తం 6. వీరంతా ఒక ఫామిలీ అవుతుంది. సెక్రటరీ యూజ్ ది హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్‌లో కూడా సీనియరు పీపుల్‌ను we can designate them as Joint Secretaries for the purpose of submitting papers to the Minister direct

without referring to the Secretary. అది ఆ సమయంకూడ సంపాదించడానికి వీరిని ఒక టీముగా తీసుకొని వీరిమీద బాధ్యత పెట్టితే యీ పని ఇంతకంటె త్వరితంగా జరుగుతుందని మొట్టమొదటి విశ్వాసం.

ఇంత చేసినప్పటికి కూడ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు ఒక ప్రపోజలు పంపిస్తే అది సెక్రటేరియట్ డిపార్టుమెంటుకు పోతే, అక్కడ సూపరింటెండెంట్ దగ్గరనుంచీ క్వెరీస్ మొదలు పెడతారు. ఇవన్నీ దాటిన తరువాత ఫినాన్సు సెక్రటేరియేటుకు పోతుంది. అక్కడ కూడ యీ విధంగానే జరుగుతుంది. దీనివల్ల సామాన్య కార్యక్రమం కూడ ఆలస్యమవుతోంది. ఇంతమంది జీతం వ్యర్థంకదా. అందువల్లనే నష్టం అవుతోంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 5 డిపార్టుమెంట్సు వుండే వారిపైన సెక్రటరీ వుంటారు. వీరిని జాయింటు సెక్రటరీస్ అంటాము అన్నారు. అయితే అది ఒక బోర్డు క్రింద తయారవుతుందా ?

శ్రీ వి. బి. రాజు :— ఇట్ యీజ్ ఎ కాంప్రొమైజ్. అసలు బోర్డు సిస్టం తప్పుకాదు. ఈనాడు ఇండియా గవర్నమెంటు అడ్మినిస్ట్రేషను తీసుకుంటే బై అండ్ లార్జ్ బోర్డుల సంఖ్య పెరుగుతోంది. బోర్డులవల్ల ఉపయోగం వున్నది. రెవిన్యూ బోర్డును దృష్టిలో పెట్టుకొని నేను యీ విషయం చెప్పడం లేదు రైల్వే బోర్డు ఫంక్షను చేస్తున్నది. అది కార్పొరేషను కాదు. కంపెనీకాదు. డిపార్టుమెంటు కాదు. దానికి తగిన ఎల్బోరూం వుంది. పవర్సు వున్నాయి, ఫ్రీడం వుంది. కమర్షియల్ ఆర్గనైజేషను అయినప్పటికి ఎఫిషియంటుగా పని చేస్తున్నది. ఇది ఒక బోర్డు కాదు. ఒక టీమ్ అని ఉపయోగిస్తున్నాము. It is a group. It is a team.

ఈ వేళ Finance Secretariat, Administrative Secretariat రెండూ ఉన్నాయి. Head of the department కు రెండూ భూతాలు, సభలో కూడా చర్చ అయినది. [illegible] ప్రపోజల్సు వచ్చినపుడు కూడా అందులో వేలు పెడుతూంటారు. Personnel sanction వచ్చినపుడు ఎంత మంది ఎల్. డి. సిలు కావాలన్నపుడు అయిదుగురిని వారు అడిగితే ముగ్గురినే ఇస్తాము అంటారు, ఆఖరుకు బేరం నలుగురు. ఇంత examination వల్ల జరిగింది ఏమిటంటే ఏమీ లేదు. మరల revised proposals వస్తాయి. ఈ రకమైన delays కావడం వల్ల—outside the purview of the Head of the Department internal గా రెండు మూడు organisations పెట్టాలని అన్నాము. ఒకటి secretariat cell—ప్రభుత్వం పరిశీలించవలసిన కేసులుంటే ఈ family లోపలనే ఒక cell ఉంటుంది. అంత పెద్ద సెక్రటేరియట్ కాదు. cell అంటే—it is actually a complete unit and e tity by itself. పెద్ద hierarcy ఉండదు. ఇద్దరు ముగ్గురు ఆఫీసర్లు, clerks, stenographers ఉంటారు. వారు ఎప్పటి కప్పుడు dispose of చేస్తూంటారు. Precedents, noting ఉండదు. It is only just a slight examination from the point of view of the Government whether the Heads of Departments are acting in their own way. It is a small check. బడెటు అయిపోయింది. అందులో details ఇచ్చారు. మరల Finance Secretariat కు పోవలసిన అవసరం లేదు.

Financial Adviser ను ప్రతి డిపార్టుమెంటుకు ఇవ్వలేదు కనుక ఒక గ్రూపుకు ఇస్తున్నాము. కనుక it is a finance cell. ఈ రెండింటి ఉపయోగం ఏమిటంటే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: —12 డిపార్టుమెంటులకు ఉంటారా?

శ్రీ వి. బి. రాజు: —ఉంటారు. ఏదైనా ఒక స్కీము ఉంది అనుకోండి, ఇక్కడనే ladder system అనే ఒక idea వచ్చింది. Delegation of authority అనేది ఉండాలి. సెక్రటరీ తన చేతులలో నుంచి Head of the Department కు delegate చేస్తాడు, అతడు డిప్యూటీ డైరక్టరుకు డెలిగేట్ చేస్తాడు. Maximum delegation of authority must take place. ఒక డిప్యూటీ డైరక్టరుకు అథార్టీ ఇవ్వబడింది. Within the four corners of that authority, he prepares a scheme, అది secretariat cell లోనికి పోతుంది, తన level లో ఉన్న ఆఫీసరు అక్కడ examine చేస్తాడు If he agrees, he okays it. తరువాత finance cell లోనికి పోతుంది. తన లెవెలులో ఉన్న ఆఫీసరు ఉంటాడు, He okays it. If the three agree then orders may be issued and simply the information may be sent to the Secretary. They need not send the papers to him. ఏ level లో అక్కడ authority delegate అయినదో ఆ level అయిపోతే O. K. orders are issued. Disagreemant ఉంటే — the paper is immediately sent to the Secretary, who is the Head of the Departmenit and his orders are final Even on financial matters the scheme is like ths- every head of the group is the Financial Secretary. ఇది బ్రిటిషుగర్నమెంటులో ఉన్న powers. Every Seorertary has financial powers. The Finance Secretary and Secretary, whatever it is, he is only for controlling the expenditure. Broad గా బడెటు వ్యవహారం చేసుకోడం కాని day to day adiministration లో వారి వద్దకు [illegible] Every Secretary is a senior man and he is a responsible [illegible] him with these powers. Secretariat cell, finance cell [illegible] ఏ level లో scheme అక్కడనే okay అయిపోయి orders issue చేయబడతాయి, పైకి రావలసిన అవసరం లేదు. ఇదికాక మరొక రెండు cells కావాలి, ఒకటి vigilance cell, రెండవది public relations cell, Vigilance అంటే దొంగలను పట్టుకోడం trat వేయడం అనుకుంటాము. ప్రతివాడు ఈ దేశంలో దొంగ అని న్యాయ వంతుడని వాడు ఒప్పించ లేకపోతే దొంగ అనే అభిప్రాయం ఉంది. అది పొరపాటు. దొంగతనానికి కారణమేదో ఆ conditions తీసివేస్తే దొంగతనం జరుగదు. Files ఎక్కడ delays అవుతున్నాయి, ఎక్కడ అవుతున్నారు, which officer has failed to take a decision. We shall not punish an officer immediately because he has taken a wrong decision. Wrong decision is the result of wrong thinking, but it may not be deliberate. We must punish an officer if he has refused to take a desision or if he has avoided to take a decision. That is more important in this country. ఈ దృక్పథం మనకు రావాలి. Vigilance cell ఉద్దేశం ఏమిటంటే పేపర్లు ఎందుకు delay అవుతున్నాయి. ఏ సెక్షన్‌లో delay అవుతున్నాయి. ఏ intention తో delay చేస్తున్నారు—it is a continuous watch on the mehods and results and not on the character of the persons. Every-

body is honest and honesty is relative. కనుక ఇది కాదు దృక్పథం. Vigilance cell గవర్నమెంటు lubricate అయినదా లేదా—modern administration must depend upon technology. కాగితాల మీదనే కాదు, టెలిఫోన్ మీద పని చేసుకోవాలి. తక్షణమే decision తీసుకుని ఆర్డర్లు issue చేసిన తరువాత మినిస్టరు information కు పంపినా చాలును. ఇటువంటి విశ్వాసం మనకు రావాలి. ఇక అయిదు నిముషాలలో ముగిస్తాను. Public relations cell కూడా ఉండాలి. ప్రజలకు అన్ని విషయాలు తెలియజేయాలి. Public relations are not mere publicity. It is much more than publicity. Details అన్నీ ఉన్నాయి. District administration కు వచ్చేసరికి జిల్లా పరిషత్తుల కోసం వేరే Executive officer ను ఇచ్చి మొత్తం డెవలప్‌మెంటు జిల్లా పరిషత్తు క్రిందకు తీసుకురావాలని సూచన చేసారు. ఈ మధ్య tiers అనవసరం. గ్రామానికి వెళ్ళిన తరువాత కూడా ఒక important point ఉంది. ఈ రాష్ట్రంలో అనేక ఏజెన్సీలున్నాయి. వాటన్నింటికి పన్నులు వేయడానికి అధికారం ఇచ్చాము. ఎవరు పన్నులు వేసినా పన్నులు వసూలు చేసే ఏజెన్సీ మాత్రం ఒక్కటే ఉండాలి ప్రజలు పన్నులు ఇవ్వడానికి బాధపడడం లేదు. పదిమంది వచ్చి ఈగల మాదిరి పీక్కుతింటుంటే బాధగా ఉన్నది. Village Officer ను ఈ frame work లోనికి తేవాలి. గ్రామ పంచాయితీని village officers institution ను రెంటిని దగ్గరకు తీసుకురావాలి. పంచాయితీ పన్నులైనా ప్రభుత్వ పన్నులైనా village officer వసూలు చేయాలని సూచన చేసారు. Personnel విషయాలు చాలా ఉన్నాయి. కరప్షన్ విషయంలో ఎ.సి.బి. ని ఇంకా బలం చేయాలి. విజిలెన్సు కమిషన్‌కు ఎక్కువ అధికారాలు ఇవ్వాలి. కరప్షన్ అనేది—it is not a monopoly of the permanent services. But it is actually the claim of everybody and anybody can become corrupt and uncorrupt too. Non-officials విషయంలో కూడా ఎక్కడ ప్రభుత్వం డబ్బు ఇవ్వబడుతున్నదో, కోఆపరేటివ్స్ అయినా మరొక సంస్థలైనా, ప్రభుత్వ డబ్బు సహాయంతో వ్యవహారిస్తున్న అన్ని సంస్థలలోను నాన్ అఫిషియల్సు విషయంలో కరప్షన్ ఉంటే విచారించడానికి విజిలెన్సు కమిషన్‌కు అధికారం రావాలి. Anti-Corruption deparment లో పని చేసే వారు పోలీసు ఉద్యోగులు ఉండకూడదని specially trained people ఉండాలని సూచన చేసారు. సమయాభావం వల్ల ఎక్కువ విషయాలు చెప్పలేక పోయాను. ప్రభుత్వం జరిగిన చర్యలోని సూచనలన్నింటిని దృష్టిలో పెట్టుకుని తగిన నిర్ణయాలు తీసుకుంటుంది.

## CONSIDERATION OF THE AMENDMENT TO THE NOTIFICATION REGARDING THE DISSOLUTION OF THE VIJAYAWADA MUNICIPALITY.

Mr. Speaker :—There is an amendment given notice of by Sri Vavilala Gopaiakrishnayya. The amendment reads like this. "In the notificatton appended to G.O. Ms. No. 964, Municipal Administration, dated 6-11-1966 for the figures and words 9th November, 1966 substitute figures and words 'Iest May, 1967".

I am told a writ has been filed in the High Court,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Writ లోనికి merits లోనికిపోవడం లేదు.

Mr. Speaker :—I must inform you that there is a Writ Petition filed in the High Court questioning the validity of the order of the Government dissolving or superseding the Municipal Council of Vijayawada. The matter is still pending, I personally feel that it may not be desirable to discuss this matter till the Writ is disposed of

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Writ petition అయిపోయిన తరువాత మనం చేసేది ఏమి ఉన్నది

Mr. Speaker:—Though there is no bar for this House proceeding withthe amendment, still I feel that it is better we wait till the Writ Pitition is disposed of. Supposing the High Court holds that the Order of the Government is invalid.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మనం జూన్ వరకు సమావేశం కాము, మా అభిప్రాయం దీనిపై చెప్పవద్దు అన్నారు.

Mr. Speaker :—I am not disposing. It will be postponed to next session.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: మాకు ఉన్నభయం ఏమిటంటే క్రితం సారి లెజిస్లేచర్ లో పోస్ట్ పోన్ చేసారు, అట్లాగే Postpone చేస్తూ పోతే మనం మెంబర్ షిప్ అయిపోతుంది.

Mr. Speaker :—I do not think, it will happen.

## CONSTITUTION OF THE ADHOC COMMITTEE ON RULES

Mr. Speaker :—Where it is considered necessary to constitute a Rules Committee, I appoint the following Adhoc Committee to prepare necessary rules and present the report to the House, if possible before the next session.

### ADHOC COMMITTEE ON RULES.

Chairman :— Hon'ble the Speaker.

Members :—

1 Sri K,Brahamananda Reddy, (Chief Minister).

2 Sri V.B. Raju, Minister for Revenue and Civil Supplies.

3 Sri P.V. Narasimha Rao, Minister for Law and Endowments.

4 Sri Vasudev Krishnaji Naik, Deputy Speaker.

5 Sri P. Narasa Reddy.

6 Sri M.R. Appa Rao.

7 Sri P. Gunnayya.

8 Smt, T,N, Anasuyamma,

9 Sri A. Bhagawanta Rao.
10 Sri V. Palavelli.
11 Sri Poola Subbayya.
12 Sri T. Nagi Reddy.
13 Sri Kaza Ramanatham.
14 Sri B. Papi Reddy and
15 Sri Vavilala Gopalakrishnayya.

STATISTICS FOR THE MEETING FROM 18-3-1967 TO 2-4-1967.

| | |
|---|---|
| Number of days for which the Assembly sat : | 13 days. |
| Number of hours for which the Assembly worked | 81 Hrs. 48 Mts. |
| Short Notic Questions answered | 17 |
| Number of Supplementaries to Short Notice Questions answered | 115 |
| Number of speeches made by Ministers | 25 |
| Number of speeches made by the Members | 260 |
| Number of Call Attention Notices admitted and statements made | 60 |
| Number of Bills passed | 3 |
| Number of Two-Hour discussions under Rule 70 | 1 |

The composition of the House as on 2-4-1967 besides the Speaker

| | |
|---|---|
| Congress | 164 |
| Swatantra | 24 |
| Communist party of India | 10 |
| Communist party of India (Marxists) | 9 |
| Jana Sangh | 3 |
| Republican party | 2 |
| Samyuktha Socialist Party | 2 |
| Jana Congress | 20 |
| People's democratic Party | 34 |
| Independents | 17 |
| Nominated | 1 |
| Vacant | 1 |

The House now adjourns Sine Die.

The House then adjourned Sine Die.